స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

ANDHRA PATRIKA

Regd. NO. H/HD. 281

ఉదయం

+

ఆంధ్రపత్రిక

విమానంద్వారా సర్టాజి 10 పైసలు అదనం

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

సంపుటం: 76 సంచిక: 255 | హైదరాబాదు శనివారం 16-12-89 | పుటలు: 8 వెల: 1-30 పైసలు

* భద్రత, సమగ్రతల్లో రాజీపడం
* కొత్తపంచాయతీబిల్లు
* పల్లెలకు 50 శాతం వనరులు
* ఇరుగుపొరుగుతో సాన్నిహిత్యం
* పరిశ్రమలకు ప్రోత్సాహం
* 59వ సవరణరద్దు
* లోక్‌పాల్, స్వయంప్రతిపత్తిబిల్లు



* రామజన్మభూమికి పరిష్కారం
* కమీషన్ల నివేదికల వెల్లడి
* అలీనవిధానం యథాతథం
* రిజర్వేషన్‌లు ఉండాల్సిందే
* ప్రాంతీయ అసమానతల తొలగింపు
* ఉగ్రవాదుల విడుదల సమర్థనీయమే
* అంతర్‌రాష్ట్ర మండలి ఏర్పాటు

ఉగ్రవాదం పీకనులిపేస్తాం

న్యూఢిల్లీ, డిసెంబర్ 15: ఉగ్రవాదులతో తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి, హింసను అరికట్టి దేశరక్షణను, సమగ్రతను కాపాడుతుందని ప్రధాని శ్రీ వి.పి. సింగ్ ప్రకటించారు.

ప్రధాని పదవిని చేపట్టినతర్వాత మొట్టమొదటిసారిగా పత్రికా సమావేశంలో పాల్గొంటూ శ్రీ సింగ్, జమ్మూ-కాశ్మీర్, పంజాబ్‌లో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేందుకు ఆచరణయోగ్యమైన చర్యలను తీసుకుంటామని ఆయన తెలిపారు.

రామజన్మభూమి-బాబ్రీ మసీదు వివాదానికి సరైనపరిష్కారం కనుగొనే విషయానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని శ్రీ సింగ్ వెల్లడించారు.

ఈనెల 17న ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశాల్లో చర్చించవలసిన అంశాలపై ఎటువంటి పరిమితిలేదని, పంజాబ్, జమ్మూ-కాశ్మీర్‌వంటి సమస్యలకు భారత రాజ్యాంగానికి లోబడే పరిష్కారం కనుగొనేందుకు తమ ప్రభుత్వం కృషిచేస్తుందని శ్రీ సింగ్ అన్నారు.

వివిధ కమీషన్‌లు రూపొందించిన నివేదికలను ప్రజలు, పార్లమెంట్ తెలుసుకొనేందుకు తమ ప్రభుత్వం బయటపెడుతుందని ప్రధాని వెల్లడించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హత్యపై దక్కన్ కమీషన్ సమర్పించిన నివేదికను బహిర్గతం చేస్తారా? అన్నప్రశ్నకు ప్రధాని పైవిధంగా సమాధానమిచ్చారు.

కమీషన్ నివేదికలను బయటపెట్టకుండా నిరోధించేందుకు ప్రభుత్వం రూపొందించిన చట్టాలనుకూడా తమ ప్రభుత్వం సవరిస్తుందని శ్రీ సింగ్ చెప్పారు. 1984లో జరిగిన ఢిల్లీ అల్లరులపై సమర్పించిన నివేదికనుకూడా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని శ్రీ సింగ్ ప్రకటించారు.

తమ ప్రభుత్వం విదేశీ విధానాలపై వ్యాఖ్యానిస్తూ, సరిహద్దు దేశాలపై వత్తిడితెచ్చే పద్ధతులను తమ ప్రభుత్వం అనుసరించదని శ్రీ సింగ్ స్పష్టంచేశారు. సరిహద్దుదేశాలతో పరస్పర తమను పెంపొందించుకొనేందుకు స్నేహభావంతో వ్యవహరిస్తామని ఆయన వివరించారు.

రష్యాతో సంబంధాలను ప్రస్తావిస్తూ, రష్యా భారతదేశానికి స్నాతమిత్రురాలని, ఆదేశంలో అన్నిరంగాలలో సహకారానికి, పఠ్యతకు తమ ప్రభుత్వం కృషిచేస్తుందని అన్నారు. సోవియట్ విధానాలలో కలిగిన మార్పులవల్ల సహకారానికి అవకాశాలు మరింత మెరుగయ్యాయని శ్రీ సింగ్ వ్యాఖ్యానించారు.

నేపాల్‌తో ఇటీవల వచ్చిన విభేదాలను తొలగించుకునేందుకు తమ ప్రభుత్వం సంప్రదింపులను ప్రారంభిస్తుందని శ్రీ సింగ్ చెప్పారు.

శ్రీలంకపై ప్రశ్నలకు సమాధానమిస్తూ తాను శ్రీలంక విదేశాంగమంత్రి శ్రీ విజేరత్నెతో ఇటీవల జరిపిన సంభాషణలను ఆయన పేర్కొన్నారు. భారత శాంతిదళాల ఉపసంహరణ ఈనెల 31కోగా పూర్తయ్యేలా చూడాలన్న విషయానికి తాను కట్టుబడటంలేదని శ్రీ సింగ్ చెప్పారు. ఈ విషయంపై భారత, శ్రీలంకలు చర్చ జరిపిన అనంతరం ఉపసంహరణను పూర్తిగా అనుబంధపుతామని శ్రీ సింగ్ అన్నారు. తమిళులకు అధికారాలివ్వటం, తమిళుల రక్షణవంటి అంశాలనుకూడా దృష్టిలో వుంచుకొని పరిష్కారాన్ని కనుక్కోవాలని ఆయన అన్నారు.

గత ప్రభుత్వం అనుసరించిన విధానాలవల్ల తమ ప్రభుత్వం ఆర్థికరంగంలో చిక్కులనెదుర్కొంటున్నప్పటికీ, ఎన్నికల ముందు హామీయిచ్చిన ప్రకారం చిన్న, మధ్య తరగతి సాగుదారుల, చేతివృత్తులవారి రుణాలను మాఫీచేస్తామని శ్రీ సింగ్ ప్రకటించారు. భూమిలేని సాగు

(మిగతా 2వ పేజీలో)

"పాకిస్తాన్ వర్ధిల్లాలి", "ఇండియా కుక్కలు వెనక్కిమళ్ళాలి"వంటి భారత వ్యతిరేక నినాదాల హోరుతో ప్రతిధ్వనిస్తున్న శ్రీనగర్‌లో గురువారంనాటి దృశ్యమిది. ఉగ్రవాదుల విడుదల సంబరాల్లో ఎగురుతున్న పాకిస్తాన్ పతాకాన్నికూడా చూడవచ్చు.

వేరుకుంపటి మంటల్లో

కాశ్మీర్

పెక్కుచోట్ల కర్ఫ్యూ; కనిపిస్తే కాల్చివేత

శ్రీనగర్, డిసెంబర్ 15: శ్రీనగర్, బారాముల్లా, అనంతనాగ్ ప్రాంతాలలో శుక్రవారం చెలరేగిన ఘర్షణలో ఇద్దరు మృతిచెందగా, 50 మంది గాయపడ్డారు. దీనితో నిరవధిక కర్ఫ్యూ విధించిన అనంతరం సైన్యాన్నికూడా పిలిపించారు. దీనితో ఘర్షణల్లో మృతిచెందిన వారిసంఖ్య 4కు పెరిగింది. గాయపడినవారిలో 25 మంది పోలీసులుకూడా ఉన్నారు.

అనంతనాగ్‌లోని లాల్‌చౌక్, చేనిచౌక్‌లలో అల్లరిగుంపులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. నగరంలో ఇతరప్రదేశాలలోకూడా ఘర్షణలు జరగడంతో ఉదయం 9.30 గంటలనుండి కర్ఫ్యూను విధించారు. నగరంలో సైనికదళాలను సంసిద్ధపరచి కర్ఫ్యూ విధించిన ప్రాంతాలలో పారా మిలిటరీ దళాల పహారాను ఏర్పాటుచేశారు.

గురువారంనాడు అల్లర్లు జరిగిన సోపోర్, బారాముల్లాలలోకూడా నిరవధిక కర్ఫ్యూ కొనసాగుతోంది.

శ్రీనగర్, అనంతనాగ్, బారాముల్లాలలో ఎలాంటి విపత్కరపరిస్థితి ఏర్పడినా దానిని ఎదుర్కొనడంలో కాశ్మీర్ ప్రభుత్వానికి సహాయంగా సైన్యాన్ని పిలిపించారు.

రెండుదళాల సైన్యంతోపాటు సరిహద్దుభద్రతాదళం, సి.ఆర్.పిలను కూడా శ్రీనగర్‌కు రప్పించారు.

అనంతనాగ్‌లో శుక్రవారం ఉదయం అల్లరిమూక పోలీసులపై రాళ్లువిసిరిన సంఘటనలో పోలీసులతోసహా చాలామంది గాయపడ్డారు.

కాశ్మీర్‌లోయ ప్రాంతంలోని సాయుధ విచ్ఛిన్నకారుల స్థావరాలపై దాడులుజరిపి వారిని అణచుకోవడానికే కర్ఫ్యూని విధించినట్లు తెలుస్తోంది.

ఇది ఇలావుండగా జమ్ముకాశ్మీర్ ముఫ్తీ అజామ్, ముఫ్తీ ఖషీరుద్దీన్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం కర్ఫ్యూ విధించటాన్ని తీవ్రంగా విమర్శించారు. సోపోర్, బారాముల్లాలలో జరిగిన పోలీసు కాల్పులపై విచారణ జరిపించాలని ఆయన కోరారు.

దక్షిణకాశ్మీర్‌లోని అనంతనాగ్‌లో కర్ఫ్యూ తర్వాతకూడా పోలీసులపై తీవ్రవాదులు కాల్పులు జరిపారు. ఒకపోలీసు గాయపడ్డాడు.

శ్రీనగర్‌లో అరాచకశక్తులను వంపిన వెంటనే కాల్చివేయవలసిందని ఉత్తర్వులు జారీచేశారు. కర్ఫ్యూ విధించిన సోపోర్ పట్టణంనుంచి జమ్ము, కాశ్మీర్ విముక్తిసంఘటన తీవ్రవాదులు శ్రీనగర్‌లో భారీఎత్తున అరాచకం సృష్టించడానికి పథకాలు వేసుకున్నారని అధికారవర్గాలవారు చెప్పారు.



రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో శుక్రవారం ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి.

రాష్ట్రార్థికపరిస్థితిపై శ్వేతపత్రం

రాష్ట్రంలో ప్రభుత్వ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రాన్ని మరోరెండు వారాలలో ప్రకటిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

అఖిల భారత కాంగ్రెస్ (ఐ) కమిటీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీతో సంస్థాగత విషయాలు, రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను చర్చించడానికి ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి ఈ రోజు సాయంత్రం ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

ప్రధాని శ్రీ వి.పి. సింగ్‌నుకూడా ఆయన కలుస్తారు. రెండు, మూడు రోజుల అనంతరం ఆయన నగరానికి తిరిగివస్తారు.

తెలిపారు. కేంద్రప్రభుత్వం రాష్ట్ర పెండింగ్ ప్రాజెక్టుల విషయాన్నిగాని, బడ్జెట్ అంశాలనుగాని చర్చిస్తారా అని విలేఖరులు అడిగిన ప్రశ్నకు, ప్రస్తుతం ఈ అంశాలను ప్రధానితో ప్రస్తావించదలచుకోలేదని, కేంద్రంలో కొత్తప్రభుత్వాన్ని కలవడం సాంప్రదాయంగా భావిస్తున్నానని ఆయన సమాధానంగా తెలిపారు.

చెన్నాఢిల్లీపయనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 15: అఖిల భారత కాంగ్రెస్ (ఐ) కమిటీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీతో సంస్థాగత విషయాలు, రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను చర్చించడానికి ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి ఈ రోజు సాయంత్రం ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

ప్రధాని శ్రీ వి.పి. సింగ్‌నుకూడా ఆయన కలుస్తారు. రెండు, మూడు రోజుల అనంతరం ఆయన నగరానికి తిరిగివస్తారు.

జనవరి 3నుంచి అసెంబ్లీ

శాసనసభ సమావేశాలు జనవరి 3వ తేదీనుంచి వారం రోజులపాటు నిర్వహించాలని రాష్ట్రమంత్రివర్గం నిర్ణయించింది.

శుక్రవారంనాడు జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నామని మంత్రివర్గ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి ఈ విషయాన్ని పత్రికా విలేఖరులకు తెలిపారు.

శాసనసభ సమావేశం జనవరి 3వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని, శాసనసభకు కొత్తగా ఎన్నికైన సభ్యుల ప్రమాణస్వీకారం, స్పీకర్ ఎన్నిక, గవర్నర్ ప్రసంగంతో తొలిరోజు సమావేశం ప్రారంభమవుతుదని ఆయన చెప్పారు.

డిప్యూటీ స్పీకర్ ఎన్నికవిషయాన్ని తరువాత ఆలోచిస్తామని, ఈ సమావేశాలకు ప్రోటెం స్పీకర్‌గా శ్రీ సాంబశివరాజు ఉంటారని ముఖ్యమంత్రి తెలిపారు.

వచ్చే సంవత్సరం మార్చి నెల మూడవవారంలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలను నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించినట్టు ఆయన తెలిపారు.

ఆటగాళ్ళతో క్రికెట్ బోర్డు ఆటనేడే

(ఆంధ్రపత్రిక క్రీడాప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 15: ఎలాంటి 'రెమ్యునరేషన్' లేకుండా ఆడడానికైనా తాముసిద్ధమేగాని, తమ డిమాండ్లకు వ్యతిరేకంగా తీసుకునే ఎలాంటి నిర్ణయానికైనా తలవంచేదిలేదని భారత క్రికెట్ క్రీడాకారులు స్పష్టంచేసిన నేపథ్యంలో రేపు హైదరాబాద్‌లో జరిగే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సమావేశం అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది.

పాకిస్తాన్ పర్యటనకుముందు భారత క్రీడాకారుల బోర్డు ప్రతిపాదనలకు వ్యతిరేకంగా వుండడంతో భారత్ క్రికెట్‌బోర్డు తాము మరో కొత్తజట్టును పర్యటనకు పంపడానికి సిద్ధంగా వున్నామని ప్రకటించడంతో దిక్కుతోచని భారత క్రికెటర్లు తాము రెమ్యునరేషన్ లేకుండా ఆడతామని ప్రకటించడం జరిగింది. పాక్ పర్యటన ముగియవచ్చినప్పటికీ ఆ సమస్య ఇంకా పరిష్కారం కాలేదు. 1990 జనవరి పదవతేదీనుండి భారత్‌జట్టు న్యూజిలాండ్‌లో పర్యటించనున్న సందర్భంగా తిరిగి అదే సమస్య తలెత్తడంతో పరిస్థితి గందరగోళంగా వుంది.

క్రీడాకారులు గనుక తమడిమాండ్లను ఉపసంహరించుకోకపోతే బోర్డు మరోజట్టును తయారుచేసి పంపే నిర్ణయాన్ని మరోసారి అమలుపరిచే ప్రయత్నం చేయవచ్చు. ఈ విషయమై శనివారం హైదరాబాద్‌లో జరిగే భారత్ క్రికెట్ కంట్రోల్‌బోర్డ్ మీటింగ్‌లో చర్చిస్తారు. అంతేకాక రాబోయే న్యూజిలాండ్, ఇంగ్లండ్ పర్యటనలకు మేనేజర్లను, వారితోబాటు మరో అధికారిని పంపే విషయంలో బోర్డు ఒకనిర్ణయం తీసుకుంటుందని తెలిసింది. దీనితో బాటు న్యూజిలాండ్, ఇంగ్లండ్ పర్యటన తేదీలను నిర్ణయిస్తారని, వచ్చే ఏప్రిల్ నెలలో షార్జాలో జరుగనున్న 'ఆస్ట్రలేషియా కప్' పోటీల లబ్ధిదారులనుకూడా ఖరారుచేస్తారని తెలిసింది.

ఐదుగురు సభ్యులతోకూడిన భారత్ క్రికెట్ సెలక్షన్ కమిటీ న్యూజిలాండ్‌లో పర్యటించబోయే భారత్‌జట్టు 'ప్రోబుల్స్'ని ఎంపిక చేస్తారు.

వివాదాలమధ్య పాకిస్తాన్‌లో భారత పర్యటన ముగిసినప్పటికీ, సమస్య అలాగే వుండిపోవడంతో ఈసారి అన్ని విషయాలలో ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోవాలని బోర్డు భావిస్తోంది.

పంపిణీ పటిష్ఠతకుమంత్రివర్గ ఉపసంఘం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 15: రాష్ట్రంలో ప్రభుత్వ పంపిణీవ్యవస్థను పటిష్ఠంచేయడంలో భాగంగా బియ్యం సేకరణ, బియ్యంధరలు నిర్ణయించడం, కిలో రెండురూపాయల బియ్యం పథకం తదితర అంశాలను సమీక్షించడానికి మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

శుక్రవారం జరిగిన మంత్రిమండల సమావేశ వివరాలను ముఖ్యమంత్రి విలేఖరులకు వివరించారు.

ముద్రగడకు పౌరసరఫరాలశాఖ

చేనేత జౌళిశాఖామంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభంకు పౌరసరఫరాశాఖను అప్పచెప్పామని ముఖ్యమంత్రి తెలిపారు.

పౌరసరఫరాల విభాగాన్ని పర్యవేక్షించి, విధానాలను సమీక్షించడానికి ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం స్థాయిసంఘం పని చేస్తుందని, కొన్ని విధానపరమైన నిర్ణయాలనుకూడా ఈ ఉపసంఘం తీసుకుంటుందని ముఖ్యమంత్రి తెలిపారు.

పౌరసరఫరాల శాఖామంత్రి అధ్యక్షుడిగా మంత్రులు శ్రీయుతులు జి.వి. సుధాకర్‌రావు, కె. రోశయ్య, డి.కె. సమరసింహారెడ్డి, ఎన్. జనార్దన్‌రెడ్డి, జె.సి. దివాకర్‌రెడ్డి, మాగంటి రవీంద్రనాథ్‌చౌదరి, డాక్టర్ గీతారెడ్డి సభ్యులుగా మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

విజయవాడ మాజీ ఎమ్మెల్యే శ్రీ వంగవీటి మోహనరంగా హత్య అనంతరం వివిధ ప్రాంతాలలో జరిగిన హింసా దౌర్జన్యకాండ, గృహదహనాలకు సంబంధించి గత ప్రభుత్వం విక్షుత్తారహితంగా దాదాపు 3 వేల 665 మందిపై కేసులను బనాయించిందని, కొంతమందిపై ప్రాసిక్యూషన్‌కూడా జరుగుతున్నదని, అయితే హత్యలు, దోపిడీలు మినహా మిగిలిన సాధారణకేసులు 2 వేల 433 కేసులను ఉపసంహరించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

కర్షక పరిషత్, జిల్లా ప్రణాళికా బోర్డులు, వివిధ శాఖల విషయంలో, పరిపాలనాపరమైన వగార్పుల విషయంలో వివిధమంత్రుల సలహాలతోకూడిన ప్రతిపాదనలను పంపవలసిందిగా కోరానని ముఖ్యమంత్రి తెలిపారు.

కర్షకపరిషత్ అవసరమా, కొనసాగించాలా అనే అంశాలతోపాటు మండలవ్యవస్థ విషయంలోకూడా మంత్రులు తమ అభిప్రాయాలను, సలహాలను ఆలోచించి ప్రతిపాదనలను చేసినట్లయితే వాటిని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ విషయంలో మంత్రులు కొంత హోంవర్కు చేయవలసిందిగా కోరానని ఆయన తెలిపారు.

నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో ఇటీవల సంభవించిన తుఫాను ప్రాంతాలలో ప్రభుత్వం ప్రకటించిన రాయితీలను ఈ రోజు జరిగిన మంత్రివర్గ సమావేశానికి వివరించానని, మంత్రివర్గం ఈ రాయితీలను ఆమోదించిందని ముఖ్యమంత్రి తెలిపారు. గత ప్రభుత్వం పాల్పడిన అవకతవకలపై 14 విచారణ సంఘాలను నియమించడం జరిగిందని, నివేదికలు అందవలసి వున్నదని ఆయన తెలిపారు.

ప్రస్తుతంవున్న లోకాయుక్తను రద్దుచేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా అని విలేఖరులు అడిగిన ప్రశ్నకు, వివిధసంస్థల పని తీరును పరిశీలిస్తున్నామని ముఖ్యమంత్రి సమాధానంగా తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగంలో మార్పులపై అభిప్రాయాలను సేకరిస్తున్నామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం తాను రేపు ఢిల్లీలో ప్రధాని శ్రీ వి.పి. సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలుస్తానని ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి తెలిపారు.

తాను రేపు ఢిల్లీలో ప్రధాని శ్రీ వి.పి. సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలుస్తానని ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి తెలిపారు.

మంత్రివర్గ విస్తరణ విషయంపైగాని, బడ్జెట్ అంశాలపైగాని శ్రీ రాజీవ్‌గాంధీతో చర్చించడానికి తాను ఢిల్లీ వెళ్ళడంలేదని మరొకప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

తాను కాంగ్రెస్(ఐ) పార్టీనాయకులతోపాటు మంత్రులనుకూడా కలవడానికి రెండుమూడురోజులపాటు ఢిల్లీలోనే ఉంటానని ఆయన చెప్పారు.

రంగాహత్యాఉదంతంపై 2,433 కేసులుఎత్తివేత

గత సంవత్సరం విజయవాడ మాజీ ఎమ్మెల్యే శ్రీ వంగవీటి మోహనరంగా రావు హత్యాసంఘటన అనంతరం. కోస్తా జిల్లాలలో ప్రజ్వరిల్లిన హింస, దౌర్జన్యకాండ, హత్యలు, లూటీలకు సంబంధించి విక్షుత్తారహితంగా గత ప్రభుత్వం బనాయించిన మొత్తం 3వేల 665 కేసులలో ఆస్తినష్టం, సాధారణకేసులకు సంబంధించి 2 వేల 433 కేసులను ఎత్తివేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.

శుక్రవారం జరిగిన మంత్రివర్గ సమావేశం అనంతరం సచివాలయంలో ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి ఈ విషయాన్ని పత్రికా విలేఖరులకు తెలిపారు.

ఈ హత్యాసంఘటనను పురస్కరించుకొని లూటీలు, గృహదహనాలు, దోపిడీలు, హత్యలకు సంబంధించిన కేసులను మాత్రం శాఖావారంగా దర్యాప్తు జరపవలసిందిగా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కేసులకు సంబంధించి స్వభావం, ప్రాధాన్యతల విషయాన్నికూడా పరిశీలించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

శ్రీ మోహనరంగా హత్యానంతరం విక్షుత్తారహితంగా కొంతమందిపై కేసులను నమోదుచేసారని, ఆ కేసుల కారణాలను తెలుసుకున్న తరువాత 2 వేల 433 కేసులను ఎత్తివేయాలని నిర్ణయం తీసుకున్నామని ముఖ్యమంత్రి వివరించారు.

అఖిల భారత కాంగ్రెస్ (ఐ) కమిటీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీని కలసి వివిధ అంశాలపై చర్చలు జరుపుతానని ఆయన తెలిపారు.

సాంబశివరాజు ప్రోటెం స్పీకర్

రాష్ట్రశాసనసభకు శ్రీ కె. సాంబశివరాజు ప్రోటెం స్పీకర్‌గా నియమితులవుతారని విశ్వసనీయవర్గాలద్వారా తెలిసింది.

విజయనగరంజిల్లాకు చెందిన శ్రీ సాంబశివరాజు 1969నుంచి వరుసగా శాసనసభకు ఎన్నికవుతున్నారు. ప్రస్తుతం శాసనసభలో ఆయనే అందరికన్నా సీనియర్‌సభ్యుడు.



రాజకీయంగా కల్లోలం సృష్టించిన రంగాహత్యాకాండనాటి చేదు జ్ఞాపకం

ఆరురాష్ట్రాల్లో ఫిబ్రవరిలో ఎన్నికలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 15: వచ్చే మార్చినెలలో ఎన్నికలు జరగవలసివున్న రాష్ట్రాల అసెంబ్లీలను రద్దుచేసే ఆలోచన నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి లేనట్లు విశ్వసనీయంగా తెలిసింది. అయితే ఎన్నికలను గడువుకుముందుగా ఫిబ్రవరిలో జరపవచ్చని భావిస్తున్నారు.

బీహార్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలలో మార్చినెలలో అసెంబ్లీ ఎన్నికలు జరుగవలసివుంది. (ఇవికాక పంజాబ్, ఢిల్లీ కేంద్ర పాలితప్రాంతం అసెంబ్లీలకుకూడా ఎన్నికలు జరుగవలసివుంది. అయితే ఇవి వేరే కేటగిరీ క్రిందవస్తాయి).

9వ లోక్‌సభ ఎన్నికలు జరిగిన పిదప ఈ ఆరు రాష్ట్రాలలో ఎన్నికలు నిర్వహించాలని కొన్ని నేషనల్ ఫ్రంట్ సభ్య పార్టీలు, బి.జె.పి, లెఫ్ట్‌ఫ్రంట్ కోరుతున్నాయి. ఈ రాష్ట్రాలలో ఫ్రంట్, ఫ్రంట్ మిత్రపక్షాలు అధికంగా సీట్లు గెలుచుకోవడంతో వెంటనే ఎన్నికలు జరిగితే అసెంబ్లీలోకూడా ఈ విజయం లభిస్తుందనే ఉద్దేశ్యంతో వారు ఈ డిమాండ్ చేస్తున్నారు.

ఎన్నికలు సాధ్యమైనంత త్వరగా జరగాలనే ఆలోచనతో ఉన్నప్పటికీ నేషనల్ ఫ్రంట్, మిత్రపక్షాలు అసెంబ్లీలను రద్దుచేసేందుకు విముఖంగా ఉన్నాయి. అయితే ఎన్నికలనుముందుగా జరుపవచ్చు. 1977, 1980 సంవత్సరాలలో జనతా, కాంగ్రెస్‌లు పెద్ద మెజారిటీతో అధికారంలోకి రాగానే 9 అసెంబ్లీలను రద్దుచేసి ఎన్నికలు జరిపాయి.

కానీ నేషనల్ ఫ్రంట్‌కు పెద్దగా మెజారిటీ రాకపోవడంతో అసెంబ్లీలరద్దుకు సుముఖంగా లేదు.

ఇదిలావుండగా, ఈ రాష్ట్రాలలో, ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్‌లో జనవరి 15న వోటర్ల కొత్త జాబితా ప్రకటించిన తరువాత ఎన్నికల తేదీపై ఎన్నికల కమీషన్ నిర్ణయం తీసుకుంటుందని డిప్యూటీ ఎన్నికల కమీషనర్ డాక్టర్ ఆర్.పి. భల్లా తెలిపారు.

సంగీతనాటకఅకాడమీ అవార్డునందుకున్న 'లత'

బెంగుళూరు, డిసెంబర్ 15:
ప్రముఖ గాయకులు లతామంగేష్కర్‌కు సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్‌ను రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ అందచేశారు. శుక్రవారం బెంగుళూరులో జరిగిన ఒక ప్రత్యేకసమావేశంలో అకాడమీ అత్యున్నత బహుమతిని లతామంగేష్కర్ అందుకున్నారు.
డైన్‌ఆర్ట్స్, సంగీతం, నాటకం, నృత్యం మొదలైన రంగాలలో 25 మందికి రాష్ట్రపతి అకాడమీ బహుమతులు అందచేశారు. 1953లో అకాడమీ ప్రారంభించినప్పటినుండీ నగరంలో ఈ ఉత్సవం జరగడం ఇదే ప్రథమం.

సి.నా.రె.కు 29న 'జ్ఞానపీఠ' ప్రదానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, డిసెంబర్ 15:
ప్రముఖకవి, తెలుగువిశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ డా. సి. నారాయణరెడ్డికి ఈ నెల 29న కొత్తఢిల్లీలో ఉపరాష్ట్రపతి డా. శంకర్‌దయాళ్ శర్మ జ్ఞానపీఠ్ అవార్డును అందచేస్తారు. అక్షరాల రూపాయల నగదు, వాగ్దేవి ప్రతిమతో శ్రీ నారాయణరెడ్డిని ఉపరాష్ట్రపతి సత్కరిస్తారు. ఈ సందర్భంగా తెలుగుకవిత్వధోరణులగూర్చి శ్రీ నారాయణరెడ్డి ఇంగ్లీషులో ప్రసంగిస్తారు.
వాస్తవానికి నవంబర్ ఒకటినే అప్పటి ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ శ్రీ రెడ్డికి ఈ అవార్డు హైదరాబాద్‌లో బహూకరించాల్సి వుండింది. అయితే అకస్మాత్తుగా ఎన్నికలు ప్రకటించడంతో ఆ కార్యక్రమం వాయిదాపడింది.

బరాయిగడ్డసంఘటన వాస్తవమే

మిర్యాలగూడ, డిసెంబర్ 15:
బరాయిగడ్డ గిరిజనుల తండాపై జరిగిన దౌర్జన్యాలు, మానభంగాలు వాస్తవమేనని రాష్ట్ర బహుజన సమాజ్ పార్టీ సభ్యుడు శ్రీ ఎన్.వెంకటయ్య తెలిపారు. పార్టీ ఆ తండాను సందర్శించి వచ్చి అనంతరం ఎన్.ఎస్.పి క్యాంపు అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడుతూ సంఘటనను రాజకీయ లాభం కొరకు ఇటు కాంగ్రెస్‌వారు, అటు తెలుగుదేశం, సి.పి.ఎం వారు ఉపయోగించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. బరాయిగడ్డ సందర్శించిన వారిలో బహుజన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ ఎన్.వెంకటయ్య, జిల్లా అధ్యక్షుడు శ్రీ సి.హెచ్.బ్రహ్మాచారి, ప్రధాన కార్యదర్శులు శ్రీ సి.హెచ్.మల్లికార్జున్, శ్రీ అవుల రాములు, కార్యదర్శి శ్రీ పాండురంగయ్య ఉన్నారు.
ఈ సంఘటనలో దోషులను శిక్షించాలని వారు కోరారు. అత్యాచారం జరిగిన కుటుంబాలకు సహాయం చేయాలని, వాళ్లకు పక్కాఇళ్లు నిర్మించాలని, ఈ తండా దగ్గర కాలువకు చిన్న వంతెన కట్టాలని ఈ బృందం పేర్కొంది.

ప్రిటోరియా పాలన విచ్ఛిన్నం: సమితి కంకణం

ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 15:
జాతివివక్షత ఆధారం ఏర్పడిన ప్రిటోరియా ప్రభుత్వపాలనను విచ్ఛిన్నం చేయడానికి పర్యవసరంగురించి సమితి సర్వప్రతినిధిసభ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం యిచ్చింది. 48 ఏండ్లక్రితం తొలిసారిగా భారత్ సర్వప్రతినిధిసభలో జాతివివక్షతను ఖండించిన సంగతి తెలిసినదే.
దక్షిణాఫ్రికా "సమైక్య, జాతిపెత్తనానికి అతీతంగా, ప్రజాస్వామ్యదేశంగా" రూపొందవలసివుందని గతరాత్రి యీసభ మూడురోజుల సమావేశం ముగింపులో అధికారికంగా ప్రకటించింది.
అయితే సమగ్రమైన ఆదేశపూర్వకమైన ఆంక్షలు విధించడంగురించి సమావేశం ఖచ్చితంగా చెప్పలేదు. భారత్, తదితర విబంధరాజ్యాలు సర్వప్రతినిధి సభ తీర్పును దక్షిణాఫ్రికా అంగీకరించేట్లు చూడడానికి యీ ఆంక్షలు అవసరమని సూచించాయి. 8 పూటలు నిండావున్న యీ ఏకగ్రీవ ప్రకటనలో దక్షిణాఫ్రికా విముక్తి పోరాటాలను నడుపువారు ఆమోదం యిస్తున్నట్లు ఎక్కడ పేర్కొనలేదు. ప్రిటోరియా ప్రభుత్వం ఆ పోరాటసంస్థలతో సంప్రదించాలని మాత్రం తెలిపింది.
సాయుధ పోరాటం, సమగ్రమైన ఆంక్షలు అనే అంశంపై కాంతిలాల్, మినహాయింపులు రాబట్టాలనే బ్రిటన్, అమెరికా, పశ్చిమ జర్మనీ తదితర పాశ్చాత్య దేశాలు దిగివచ్చి యీ ప్రకటనకు అంగీకారం తెలిపాయి.
ఇజ్రాయిల్‌తో దక్షిణాఫ్రికా దౌత్యసంబంధాలను అరబ్ ప్రతినిధులు ఖండించారు. కాని ఆమాట ప్రకటనలో మినహాయించడానికి వారిని ఒప్పించడం జరిగింది.
దక్షిణాఫ్రికా ప్రజలందరకూ "బహుళధమైన, సమానమైన పౌరసత్వహక్కు, తెగ, రంగు, సెక్స్ భేదాలులేకుండా ఏకజాతి" సూత్రం వర్తించాలని సర్వప్రతినిధిసభ సూచించింది. సార్వత్రిక, సమాన వోటుహక్కు యివ్వాలని ఒకేవోటర్ల జాబితాలో అందరిపేర్లు వుండాలని, ఎన్నికలు రహస్య బ్యాలెట్ ప్రాతిపదికగా జరగాలని, అట్టి ప్రభుత్వంలోను, పాలనా వ్యవస్థలోను అందరూ పాలుపంచుకోవాలని యీ ప్రకటన కోరింది. ప్రజలు ఏ రాజకీయ పార్టీనైనా ఏర్పాటు చేసుకోగలనని, అందులోచేరే స్వేచ్ఛవుండాలని, అయితే జాతి అహంకారం కొనసాగించేవిధంగామాత్రం పార్టీల ఏర్పాటు జరుగరాదని స్పష్టంచేసింది.

కాశ్మీర్‌పై ఘర్షణ

జాతి వివక్షతపై చర్చకు సమితి ప్రత్యేక సమావేశం జరుగుతుండగా పాకిస్తాన్ అటార్నీ జనరల్ శ్రీ యాహ్యా బక్తియార్ దురుద్దేశపూరితమయిన విధంగా సందర్భ శుద్ధి లేకుండా కాశ్మీరు ప్రస్తావన తెచ్చినందుకు భారత రాయబారి ఆయనతో ఘర్షణ పడవలసి వచ్చింది.
జాతి వివక్షతతో కాశ్మీరు వ్యవహారం సమానమయినదనిగా పాకిస్తాన్ అటార్నీ జనరల్ యాహ్యాబక్తియార్ వర్ణించారు. పులువురు ప్రతినిధులు యీ వ్యాఖ్యలకు విస్తుబోయారు. ముఖ్యంగా వర్ధమాన దేశాలవారు ఆశ్చర్యబోయారు.
వారంతా జాతి వివక్షత వినాశకర పరిణామాలు గురించి హెచ్చరించారు.
తూర్పు ఐరోపాలో ప్రజాస్వామ్య మహోదయం ప్రస్తావిస్తూ బక్తియార్ ఆదూర్పులను సమర్థించి దేశాలు దక్షిణాఫ్రికా, పాలస్తీనా, అఫ్గన్‌స్తాన్, కాశ్మీరులలో జరిగే ప్రజాపోరాటాలను కూడా బలపరచాలని కోరారు. భారతరాయబారి శ్రీ చిన్మయరఘురేఖాన్ అందుకు తీవ్ర నిరసన తెలిపారు. సమాధానం చెప్పే హక్కు వుపయోగించుకుంటూ తాము యీ జవాబు యివ్వవలసి వచ్చిందన్నారు.
ఇక్కడమనం జాతి వివక్షతను ఖండించడానికి సమావేశమైనాం. పాకిస్తాన్ ప్రతినిధి వ్యాఖ్యలు నాకు దిగ్భ్రాంతి కలిగించాయి. ఇది మాకు ఎంతమాత్రం ఆమోదకరం కాదు. ఇలాంటి అసందర్భ ప్రస్తావనాలు మన సమిష్టికృషిని అటంకపరుస్తాయి.
కాశ్మీరు ప్రజలు తమ ప్రజాస్వామ్య హక్కులను పెక్కుసార్లు వుపయోగించుకున్నారు. ఎలాంటి భయాందోళనాలు, వత్తిడులు లేకుండా స్వేచ్ఛగా తమ నిర్ణయాలు చెప్పారు. నవంబరులో 9 పార్వతిక ఎన్నికలు కాశ్మీరులో కూడా జరిగాయని గుర్తించాలి.ఇలా చెప్పవలసి వచ్చినందుకు మమ్మల్ని క్షమించవలసిందిగా యీ సభవారిని అర్థిస్తున్నామూ.
పాకిస్తానీ ప్రతినిధి అఫ్రోజ్ కురేషి తిరిగి జవాబిస్తూ జాతి వివక్షతపై తమ దేశం వైఖరి సుస్పష్టమేనన్నారు." కాశ్మీరు సమస్యపట్ల పాకిస్తాన్ వైఖరి, ప్రపంచ తీర్మానాల మేరకు యిది పరిష్కారం కావాలి" అని సూచించారు.
రాజ్యాల వైఖరి తెలిసినదే. జమ్ముకాశ్మీర్ వివాదాస్పద ప్రాంతమే. సమితి ఇలా భారత్ పాకిస్తాన్ ప్రతినిధులు కాశ్మీరుపై ఘర్షణకు దిగడం యిది యీ సమావేశంలో మూడవసారి. సమితి సాంఘిక విషయాల సంఘంలో కూడా గొడవపడడం జరిగింది.

ఐక్య జర్మనీకే ఐరోపాదేశాల ఓటు

న్యూయార్క్, డిసెంబర్ 15:
తూర్పు, పశ్చిమ జర్మనీల పునరైక్యతపై దాదాపు 78శాతం పశ్చిమ జర్మనీ ప్రజలు మొగ్గుచూపుతున్నారు.
ఐరోపాలోని 12 యూరోపియన్ కమ్యూనిటీ (ఇ.సి) దేశాలలో జరిపిన ప్రజాభిప్రాయ సేకరణలో రెండు జర్మనీల ఐక్యతపై పెద్దయెత్తున మద్దతు వెల్లడైంది.
యూరోబారోమీటర్ జరిపిన సర్వే ఫలితాలను ఇ.సి. కార్యనిర్వాహక సంఘం విడుదల చేసింది. ఇందులో 78 శాతం జర్మనీ ఐక్యతకు ఆమోదం తెలుపగా 12 శాతం అందుకు వ్యతిరేకించారు.
అయితే జర్మనీలను ఐక్యపరచటంవల్ల పశ్చిమ జర్మనీ నాటో ఒప్పందంలో సభ్యత్వాన్ని కోల్పోయే పరిస్థితుల్లో జర్మనీల పునరైక్యతకు పశ్చిమ జర్మనీ ప్రజలు సుముఖత చూపటంలేదు.

చిలీ కొత్త అధ్యక్షుడు ఐల్విన్

శాంటియాగో, డిసెంబర్ 15:
జనరల్ పినోచెట్ పదహారేళ్ల సైనిక పాలనను అంతంచేస్తూ చిలీ నూతనాధ్యక్షుడుగా ప్రతిక్ష అభ్యర్థి పాటిషియో ఐల్విన్ ఎన్నికయ్యారు.
పంథొమ్మిదేళ్ల తర్వాత మొదటిసారిగా చిలీలో జరిగిన ఎన్నికలలో ఐల్విన్ తన ప్రధాన ప్రత్యర్థి అయిన దేశ మాజీ ఆర్థికమంత్రిని ఓడించాడు. దేశంలోని 23,002 ఓటింగ్ టేబుళ్లలో లెక్కింపు పూర్తయిన 15,801 టేబుళ్లలో ఐల్విన్ 55 శాతం ఓట్లను పొందాడు. టేలో బెట్ ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా పని చేసిన హెర్నాన్ చూషి కేవలం 29 శాతం ఓట్లను మాత్రం పొందగలిగాడు.
ఐల్విన్ విజయవార్త వెలువడడంతో వందలాది మద్దతుదార్లు కారుల్లోను, కాలినడకను బూరలు ఊదుతూ, ఈలలు వేస్తూ రోడ్లపై తిరిగి తమఆనందాన్ని వ్యక్తంచేశారు. ఐల్విన్‌కు ఎన్నికల ప్రచారం జరిగిన నగర సెంట్రల్ బోల్ వాల్ కార్యాలయంవద్ద యువకులు గుమికూడి క్రొవ్వొత్తులను వెలిగించి, టపాకాలయను పేల్చారు. నగరపోలీసులు ఈ కార్యక్రమానికి కేవలం ప్రేక్షకులుగా మిగిలిపోయి, ట్రాఫిక్‌ను క్రమపరచడంలో మునిగిపోయారు. మాజీ దేశాధ్యక్షుడు సాల్వెడార్ అలెండి నిలువెత్తు పెయింటింగ్‌వున్న బ్యానర్లుకూడా యువకులు ప్రదర్శించారు. ప్రజలచే ఎన్నుకోబడిన అలెండి వామపక్షప్రభుత్వాన్ని జనరల్ పినోచెట్ 1973లో సైనికక్రుట్లో కూలద్రోసిన అనంతరం అలెండి మరణించాడు.
చిలీలో ముగిసిన ఎన్నికలలో దేశంలోని 75 లక్షల ఓటర్లలో దాదాపు అందరూ ఓటింగ్‌లో పాల్గొనటం విశేషం.
71 ఏళ్ల ఐల్విన్ మితవాద క్రిస్టియన్ డెమొక్రెటిక్ పార్టీలో సభ్యుడు. ఈయనకు 17 కేంద్రవామపక్ష, ప్రతిపక్షపార్టీలు ఎన్నికలలో మద్దతునిచ్చాయి.

పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేస్తున్న ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి

త్యాగంకు ప్రతీక శ్రీరాములు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, డిసెంబర్ 15:
ఆంధ్రరాష్ట్రం ఏర్పడటానికి 56 రోజులు నిరవధిక నిరాహారదీక్షచేసి తన ప్రాణాలర్పించిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు అని మాజీముఖ్యమంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు ఆయన కీర్తిని కొనియాడారు.
శ్రీ పొట్టి శ్రీరాములు 37వ వర్ధంతి సందర్భంగా గాంధిభవన్‌లో ఏర్పాటుచేసిన సభలో శ్రీ కృష్ణారావు మాట్లాడుతూ త్యాగం, సమాజసేవ ఉన్నటువంటి మహోన్నతవ్యక్తి శ్రీ పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఆ త్యాగం మూలంగానే ఆయన తనజీవితాన్ని ఆంధ్రరాష్ట్రానికి అంకితంచేశారని ఆయన అన్నారు. ఆంధ్రులకు ఆవేశం ఎక్కువ, ఆలోచన తక్కువ. ఆ ఆవేశంమూలంగానే ఆంధ్రలో అనేక ఉద్యమాలు నడిచాయి. ప్రత్యేక ఆంధ్ర, ప్రత్యేక తెలంగాణా, ఉక్కు ఫ్యాక్టరీ ఉద్యమాలువంటి అనేక ఉద్యమాలు నడిచాయి అని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి వనరులు ఏ రాష్ట్రానికి లేవని చెబుతూ, మనరాష్ట్రంలో వేయి కిలోమీటర్ల పొడవున సముద్రసంపద వుందని చెప్పారు. నవాజువాయువు, నూనె, ఈ సముద్రంలోనుంచే వుడుతున్నాయని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.
మాజీముఖ్యమంత్రి శ్రీ ఎన్టీరామారావు తన ఏడు సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రాన్ని అధోగతిపాలుచేశారని, ఇది తెలుసుకున్న ప్రజలు కాంగ్రెస్‌ను తిరిగి అధికారంలోకి తెచ్చారని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ను సరియైన మార్గంలో అభివృద్ధిలోకి తీసుకురావాలంటే చాలా క్లిష్టమైన పని అని, అందుకు కాంగ్రెస్ నాయకులు బేధాభిప్రాయాలను వదలి నూతన ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను కోరారు. అభిప్రాయ బేధాలు అభివృద్ధికి ఆటంకం కాకూడదని ఆయన చెప్పారు. ఎవరు నాయకుడుగా ఉంటే ఆ నాయకునికి పూర్తి సహకారం ఇచ్చి రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవాలని ఆయన అన్నారు. శ్రీ ఎన్టీఆర్ తప్పరాని వాగ్దానాలు తెలుసుకున్న యువకులు గత ఎన్నికలలో ఆయనను ఓడించారని ఆయన అన్నారు.
యువకులకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమల అభివృద్ధికి కృషిచేయాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ఎంతో అనుభవంగల ప్రస్తుత ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి యువతకు బంగారుబాట చూపించగలరని ఆయన తన ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.
ఈ సమావేశంలో శాసనసభ్యులు శ్రీ పి. సుధీర్‌కుమార్, పలువురు కాంగ్రెస్‌నాయకులు పాల్గొని శ్రీ పొట్టి శ్రీరాములకు ఘనంగా నివాళులర్పించారు.

'నోబెల్ శాంతి'గ్రహీత సఖరోవ్ మృతి

న్యూయార్క్, డిసెంబర్ 15:
నోబెల్ శాంతి బహుమతి పొందిన ప్రముఖ సోవియట్ భౌతిక శాస్త్రవేత్త, రష్యానుంచి పారిపోయిన అసమ్మతి వాదులకు ప్రతీక అయిన అంద్రెస్ సఖరోవ్ గురువారంనాడు మరణించారు.
అరవై ఎనిమిదేళ్ల సఖరోవ్ 1950 లో రష్యా హైడ్రోజన్ బాంబు తయారు చేయటంలో ప్రముఖపాత్ర వహించారు. 1970 లో అసమ్మతి నాయకుడిగా పేరు పొందిన సఖరోవ్ 1980 లో ఆప్పన్ పై రష్యా జరిపిన దురాక్రమణను విమర్శించటంతో బహిష్కరణకు గురయ్యారు. అప్పటినుంచి మాస్కోకు 400 కిలోమీటర్ల దూరంలోని గొర్కీ నగరంలో కాలం గడిపిన సఖరోవ్‌ను అధ్యక్షుడు గోర్బచేవ్ 1986 లో తిరిగి మాస్కోకు ఆహ్వానించారు. సఖరోవ్ 1988 లో అమెరికాను సందర్శించి గుండె చికిత్సకై పరీక్షలు చేయించుకున్నారు.
సోవియట్ లో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ పీపుల్స్ డిప్యూటీలలో ఒకడైన సఖరోవ్ 'పెరిస్త్రోయికా' పేరుతో గోర్బచేవ్ చేస్తున్న సంస్కరణలకు పూర్తి మద్దతు నిచ్చేవారు. అయితే ఈ సంస్కరణలు మందకోడిగా సాగుతున్నాయని కూడా సఖరోవ్ విమర్శించేవారు.
వైట్‌హౌస్ ప్రతినిధి రోమన్ పోపాడిక్ సఖరోవ్ మరణంపై ఒక ప్రకటనను విడుదల చస్తూ, రష్యాలో మానవహక్కుల పరిరక్షణకు కృషి చేసిన వ్యక్తిగా సఖరోవ్ చరిత్రలో కలకాలం మిగిలిపోతాడని సంతాపించారు.
సోవియట్ సమాజంలో జరుగుతున్న మార్పులలో సఖరోవ్ ప్రత్యేకస్థానం ఆపాదించుకున్నారని పోపాడిక్ అన్నారు.
సఖరోవ్ మాస్కోలో మరణించినట్టు ఆయన బంధువులు తెలిపారు.
సఖరోవ్ నిరాయుధీకరణకు, మానవహక్కుల పరిరక్షణకు జరిపిన కృషికి ప్రతిఫలంగా 1975 నోబెల్ శాంతి బహుమతిని అందుకున్నారు. మానవహక్కులకు అంతర్జాతీయ గౌరవం అభించనిదే ప్రపంచ శాంతికి చోటు లేదని సఖరోవ్ వాదించేవారు.

మండలవ్యవస్థను రద్దు చేయం:చెన్నా

ఆరేరు, డిసెంబర్ 15:
రాష్ట్రంలో 32 లక్షల మంది నిరుద్యోగులున్నారని వీరందరికి నెలకు కనీసం 500 రూపాయలు సంపాదించుకునేందుకు వృత్తిపద్యకు ప్రాధాన్యత యివ్వాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి చెప్పారు.
గురువారంనాడు ఇక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ, మండలాలరద్దు విషయంలో ఎలాంటి తొందరపాటు నిర్ణయం తీసుకోవడం జరగదని పూర్వపు తాలూకాలన్నింటిని పరిశీలించి ఒక నిర్ణయం తీసుకుంటామని శ్రీ చెన్నారెడ్డి తెలిపారు.
రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం కొనసాగిస్తామని ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడానికి కృషిచేస్తామని ఆయన చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగం, శాసనసభ, కోర్టులకు సరిసమాన గౌరవంతో మెలగాలని, గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ యంత్రాంగం మొండి కత్తిలా తయారయిందని, రాష్ట్ర ఖజానాను దివాలాతీయించి ప్రజల ఆర్థిక పరిస్థితిని క్షీణింపచేసిందని ఆయన విమర్శించారు.
గ్రామాధికారుల వ్యవస్థ వంశపారంపర్యం కారాదని అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా గ్రామాధికారులను తొలగించి 12 గ్రామాలకు ఒక విలేజి అసిస్టెంటును మాత్రమే గత ప్రభుత్వం నియమించడం వల్ల ప్రజల ఇబ్బందులు పెరిగాయని ఇవన్నీ ఆలోచించి, ప్రజాభిప్రాయంలో మార్పుతో ఒక నిర్ణయంతీసుకుంటామని డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు.
అంతకు ముందు పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ మల్లు అనంతరాములు మాట్లాడుతూ ప్రతిక్షపార్టీలను ఎందుకు గెలిపించామా అని ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు ఇప్పుడు చింతిస్తున్నామని అన్నారు. కాంగ్రెసు కార్యకర్తలు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలని ఆయన కోరారు.
ఈ సభలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీమతి సరళాదేవి ముఖ్యమంత్రికి సన్మాన పత్రం సమర్పించారు. నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బాలయ్య, మంత్రులు శ్రీయుతులు సమరసింహారెడ్డి; కె. రంగారావు, హనుంతరావు పలువురు శాసనసభ్యులతోపాటు యం.పి. శ్రీ బి.యన్. రెడ్డి సభలో ప్రసంగించారు.

మండలాలరద్దు ప్రజలకు ఇబ్బందే

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, డిసెంబర్ 15:
ప్రజలకు సన్నిహితమైన మండలవ్యవస్థను రద్దుచేస్తామని ముఖ్యమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి ప్రకటించడం సరికాదనీ, ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతారని బి.సి. సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. కృష్ణయ్య పేర్కొన్నారు.
శుక్రవారంనాడు విడుదలచేసిన ఒక పత్రికాప్రకటనలో శ్రీ కృష్ణయ్య గ్రామాధికారుల వ్యవస్థరద్దుచేసే యోచన తిరోగమనచర్య అని విమర్శించారు. గతంలో పటేల్, పట్వారీలుచేసిన దురాగతాలు, అక్రమాలు, అవినీతి, లంచగొండితనాలు ప్రజలు ఇంకా మరువలేదన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు.
గతంలో పటేల్, పట్వారీలు ఒక్క భూములను ఇంకొకరికి పట్టాలుచేయడం, ప్రభుత్వనిధులను దుర్వినియోగంచేయడం, అమానుషంగా అమాయక ప్రజలను శారీరక, మానసిక చిత్రహింసలకు గురిచేయడంలాంటి చర్యలకు పాల్పడ్డారని, ఇలాంటి గ్రామాధికార వ్యవస్థను తిరిగి పునరుద్ధరిస్తే చరిత్ర తిరగ తోడినట్లవుతుందని ఆయన అన్నారు. ఈ అలోచన ప్రభుత్వానికి, పార్టీకి తీరని మాని కలిగిస్తుందని ఆయన హెచ్చరించారు.
గ్రామాధికార వ్యవస్థను పునరుద్ధరించడం అంటే "భూస్వామ్యవ్యవస్థ"ను పరోక్షంగా పునరుద్ధరించడమే అని ఆయన వ్యాఖ్యానించారు.
ఈ రెండు ప్రతిపాదనలను తమ సంఘం వ్యతిరేకిస్తుందని, ఇది బలహీనవర్గాల వ్యతిరేకవర్యలని ఆయన అభివర్ణించారు. ఈ ప్రతిపాదనలను విరమించుకోకపోతే తమ సంఘం ఆందోళన చేపడుతుందని ఆయన హెచ్చరించారు.

ఉగ్రవాదంపీకనులిపేస్తాం

(1వ పేజీ తరువాయి)
దారులు, చేతివృత్తులవారు పదివేల రూపాయలలోపు రుణాలను చేస్తామని సేవ్ ఫ్రంట్ ఎన్నికల ప్రణాళికలో పేర్కొంది.
ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న క్లిష్ట ఆర్థిక పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేస్తూ, దేశం అప్పులవలయంలో చిక్కుకోకుండా ఖచ్చితమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అంతర్జాతీయ ద్రవ్యనిధినుంచైనను రుణాలకై అర్థిస్తారా? అన్న ప్రశ్నకు శ్రీ సింగ్ సూటిగా సమాధానం ఇవ్వకుండా దాటవేశారు.
ఉమ్మడినిధుల స్థాపనకై పెప్సీకోలాతో కుదిరిన ఒప్పందంలోని అంశాలను తమ ప్రభుత్వం పరిశీలిస్తుందని శ్రీ సింగ్ ప్రకటించారు. భారతదేశంలో పెట్టుబడి పెట్టాలనుకుంటున్నవారి కోరికలనుకూడా దృష్టిలోవుంచుకొని తమ ప్రభుత్వం ఈ విషయంపై సమగ్ర అవగాహనను ఏర్పరుచుకుంటుందని శ్రీ సింగ్ తెలిపారు.
పంజాబ్‌లో అత్యవసరపరిస్థితిని జారీ చేయడానికి అనుగుణంగా చేసిన 59వ రాజ్యాంగసవరణ బిల్లును తొలగించనున్నట్లు ప్రధాని శ్రీ వి.పి. సింగ్ శుక్రవారం చెప్పారు. ప్రధాని పదవి అలంకరించిన అనంతరం మొదటిసారి పత్రికాప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ వివాదాస్పదమైన తంతి, తపాలా బిల్లులుకూడా ఉపసంహరించుకోనున్నట్లు శ్రీ సింగ్ ప్రకటించారు.
ప్రధానితోసహా ఉన్నతపదవులలో ఉన్నవారిపై వచ్చిన అవినీతి ఆరోపణలను విచారించడానికి సంబంధించిన లోక్‌పాల్ బిల్లును, దూరదర్శన్, ఆకాశవాణిలకు స్వయంప్రతిపత్తి కల్పించే బిల్లును వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నట్లు ప్రధాని చెప్పారు. ఎన్నికైన ప్రజాప్రతినిధుల ఆస్తులు ప్రకటించడంపై అవసరమైన చట్టాన్నికూడా త్వరలో చేయనున్నట్లు ఆయన తెలిపారు.
ప్రజాస్వామ్యసంస్థలను పునరుద్ధరించి నాటిప్రతిష్ఠను నిలబెట్టవలసిన పని కొత్త ప్రభుత్వానికి ఉందని చెప్పారు. పరిపాలనలో ప్రజల విశ్వాసాన్ని మూరగొని అందరికీ అందుబాటులో ఉండేలా ప్రభుత్వాన్ని నడపవలానికి తాము కట్టుబడి వున్నామని శ్రీ వి.పి. సింగ్ చెప్పారు.
ప్రధాని శ్రీ వి.పి. సింగ్ మొదటిసారి జాతిసుద్దేశించి ప్రభుత్వప్రచార సాధనాలద్వారా చేసిన ప్రసంగంలో కావాలనే మహాత్మాగాంధీ పేరును ప్రస్తావించలేదా? శుక్రవారంనాటి పత్రికాసమావేశంలో విలేకరులు ఈవిధంగా ప్రశ్నించినపుడు 'జాతిపితను ఎవరైనా నిర్లక్ష్యం చేస్తారా?' అని ప్రధాని బదులిచ్చారు.
పటిష్టమైన భారతదేశంకోసం బలమైన పారిశ్రామిక ఆధారంకావాలంటూ పారిశ్రామికరంగానికి అనుకూలమైన ప్రోత్సాహాన్నిస్తామని ప్రధాని చెప్పారు. చిన్న, మధ్యతరహా వ్యవసాయాధారపరిశ్రమలకు కూడా ప్రోత్సాహం అందిస్తామని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్రాలవనరులలో 50 శాతాన్ని పల్లెప్రాంతాల అభివృద్ధికి కేటాయిస్తామని, యువత ఉద్యోగసమస్యకు అధికప్రాధాన్యతనిస్తామని ప్రధాని చెప్పారు.
విరివిగా ఉపయోగించే వస్తువులధరలను అదుపులోవుంచుకోవటానికి ఆ వస్తువుల ఉత్పాదన పెట్టుబడులపై ప్రత్యేక శ్రద్ధవహిస్తామని శ్రీ సింగ్ చెప్పారు. ప్రభుత్వ ఆర్థికపరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉందని, దీనిపై శ్వేతపత్రం తయారుచేయవలసిందిగా ప్రొఫెసర్ సుబ్రమణ్యస్వామిని ఆర్థికసలహా మండలిని కోరామని ప్రధాని చెప్పారు. శ్వేతపత్రంవల్ల ఎక్కడినుండి తాము ఈ రంగాలలో పనిప్రారంభించాలో అవగతమవుతుందని అన్నారు.
హర్యానాలో కుటుంబపాలనను సమర్థిస్తారా? అన్న ప్రశ్నకు ప్రధాని సరిగా సమాధానం చెప్పలేదు. ప్రజాస్వామ్యవ్యవస్థలో తుది నిర్ణయం ప్రజలదీ, ప్రజాప్రతినిధులదేనని ప్రధాని బదులిచ్చారు.
పరిస్థితి మరింత తీవ్రమయ్యే చర్యలేవీ కాశ్మీర్‌లో తమప్రభుత్వం తీసుకోదని ప్రధాని అన్నారు. ఆ రాష్ట్రంలో పరిస్థితిని ప్రభుత్వం సమీక్షిస్తోందని, అయన చెప్పారు. ఆ రాష్ట్రంలో ఇటీవల సంభవించిన పరిణామాలను ప్రభుత్వం జాగ్రత్తగా గమనిస్తోందని, అయితే అది చెప్పగొట్టే చర్యలు తీసుకోవడానికి మాత్రం కాదని శ్రీ సింగ్ అన్నారు.
పంజాబ్ సమస్యగురించి ప్రస్తావిస్తూ, అకాలీదళ్ అన్నివర్గాలతోనూ కలిసి అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని ప్రధాని చెప్పారు. ఈ చర్చల్లో రాజీవ్-లోంగోవాల్ ఒప్పందాన్నికూడా సమీక్షిస్తామని చెప్పారు. దేశసార్వభౌమత్వాన్ని సవాల్‌చేసే శక్తులతో ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లోను రాజీపడబోదని ప్రధాని స్పష్టం చేశారు.
గతంనుండి తమప్రభుత్వం అనేకసమస్యలను వారసత్వంగా పొందిందని, వాటికి తక్షణపరిష్కారం కనుగొనడం సాధ్యంకాదని ప్రధాని అన్నారు. సమస్యలను, సవాళ్లను ఎదుర్కోవడానికి తమప్రభుత్వం జాతినంతా కూడగట్టుకొని ప్రయత్నిస్తుందని శ్రీ సింగ్ చెప్పారు.
పంజాబ్, కాశ్మీర్‌లలోని తీవ్రవాదులకు సహాయం అందించనన్న హామీకి పాకిస్తాన్ కట్టుబడి ఉండగలదన్న ఆశాభావాన్ని ప్రధాని వ్యక్తంచేశారు. భారతసార్వభౌమత్వానికి, భద్రతకు ముప్పు కలిగించే కార్యకలాపాలను పాక్ రెచ్చగొట్టదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. రాజకీయకార్యకలాపాల్లో అధికారులను తమప్రభుత్వం దించలేదని ప్రధాని శ్రీ వి.పి. సింగ్ చెప్పారు. 'అధికార యంత్రాగాన్ని రాజ్యాంగానికే బాధ్యత వహించేదిగా చేస్తాము, వారిని రాజకీయ కార్యకలాపాల్లో నిమగ్నులను చేయము. అదే సరైన చర్య అని నేను భావిస్తున్నాను' అని ప్రధాని అన్నారు.
కేంద్ర, రాష్ట్రసంబంధాలు, ఫెడరల్ వ్యవస్థ మరింత బలపడడానికి అంతర్రాష్ట్ర మండలిని ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని ప్రకటించారు. న్యాయ, ఎన్నికల సంస్కరణలు తమ ప్రభుత్వ ఎజెండాలో అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పారు. ప్రజాస్వామీకీకరణ విధానాన్ని మరింత బలపరచడానికి

అభివృద్ధి అధికారిలేని 'అభివృద్ధి సమావేశం'

జమ్మలమడుగు, డిసెంబర్ 15:

మండల సర్వసభ్య సమావేశంలో కీలకపాత్ర వహించే ఎగ్జిక్యూటివ్ అధికారి గల అధికారి, సంబంధిత ఇతర అధికారులు సమావేశాలకు గైర్‌హాజరుకావడం విచారకర విషయమని తెలుగుదేశం మాజీ కార్మికశాఖామాత్యులు, శాసనసభ్యులు అయిన శ్రీ పి.శివారెడ్డి తమ అభ్యంతరం తెలియజేశారు. మండల అభివృద్ధి అధికారి జరిగిన సభాకార్యక్రమమునకు రాకపోవడంతో కారణం తమకు కూడ తెలియదని, తగినంత వ్యవధిలో చర్చనీయాంశాలకు సంబంధించిన అజెండాను తయారుచేసి సభ్యులకు, సంబంధిత ఇతర అధికారులకు ఆహ్వానాలు పంపిన యం.డి.ఓ. తానే సమావేశానికి రాకపోవడం తీవ్రంగా పరిగణించవలసిన విషయమేనని, తాముకూడా సభ్యుల ఆక్షేపణతో ఏకీభవిస్తున్నామని మండలపరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి సుభద్రమ్మ తెలియజేశారు. ప్రజాపరిషత్తు సర్వసభ్య సమావేశములకు సంబంధిత అధికారులు కూడా తప్పకుండా హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ప్రత్యేకమైన ఆదేశాలు జారీచేసినా, అధికారులు ఖాతరుచేయకపోవడం ప్రజాసమస్యలపై అధికారులకు గల నిర్లక్ష్యవైఖరిని తెలియజేయుచున్నదని ఆమె చెప్పారు. ఇది ఇలాగే ఒక అనవాయితీగా జరిగితే, ఈ విషయం తీవ్రంగా పరిగణించి మండల సర్వసభ్య సమావేశంలో చర్చించి తమ అనమ్మతిని పై అధికారులకు తెలియచేయడమే తమ తక్షణ కర్తవ్యమని శ్రీ పి. శివారెడ్డి అధికారులను హెచ్చరించారు.

జిల్లాలో అనేక మండలాలకు పూర్తిస్థాయి మండల అభివృద్ధి అధికారుల నియామకం జరుగలేదని, ఈమండలంలో కూడా ఇన్‌చార్జ్‌గావున్న అధికారి ఒకరుతాము ఖచ్చితముగా సమావేశములకు హాజరుకావలసిన నియమంలేదనియు, అట్టి ఆదేశాలను తాము పాటించవలసిన అవసరంలేదని తమకు ఖరాఖండీగా చెప్పినట్లు సున్నపురాళ్ళపల్లె సర్పంచ్ శ్రీ కాటిరెడ్డి సభలో తెలియజేశారు. నాటి మండల సమావేశంలో నాలుగుసద్దులపై చర్చజరిగి సభ్యుల ఆమోదం పొందవలసివుండగా అందుకు సంబంధించిన అధికారులు గైర్‌హాజరుకావడంవల్ల సమావేశమును వాయిదా వేయవలసిందిగా మండల ప్రజాపరిషత్ మెజారిటీగల తెలుగుదేశం సభ్యులు, అధ్యక్షురాలు శ్రీమతి సుభద్రమ్మ కోరారు. కానీ జమ్మలమడుగు ఎంపాయతికి వెళ్లించవలసిన మండలకార్యాలయ, ఇతర అధికార గృహములకు సంబంధించిన పన్నుల బకాయిలను చెల్లించుటకు సభ్యులు తమ ఆమోదం తెలుపవలసిందిగా అధ్యక్షురాలు కోరగా అందుకు శ్రీ పి. శివారెడ్డిగారు, ఇతరసభ్యులు అంగీకరించారు.

కాగా మోరగుడి గ్రామంలోని స్త్రీ, శిశుసంక్షేమ కేంద్రానికి విన్నపిల్లలకొరకు 6 క్వింటాళ్ళ బియ్యం సరఫరాచేసి వారికి తగిన ఇతర పదార్థములను ఇవ్వలేదని అర్హనైజర్ శ్రీమతి సుశీలమ్మ సభలో తెలియజేశారు. కానీ పిల్లలకు ఆహార లోపంలేకుండా ఆహారం ఇవ్వవలసిందిగా ఆదేశాలువున్నందున శిశుసంక్షేమ అర్హనైజర్లే అప్పుచేసి ఇతర పదార్థాలను కొని పిల్లలకు పెడుతున్నామని ఆమె తెలియజేసారు. అధికారులకు యేయే పదార్థాలను ఎంతెంత యివ్వాలో అవగాహన లేకపోవడం చాలా శోచనీయమని, అప్పుచేసి మహిళా అర్హనైజర్లు పదార్థాలను కొనడం సమంజసంకాదని, అందుకుసంబంధించిన మొత్తాన్ని వెంటనే మంజూరుచేయడం మంచిదని శ్రీ శివారెడ్డి అధ్యక్షురాలు శ్రీమతి సుభద్రమ్మకు సూచించారు.

తదుపరి విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో మండల పరిధుల్లో ప్రజలు, రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారనియూ సభకు విచ్చేసిన అసిస్టెంట్ ఇంజనీరుకు సభ్యులు, పత్రికా విలేఖరులు తెలియజేయగా, సున్నపురాళ్ళపల్లె గ్రామానికి, ఎర్రగుంట్లనుండి విద్యుత్ సరఫరాకావడంవల్ల సరఫరా ఆగిపోయినప్పుడు గ్రామప్రజలు, రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారనియూ, ఈ విషయంలో తమ ఇబ్బందిని ఎర్రగుంట్ల విద్యుచ్ఛక్తి సబ్‌స్టేషన్ వారికి తెలియచేయుటకు అవసర జావ్యం జరుగుచున్నదని గ్రామసర్పంచ్ శ్రీ కాటిరెడ్డి తెలియజేస్తూ, జమ్మలనడుగు సబ్‌స్టేషన్‌నుండి నేరుగా సున్నపురాళ్ళపల్లె గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలసిందిగా కోరారు. వెంటనే శ్రీ శివారెడ్డి అందుకని ఈ విషయంపై విద్యుచ్ఛక్తిశాఖ సి.ఇ. ప్రత్యక్షంగామాసి తగువర్యలు తీసుకోవలసిందిగా ఆదేశాలు జారీచేసినా, ఇంతవరకు ఏ వర్యతీసుకోకపోవడం విద్యోగం వున్నదని అసిస్టెంట్ ఇంజనీరు ప్రశ్నించి జమ్మలమడుగు యం.ఆర్.ఓ. శ్రీ శ్రీనివాసరావుకి ఆదేశాలు యిచ్చారు. ఎం.డి.ఓ, సంబంధిత ఇతర అధికారులు నాటి సమావేశానికి రానందున తిరిగి అత్యవసర సమావేశం జరపవలసిందిగా అధ్యక్షులను కోరుతూ సభను వాయిదావేయడం జరిగింది.

మీ తీర్పును శిరసావహిస్తా:

జమ్మలమడుగుఎం.ఎల్.ఎ

జమ్మలమడుగు, డిసెంబర్ 15:

జమ్మలమడుగు శాసనసభ నియోజవర్గ ప్రజలు తననుమూడు పర్యాయాలు తమ ప్రతినిధిగా ఎన్నుకొన్నందుకు మాజీ కార్మికశాఖామాత్యులు, శాసనసభ్యులు అయిన శ్రీ శివారెడ్డి జమ్మలమడుగు ప్రజలకు తన కృతజ్ఞతలు తెలియజేసారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ, తమ తెలుగుదేశం పార్టీ శాసనసభలో ప్రతిక్షంగా తమ బాధ్యతను నిర్మాణాత్మకంగా నిర్వహిస్తూ, ప్రజాహిత కార్యక్రమాలన్నింటికీ ముద్దతు ఇవ్వగలదని తెలిపారు. ప్రజాసామ్య వ్యవస్థలో జయాపజయాలు రెండుసమానమే అని, ఓటమినికూడా ప్రజలతీర్పుగా శిరసావహించడం తమ ధర్మమని తెల్పారు. ప్రతిక్షంగా కేవలం ప్రచారం పొందవలెనన్న దోరణితో అసెంబ్లీలో తమ తెలుగుదేశం పార్టి గొంతునొక్కుకొని అరచడం, మైకులు విరకొట్టడం, సభాళ్ళుచేయడం వంటి అనుచిత చర్యలకు పూనుకోకుండ, నిర్మాణాత్మక ధోరణిలో ప్రతిక్షబాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తామని తెల్పారు.

తమ పార్టి అధికారంలో ఉన్నపుడు తెలుగుగంగా, తదితర సిటి పథకాలు, పేదలకు పక్కాగృహ పథకాలు, 2రూ.లకు కిలోబియ్యం, వృద్ధులకు, వితంతువులకు పెన్షన్ వంటి పథకాలు, ఇతర ఎన్నో సంక్షేమ పథకాలు అమలు పరచినదని, ఇంకాపూర్తిగా అమలుకాని యిలాంటి ఎన్నోపథకాలను కొత్త ప్రభుత్వం కొనసాగించి పూరి చేయాలని వారు కోరారు.

జమ్మలమడుగులో తన ప్రాభల్యాన్ని తగ్గించుటకుగాను, అధికారపార్టి నాయకులు బాధ్యతగల పదవులద్వారా మన్నట్లు పత్రికలో వచ్చినవార్తలకు స్పందిస్తూ, జమ్మలమడుగు నియోజకవర్గం అభివృద్ధికృషిలో ఎవరికి ఎటువంటి పదవులు యిచ్చినా తనకు ఎలాంటి అభ్యంతరం లేదని శ్రీ శివారెడ్డి తెల్పుతూ, తన గెలుపు ప్రజల గెలుపేనని, ప్రజలతీర్పును శిరసావహించి నియోజకవర్గ అభివృద్ధికి అన్నిచిదాలా పాటుపడగలనని తెల్పారు.

బాంబుదాడి నిందితుల అరెస్టు

తాడిపత్రి, డిసెంబరు 15:

తాడిపత్రి తాలుకాలోని యల్లనూరు పోలీసుస్టేషన్ పరిధిలో అక్టోబర్ 10వ తేదిన బాంబుదాడిలో చనిపోయిన ఎస్. రామసుబ్బరెడ్డి (34) హత్యకేసులో నిందితులను అరెస్టు చేసినట్లు సి.ఐ. సుబ్బరెడ్డి తెలియజేశారు.

ఈ కేసులో అరెస్టు చేసిన ముద్దాయిలు శ్రీ ఆకులనాగయ్య, గంగిరెడ్డిగారి రామకృష్ణరెడ్డి, షౌకద్‌బాషా, దుదేకులు గౌడుగు బాలకాళ్ళయి, కతిరెడ్డి నాగేశ్వరరెడ్డి, ఆసులపాటి మల్లికార్జునరెడ్డిలను అరెస్టుచేసి కోర్టులో హాజరు పరచినట్లు ఇన్‌స్పెక్టర్ సుబ్బరెడ్డి తెలియజేశారు.

మంత్రికి పలువురిఅభినందనలు

తాడిపత్రి, డిసెంబరు 15:

అనంతపురం డి.సి.సి. అధ్యక్షుడు తాడిపత్రి శాసనసభ్యుడు శ్రీ జె.సి.దివాకరరెడ్డికి, రాష్ట్ర మంత్రి వర్గంలో స్థానం లభించుటంవల్ల పలువురు ఆయనను అభినందిస్తూ హార్దం తెలియచ్చారు.

తాడిపత్రి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ పి.కృష్ణమూర్తి రెడ్డి పెద్దపప్పూరు మండలాధ్యక్షుడు రాముడు, ఉపాధ్యక్షుడు శంకర్‌రెడ్డి, మాజీ వీరపురం సర్పంచ్ శ్రీ యస్.నాగిరెడ్డి, తాడిపత్రి పురపాలక సంఘం కౌన్సిలర్లు, ఉపాధ్యక్షుడు మహబుబ్‌బాషా, కాంగ్రెస్ కార్యకర్తలు యం.నూరాహ్మద్‌బాషా, హెచ్.ఎస్.అబ్దుల్ రహిమాన్, పి. మనోహర్‌రెడ్డి, పి.సి.వెంకటేశ్వరరాజు, ఎన్.ఎస్.రాముడు, ఎ.నర్సమ్మ మొదలగు కార్యకర్తలు తమ హార్దం తెలియచ్చారు. తాడిపత్రి వికలాంగుల సంఘం అధ్యక్షుడు ప్రసాద్, తమ హార్దం తెలియచ్చుతూ ముప్పుందు అనేకమైన ఉన్నత పదవులు అలంకరించాలని అభినందనలు తెలిపారు.

కార్పొరేషన్‌సిబ్బందియూనియన్ ఎన్నికలు "స్టే":కోర్టు ఆదేశం

హైదరాబాద్, డిసెంబరు 15:

సహకారమజ్దూర్ యూనియన్‌కు యివ్వబడిన గుర్తింపును సవాలుచేస్తూ మూడు నామమాత్రపు కార్మికసంఘాలు దాఖలు చేసిన రిట్‌స్వీకరించి హైకోర్టు యీ నెల 14న జరుగవలసివున్న రహస్యబ్యాలెట్ ఎన్నికను వాయిదావేస్తూ 'స్టే' జారీ చేసిందని సహకారమజ్దూర్ యూనియన్ ఒక ప్రకటనలో తెలిపింది.

కార్మికశాఖ డిప్యూటీ కమీషనరు కోర్టు ఉత్తర్వుమేరకు వాయిదావేశారు. ఇలాంటి నామమాత్రపు యూనియన్లను తిరస్కరిస్తూ సిబ్బంది పోరాటం కొనసాగించాలని శ్రీ షెరిఫుద్దీన్ సూచించారు.

బడాయిగడ్డదోషులను కఠినంగా శిక్షించండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 15:

నల్గొండజిల్లా బడాయిగడ్డతాండాపై ఇటీవల జరిగిన దాడికిసంబంధించి న్యాయవిచారణ జరిపించి, నిందితులను కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ మహిళాసమాఖ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది.

ఈ దాడిలో అస్తిపాస్తులు నష్టపోయిన వారందరికి నష్టపరిహారం చెల్లించి వారికి తగినరక్షణ కల్పించాలని సమాఖ్య ప్రభుత్వాన్ని కోరింది.

కులతత్వం కోటలైన వర్శిటీలు

అన్నామలైనగర్ (తమిళనాడు), డిసెంబరు 15:: జాతీయవాదానికి, ప్రజాస్వామ్యానికి, స్వాతంత్ర్యానికి ఒక వ్యక్తి స్ఫూర్తినిచ్చిన విశ్వవిద్యాలయాలు ఇప్పుడు ప్రాంతీయ తత్వాన్ని, కులతత్వాన్ని, వేర్పాటు వాదాన్ని పోషించే కేంద్రాలుగా మారుతున్నాయని రాష్ట్రపతి శ్రీ ఆర్: వెంకట్రామన్ ఆవేదన వ్యక్తం చేశారు.

అన్నామలై విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలను శ్రీ వెంకట్రామన్ గురువారంనాడు ప్రారంభిస్తూ, విద్యార్థులలో విశాల దృక్పథాన్ని పెంచడానికి బదులు సంకుచిత ప్రాంతీయ తత్వాన్ని విశ్వవిద్యాలయాలు ప్రోత్సహించడం విచారం కలిగిస్తున్నదన్నారు. ఈ ధోరణిని అదుపు చేయకపోతే జాతీయ భావం దెబ్బతింటుందని, మళ్లీ మనం మధ్యయుగాలలోకి వెడతామని ఆయన హెచ్చరించారు.

ప్రాంతీయ, కులతత్వవాదుల ఒత్తిడి వైస్ ఛాన్సలర్ పైన, ప్రిన్సిపాల్స్ పైన భారా వుందని శ్రీ వెంకట్రామన్ అన్నారు.

ఏకంలో ప్రస్తుతం అమలుజరుగుతున్న విద్యావిధానం వల్ల రాష్ట్రపతి విచారం ప్రకటిస్తూ, విద్యా విధానం బోధన నుండి ధన సముపార్జనకు మసిసిన సాఫీగా తీసుకుపోయేలా వుండాలన్నారు. విశ్వవిద్యాలయాలనుండి బయటికి వచ్చిన పట్టభద్రులకు ఉద్యోగావకాశాలు తగినంత లేవని, అందువల్ల యువతరంలో నిస్పృహ, ఆగ్రహం కనిపిస్తోందని ఆయన అన్నారు. పట్టభద్రుడైన వ్యక్తి తనకాళ్లపై తాను నిలబడగలిగే విధంగా విద్యా విధానం వుండాలని శ్రీ వెంకట్రామన్ సూచించారు.

నూతన విద్యాలయాల స్థాపనను తగ్గించడంద్వారా గ్రాడ్యుయేట్ల సంఖ్యను తగ్గించవచ్చుననే సూచన భావితరాలకు, జాతికి తీవ్ర ప్రమాదకరమని ఇటువంటి సూచనను తిరస్కరించాలని రాష్ట్రపతి అన్నారు.

కేవలం విద్యావిధానాన్ని మార్చినంత మాత్రాన గ్రాడ్యుయేట్ల సంఖ్యకు, ఉద్యోగావకాశాల లభ్యతకు మధ్య వున్న అగాధం తొలగదని శ్రీ వెంకట్రామన్ అన్నారు. ఆర్థికాభివృద్ధి జరిగినపుడే నిరుద్యోగ సమస్య పరిష్కారమవుతుందని, విద్యావంతులైన యువతరం ఉత్పాదక కార్యరంగంలోకి దిగినపుడు ఆర్థిక వికాసం సాధ్యమవుతుందని శ్రీ వెంకట్రామన్ పేర్కొన్నారు.

సామాజిక, ఆర్థిక కార్యక్రమాలలో యువతరం సులభంగా పాల్గొనే రీతిలో పాఠ్యాంశాలు వుండాలని ఆయన అన్నారు.

ప్రస్తుత విద్యావిధానం వల్ల యువతరం సమాజంలో బ్రతకడానికి మార్గాలు లభించడంలేదని ఆయన అన్నారు.

ఉమాదేవిముందు మేడ్చెల్ సమస్యల మూట

నాచారం,డిసెంబర్ 15:

మేడ్చల్ నియోజకవర్గంలో గతంలో శ్రీమతి ఉమాదేవి శాసనసభ్యురాలుగా ఉన్నా, ఆ తరువాత 7 సంవత్సరాలు తె.దే. శాసనసభ్యునిగా, రాష్ట్రమాజీ మంత్రిగాఉన్న శ్రీ కె. సురేందర్‌రెడ్డి కాని ఈ నియోజకవర్గప్రజలకు చేసినది శూన్యమేనని ప్రజలు బహిరంగానే చెబుతున్నారు. గత ప్రభుత్వం పైన విరక్తిచెందిన ప్రజల అనేక ఒత్తిడులను తీర్చవలసిన బాధ్యత స్థానిక శాసనసభ్యురాలిమీదే ఉంది. ఈ ప్రాంతంలోని ప్రజలకు సరిపోవు మంచినీటి వసతి కల్పించటానికి అనువైన 'మానేరు' డామ్ నిర్మాణానికి ప్రభుత్వంపై వత్తిడి తెస్తానని శ్రీమతి ఉమాదేవి వాగ్దానంచేసినా శివారు మున్సిపాలిటీలైన కాప్ర, ఉప్పల్ ప్రాంతాలకు కావలసిన మంచినీరు అందించటానికి మంజీరా 3వ ఫేస్ త్వరితగతిని పూర్తిచేయించటానికి చర్యలుతీసుకొంటానని శ్రీ కె. సురేందర్‌రెడ్డి హామీనం చేసినా, వారిద్దరి మాటలు నెరవేరటానికి ఇప్పట్లో సాధ్యపడుతుందా! అనే సందేహం కలుగుతోంది. అదే విధంగా కాలుష్యాలను వెదజల్లే కర్మాగారాలపై కఠినచర్యలు తీసుకొంటామని, అవసరమైతే కంపెనీలను మూయించి వేస్తామని పై నాయకులు చెప్పినా, అందుకు తగిన చర్యలు తీసుకునే విధంగా కాలుష్య నియంత్రణ బోర్డుపైన శ్రీమతి ఉమాదేవి తీవ్రమైన వత్తిడి తీసుకురావలసి ఉంది.

అదేవిధంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాలతోపాటు, మూడుమున్సిపాలిటీలలోను విద్యాసౌకర్యాలు, అభివృద్ధి అంతంతమాత్రంగానే ఉంది. తగినన్ని పాఠశాలలులేవు, కొన్నిచోట్లఉన్నా వాటికిసరైన భవనాలు లేవు, విద్యాభివృద్ధికై ఈ ప్రాంతంలో ఏ ఒక్కరూ తగినశ్రద్ధ తీసుకొనకపోవటంతో ప్రజలు తీవ్రమైన నిరసనభావంతో ఉన్నారు. అదేవిధంగా కనీసస్థాయిలో మూడుమూలనున్న గ్రామాలతోపాటు చివరకు మున్సిపాలిటీలలోసైతం ప్రాదమిక ఆరోగ్యసదుపాయాలు లేవు. ఇంతవరకు అవి కల్పించకపోవటంవల్ల ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

ఈ విధంగా పందలకొద్దీ సమస్యలను పరిష్కరించకుండా, కుప్పలుతెప్పలుగా ఏడుఉన్నవాటిని పరిష్కరించటానికి నూతన శాసనసభ్యురాలు ఎంత కృషి చేయవలసివుందో అనూహ్యంగా ఉంది. ఏదిఏమైన, గతంలోవలే శ్రీమతి ఉమాదేవి ఈసారి తననియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేయబోదని, కొంతమేరకు ఆమె శక్తివంచనలేకుండా కృషి చేస్తుందన్న ఆశాభావంతో ప్రజలు ఎదురుచూస్తున్నారు. (కం)

ఢిల్లీ గెస్ట్‌హౌస్‌లో కాల్‌గర్ల్స్

న్యూఢిల్లీ, డిసెంబరు 15: స్థానిక మోంటేవిల్లా పనితి గృహం కేంద్రంగా అంతర్జాతీయస్థాయిలో వ్యభిచార 'వృత్తి' నడుపుతున్న ఒక ముఠాను ఢిల్లీ క్రైంబ్రాంచ్ పోలీసులు అరెస్టు చేశారు. 10 మంది కాల్‌గర్ల్స్‌తో మరో 23 మందిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

డి. కాల్యాణ్ యాజమాన్యంలోని ఈ పనితగృహంపై ఎ.సి.పి. శ్రీ వి.వి. గుప్తా, ఇన్‌స్పెక్టర్ శ్రీ సత్బీర్‌సింగ్ దాడిచేసి ఈ ముఠాను పట్టుకున్నారు. ఈ పనితి గృహం వ్యభిచార కేంద్రంగా మారిపోయింది.

అరెస్టు అయిన వారిలో గెస్ట్‌హౌస్ మేనేజర్ శ్రీ మణిందర్‌సింగ్, ఢిల్లీకి చెందిన దీపక్, ఎ.ఎస్. భాస్కర్ కూడా ఉన్నారు. దీపక్ అర్బన్‌లో వర్క్ గ్రాడ్యుయేట్‌కాగా, భాస్కర్ లా గ్రాడ్యుయేట్.

అరెస్ట్ అయిన కాల్‌గర్ల్స్ వివరాలు విడుదలకాలేదు. కాని కొన్నిచోట్ల ఉన్నత విద్యనభ్యసించిన వారు, ధనిక కుటుంబాలకు చెందినవారే ఉండటం గమనార్హం.

చెడు మార్గానికి వారిని ఈ వాతావరణంలోకి దింపాయి.

గుజరాత్ కాబినెట్ ప్రమాణం

గాంధీనగర్, డిసెంబరు 15:

గుజరాత్‌లో 25మంది సభ్యులుగల మంత్రివర్గం ఇక్కడి రాజ్‌భవన్‌లో జరిగిన ఒక ఉత్సవంలో బుధవారం ఉదయం ప్రమాణస్వీకారం చేసింది. మంత్రుల చేత గవర్నర్ శ్రీ ఆర్. కె. త్రివేది ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణస్వీకారంచేసిన వారిలో 12 మంది క్యాబినెట్, 12 మంది సహాయమంత్రులు వున్నారు. మంత్రివర్గంలోవున్న కేమూరి సీతాబెన్‌దాక్సిని ప్రమాణస్వీకారానికి హాజరు కాలేదు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ అమర్‌సింగ్ చౌదరి మంత్రివర్గంలోని 7గురికి శ్రీ సోలంకి మంత్రివర్గంలో స్థానం లభించలేదు.

పత్రికమూసివేతపై జర్నలిస్టుల నిరసన

ఢాకా, డిసెంబరు 15:

బంగ్లాదేశ్‌లో గురువారం పత్రికలు వెలువడలేదు. ఇస్లామిక్ అనుకూల మిల్లత్ పత్రికపై ప్రభుత్వం విధించిన నిషేధానికి వ్యతిరేకంగా జర్నలిస్టులందరూ బుధవారం రాత్రి పనిలో పాల్గొనలేదు.

పత్రిక మూసివేతవల్ల జర్నలిస్టుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ రేజుద్దీన్ అహ్మద్ విచారం వ్యక్తంచేశారు. 76 పత్రికలనుండి 12వందలమంది జర్నలిస్టులు ఈ బంద్‌లో పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ లోపంతో లైట్లన్నీ కాలిపోయాయి

ఉప్పల్, డిసెంబర్ 15:

ఉప్పల్ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు చిలుకానగర్‌లో అవసరానికి తగిన సామర్థ్యంలేని ట్రాన్స్‌ఫార్మర్ వేసిన కారణంగా సుమారు 10 వేల రూపాయలు విలువగలిగిన 100 వీధి లైట్లసెట్లుతో పాటు మెర్క్యురీదీపాలు సైతం కాలిపోయినట్లు స్థానిక ప్రజలు తెలియజేసారు. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్(ఐ) కౌన్సిలర్ శ్రీమతి టి. రాజ్యలక్ష్మి కూడా ధృవీకరించారు. గత రెండు రోజులక్రితం రాత్రి సమయంలో, షార్ట్‌సర్క్యూట్‌వల్ల, ఒక్కసారిగా లైట్లన్నీ ప్రేలిపోయినట్లు చూసిన సాక్షులు తెలియజేసారు.

అదేసమయంలో కొందరిఇండ్లలో పనిచేస్తున్న టీ.వీలు, వీడియోలు, రేడియోలు సైతం పాడైపోయినట్లు చెప్పారు.

సుమారు 10 వేల మంది జనాభాతో, 3వేల గృహాలతో దాదాపు 2వేల సర్వీస్‌కనెక్షన్లలు భరించగలిగిన సామర్థ్యం కలిగిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ లేదకారణంగానే సైసంఘటన జరిగినట్లు స్థానిక ప్రజలు తెలిపారు.

కనుక వెంటనే మున్సిపల్ అధికారులు చోక్యంచేసుకొని, సహకారం లోని విద్యుత్‌అధికారుల సహకారంతో, అధికసామర్థ్యంకలిగిన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయటానికి కృషిచేయాలని వారు కోరుతున్నారు. గత వారం రోజులుగా కాలనీలో విధిలైట్లు అన్నీ కాలిపోవటంతో బస్తీ అంధకారంలో మునిగి ఉందనీ, తద్వారా రాత్రివేళల్లో నానాబాధలకు గురౌతున్నామని వారు అధికారులకు విజ్ఞప్తి చేశారు. (కం)

ఐ.సి.ఎఫ్.ఎ.ఐ.రిట్ పై విచారణ

హైదరాబాద్, డిసెంబరు 15:

దేశంలోని ఛార్టర్డ్ అకౌంటెంట్లు అందరూ జనవరి 1లోగా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ ఫైనాన్షియల్ ఎనలిస్ట్స్ ఆఫ్ ఇండియాతో తగితెంపులు చేసుకోవాలని ఐ.సి.ఎ. గత ఆగస్టులో ఒక ప్రకటన చేసింది. లేని పక్షంలో "వృత్తిరీత్యా అక్రమాప్రవర్తన" నేరారోపణ చేయవలసి వస్తుందని హెచ్చరించింది.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఇటీవలే ఐసిఎఫ్ఎఐ ఒక రిట్‌ద్వారా యీ ప్రకటనను సవాలుచేసింది. నవంబరు 21న ఆ రిట్‌ను విచారణకు స్వీకరించారు. ఐసిఎఐ ప్రకటన అమలును నిలువుచేస్తూ ఉత్తర్వుచేశారు. దావా సంగతి ఎలావున్నా ఐసిఎఐ తో సామరస్య వైఖరి ప్రదర్శించి సహకరించడానికి ఐసిఎఫ్ఎఐ సంసిద్ధత తెలిపింది.

మధుమేహవ్యాధిచికిత్సశిబిరం

హైదరాబాద్, డిసెంబరు 15:

ప్రముఖ ఆయుర్వేద వైద్యులు శ్రీ కె.సత్యనారాయణస్వామి, శ్రీ స్వామి వెంకటేశ్వరానంద అధ్వర్యాన మధుమేహవ్యాధి చికిత్సాశిబిరం ఇండియన్ మెడిసన్ అకాడమీ అధ్వర్యాన ఏర్పాటవుతుంది. ఆయుర్వేద ఆరోగ్యకేంద్రం, భాందినగరు, వద్ద రోగులు పేర్లు నమోదు చేసుకోవచ్చు.

పంజాబుపై చర్చలకు ఇది సమయం కాదు

చండీమర్, డిసెంబరు 15: చర్చలకు అనువైన వరిస్థితులను సృష్టించవంతవరకు పంజాబు సమస్యపై ఆదివారంనాడు జరగబోయే అఖిలపక్ష సమావేశం వల్ల ప్రయోజనమేమీ వుండదని అకాలీదళ్ (మాన్) పేర్కొన్నది.

క్రూర శాసనాలను రద్దుచేయడం, పోలీసులు జరిపే బూటకపు ఎన్‌కౌంటర్లను నిస్సత్తి చెప్పడం, జైళ్లలో మ్రగ్గుతున్న సిక్కులందరినీ విడుదల చేయడం, సైన్యం నుండి పదారయిన సిక్కులకు పునరావాసం కల్పించటం, 1984 నవంబరు అల్లర్లకు కారకులైన వారిని శిక్షించటం, పారామిలిటరీ దళాలను వెనక్కు పిలిపించటం, తెల్రరిస్టులనే ముద్రవేసి పోలీసులు తమ యిష్టం వచ్చినవారిని ఎన్‌కౌంటర్లలో హతమార్చడానికి వీలు లేకుండా పోలీసులు ఎవరికోసం గాలిస్తున్నారో వారి జాబితాను ముందుగా ప్రకటించటం వంటి అనుకూల వరిస్థితులను ముందుగా సృష్టించాలని పార్టి ప్రతినిధి ఒకరు చెప్పారు.

డనే అరోపణపై ప్రొఫెసర్ దలీప్‌సింగ్‌ను తీహార్‌జైలులో 8 మాసాలు నిర్బంధించారు. తీహార్ జైలు నుండి ఇటీవల విడుదలై ఆయన ఇక్కడకి వచ్చారు.

ఇక్కడి ఖాల్సా కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా ఆయన పనిచేస్తున్నారు.

శ్రీమతి ఇందిరాగాంధీ హత్యానంతరం ఢిల్లీలో చెలరేగిన మారణకాండను వెంటనే అధుపచేసినట్లయితే పంజాబ్‌లో ఉగ్రవాదం నశించి వుండేదని తన అభిప్రాయమని ఆయన పత్రికలవారితో అన్నారు.

ఈ కేసులో పత్రికలు నిర్బయంగా వ్యవహరించినందుకు ఆయన ప్రశంసించారు. ఈ కేసులో తాను, మరొక ప్రొఫెసర్ జగ్‌మోహన్‌సింగ్ విడుదల కావడం ప్రజాస్వామ్య విజయమని ప్రొఫెసర్ దలీప్‌సింగ్ అన్నారు.

UPSC

Advt No. 50

Applications on prescribed form are invited by the 15th January, 1990 (29th January, 1990 for applicants from abroad and to those posting applications from Andaman & Nicobar Islands, Lakshadweep, States/Union Territories in the North Eastern region, Ladakh division of J&K State, Sikkim, Pangi sub division of Chamba, Lahaul & Spiti districts of Himachal Pradesh). Pay Scale (Approx Total Emoluments excluding HRA & CCA) & Upper age limits immediately follow the name of the post

AGRICULTURE MINISTRY

1. Two Asstt Extension Offcrs, Dte of Extension, Deptt of Agri & Coop. Rs. 1640-2900 (T.E Rs. 2198). 30 yrs. EQ. (i) Master's deg in Agri/Agril Extension/any of the Agril Sciences or eqv. (ii) 2 yrs exp in Agri/Agril Extension work.

DEFENCE MINISTRY

2. Three Sr Scientific Offcrs, Gr II (Armament), Dte General of Quality Assurance, Deptt of Def Prod. *(2 & 1 posts resvd for SC & ST respectively)* Rs. 2200-4000 (T.E. Rs. 2948). 35 yrs. EQ: (i) Atleast 2nd Cl deg in Mechanical Engg/Technology or eqv. (ii) 2 yrs pract exp in production/dev/quality assurance in the field of Armament stores.

HEALTH & F.W. MINISTRY

3. Three Specialists, Gr II, Deptt of Health. Rs. 3000-5000 + NPA (T.E. Rs. 4820). 45 yrs. EQ (i) A recog medical qual. (ii) Post Grad deg/dip in Public Health. (iii) 3 yrs exp in the field of Public Health in the case of Post Grad deg holders and 5 yrs exp in the field of Public Health in the case of Post Grad dip holders.

HOME MINISTRY

4. Six Sr Translators, Central Translation Bureau, Official Language Deptt. *(1 post each resvd for SC & ST).* Rs. 1640-2900 (T.E. Rs. 2198) 30 yrs. EQ (i) Master's deg or eqv in Hindi with English as a subject at the deg level OR Master's deg or eqv in English with Hindi as a subject at the deg level. OR Master's deg or eqv in any subject with Hindi and English as subject at the deg level OR Master's deg or eqv in any subject with Hindi medium and English as a subject at the deg level. OR Master's deg or eqv in any subject with English medium & Hindi as a subject at the deg level. (ii) 3 yrs exp of terminological work in Hindi and/or translation work from English to Hindi or vice versa preferably of technical or scientific literature OR 3 yrs exp of teaching/research/writing or journalism in Hindi.

DELHI ADMN

5. Four Lecturers in Production & Industrial Engg Deptt, Delhi College of Engg, Delhi. *(1 post resvd for ST).* Rs. 2200-4000 (T.E. Rs. 2948). 35 yrs. EQ 1st Class Master's deg in Production Engg or eqv with two yrs Industrial/Research exp in any Institution of Univ standard. Doctorate deg or published work of equal standard desirable.

6. One Lecturer in Electronics & Communication Engg, Delhi College of Engg, Delhi. Rs. 2200-4000 (T.E. Rs. 2948). 35 yrs. EQ. 1st Cl Master's deg in Electronics & Communication Engg with two yrs Industrial/Res exp in any Institution of Univ standard. Doctorate deg or published work of equal standard desirable.

7 One Lecturer in Civil Engg, Delhi College of Engg, Delhi. Rs. 2200-4000 (T.E. Rs. 2948). 35 yrs. EQ 1st Cl Master's deg in Civil Engg with two yrs Industrial/Res exp in any Institution of Univ standard Doctorate deg or published work of equal standard desirable.

8 One Lecturer in Electrical Engg Deptt, Delhi College of Engg, Delhi. *(Resvd for SC).* Rs. 2200-4000 (T.E. Rs. 2948). 40 yrs. EQ: 1st Cl Master's deg in Electrical Engg with two yrs Industrial/Res exp in any institution of Univ standard. Doctorate deg or published work of equal standard desirable.

9. One Lecturer in Electrical Engg, Delhi College of Engg, Delhi. *(Resvd for SC)* NOTE The post is for part-time Deg courses at the Delhi College of Engg, Delhi. Rs. 2200-4000 (T.E. Rs. 2948). 40 yrs. EQ 1st Cl Master's deg in Electrical Engg with two yrs Industrial/Res exp in any Institution of Univ

సూపర్ ఉమన్

డైలీ సీరియల్ 15

అనంతవరం జనార్దన్

ఈ హఠాత్ పరిణామానికి దుండగులు తెల్లబోయారు. వెంటనే మోటార్ సైకిల్ స్టార్ట్ చేశాడు. పొడుగ్గా వున్న వ్యక్తి ఏక్సిలేటర్ని బలంగా తిప్పుతూ వేగంగా బస్‌ను ఓవర్‌టేక్ చేయడం కోసం ప్రయత్నించసాగాడు. దాటివెళ్లి బస్‌కు సైకిల్ అడ్డం పెట్టి నిలిపేయాలని అతని ప్లాను.

భయంతో కళ్లు మూసుకుంది విరిత.

బస్ వేగం పుంజుకుంది. ఆమె చేతిలోని దారం రోడ్డుమీదున్న ఏదో వస్తువుకు చిక్కుకున్నట్లు పొడుగ్గా రావడం చూసేసి బిగుతెక్కింది.

సరిగా ఆ సమయంలో మోటార్ సైకిల్‌వాలా బస్‌ను ఓవర్‌టేక్ చేయడానికి ప్రయత్నించాడు.

"హ్యాహ్యాహ్యా....." అన్న ఆర్తనాదంతో విరిత ఉలికిపడి చూసింది.

మోటార్ సైకిల్‌వాలా మెడ తెగి రక్తం ఫౌంటేన్‌లా చిమ్ముతోంది.

సైకిల్ అదుపుతప్పి క్రిందబడి ఫుట్‌పాత్‌ను రాసుకుంటూపోయి ఆగిపోయింది. చేతిలోని దారం ఎప్పుడు జారిపోయిందో విరిత గమనించనేలేదు.

జంటనగరాల్లో పతంగులు గాలిపటాలు ఎగరేసే పిల్లలు తమ గాలిపటంతో గాల్లో ఎగురుతున్న ప్రత్యర్థి గాలిపటాన్ని తెంపడంకోసం వాటి కొసలకు దారానికి జిగురులో గాజుపొడి కలిపి పూస్తారు.

గాజుపొడిలో కలసిన ఆ జిగురుకు దారం పదునుగా తయారయి అడ్డొచ్చిన వస్తువుల్ని చీల్చేంత పదునుగా తయారయింది.

దారానికున్న ఒక కొస విరిత చేతిలో వుంటే మరో కొస విగ్రహం సమీపంలోని హుక్ లాంటి వస్తువు చిక్కుకుంది.

బస్ కదలడంతో దారం పొడుగ్గా సాగజొచ్చింది. లాంగ్‌రూట్‌లో మోటార్ సైకిల్‌వాలా బస్‌ను ఓవర్‌టేక్ చేయడానికి ప్రయత్నిస్తున్న సమయానికి అతని కంటానికి తగిలి నిర్దాక్షిణ్యంగా కోసేసింది. ఇదేం గమనించని బస్ డ్రయివర్ తన దారిన తాను స్పీడు అందుకుని సాగిపోయాడు.

రోడ్డుమీద పడున్న మోటార్ సైకిల్‌వాలా శరీరం నుండి కారుతున్న రక్తంతో ఆ ప్రాంతమంతా నిండిపోయింది.

మిగిలిన దుండగులు పరుగెత్తుకుంటూ అతణ్ణి సమీపించేసరికే అతని ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి!

విరిత భయం భయంగా కనుమరుగవుతున్న ఆ దృశ్యాన్ని చూస్తోంది. భయం తొలిగిన ఆనందంతో ఆమె కళ్లనుంచి రెండు అశ్రువులు రాలాయి.

అయితే విరితకు తెలియని మరో సంగతి ఆది నుండీ ఆ దుండగుల్ని మరో రెండు కళ్లు గమనిస్తున్నాయి.

"కంట్లో నలక పడిందా!" ప్రక్కనున్న ఓ నడివయస్సామె భుజంపై చేయివేయడంతో విరిత ఉలికిపడింది.

"కాదండీ...." - అంటూ ఏదో చెప్పబోతూ తడబడుతున్న విరితను కళ్లతోనే సైగ చేసి మాట్లాడకుండా ఆపేసింది ఆమె.

బస్ రవీంద్రభారతి నుండు ఆగింది.

టూరిస్టులంతా బస్ దిగారు. గైడ్ తన సహజ ధోరణిలో రవీంద్రభారతి గురించి చెప్పుకుపోతున్నాడు.

"ఇక ఇక్కడుండటం మంచిది కాదు. మీ ఇల్లెక్కడో చెప్పమ్మా నిన్ను దిగబెడతాను!" - అంటూ విరిత సమాధానంకోసం ఎదురుచూడకుండా అటువేపుగా పోతోన్న ఆటోను పిలిచిందామె.

"ఇంకా అలా నిలబడతావేం! ముందు కూర్చో అడ్రసు చెప్పు!"

విరిత మంత్రముగ్ధులా ఆటోలో కూర్చుని అడ్రస్ చెప్పింది. ప్రక్కనే ఆ నడివయసు స్త్రీ కూర్చోగానే ఆటో స్టార్టయింది.

****

"నేనా రంజిత్‌సింగ్ చెల్లెల్ని, నాపేరు విమల!" అన్నదామె. ఇద్దరూ విస్తుపోయారు. "నిజమా విమలాంటీ"-ఆమెను నిలువెల్లా ఆపేక్షగా చూశారు పద్మ, విరిత.

"అది సరేనమ్మా ఎవరు వాళ్లు? నిన్నెందుకు వెంటాడుతున్నారు?"

"నేను కొన్నాళ్లు నేషనల్ బ్యాంక్‌లో ఆడిటర్‌గాపనిచేశాను ఆంటీ. ఆ బ్యాంక్ మేనేజర్ రాబర్ట్ విలియమ్స్ గురించి మీరు పేపర్లో చదివే వుంటారు..."

నడివయసులో నిండుగావున్న ఆమెలో ఏమీలేదు కాని ఆమె వట్ల ఏదో అనిర్వచనీయమయిన ఆరాధనా భావం కలుగుతోంది.

ఆకాశంలో ఎగిరే డేగల బారినుంచి తల్లికోడి రెక్కల క్రిందన కోడిపిల్ల లాభసాటి భద్రతా భావం పొందింది విరిత.

విరితను పొదివి పట్టుకుని ఆప్యాయంగా తలను నిమురుతూ చెప్పిందామె-

"మాడమ్మాయ్! నువ్వేదో పెద్ద అపాయంలో చిక్కుకున్నట్టుంది. ధైర్యంగా, తెలివిగా తప్పించుకున్నందుకు మెచ్చుకోకుండా వుండలేకపోతున్నాను.

ఇంట్లో ఎవరూ లేరా?-ఆటో దిగి ఇంట్లోకి వెళ్లాక ఇల్లంతా కలియజూస్తూ అడిగింది.

అంతలోనే పద్మలోపల్నుంచి వచ్చింది.

"మీరెవరో తెలుసుకోవచ్చా. ఆంటీ?"

"నిరభ్యంతరంగా! మాది ఈవూరు కాదు. కానీ నేను పుట్టి పెరిగింది మాత్రం ఈ వూళ్లోనే!"

"ఐసీ"-విచిత్రంగా కళ్లెగరేసింది పద్మ.

"ఈ వూళ్లో రంజిత్‌సింగ్ అనే వస్తాద్-అతన్ని గురించి ఏమైనా తెలుసా మీకు?"

"తెలియకేం! విరిత అంటే రంజిత్ అంకుల్‌కు ఎంతో యిష్టం! వారానికొక్క సారైనా పలుకరించి పోయేవాడు పాపం! ఆ అంకుల్ని ఎవరో దారుణంగా హత్యచేశారు" అన్నది పద్మ.

విమలమ్మ ముఖం వివర్ణమైంది. "అవును. వాడొట్టి నరరూప రాక్షసుడు. నీమీద గూడా పగబట్టాడా అమ్మాయ్!"

"అవును ఆంటీ కొన్నాళ్ల పాటు ఎటైనా వెళ్లిపోవడం మంచిదేమోననిపిస్తుంది!" విరక్తిగా, విషాదంగా వుంది విరిత ముఖం.

"రేపే మాపో పోలీసాఫీసర్ కాబోయే నువ్వు భయపడ్డమా-డామ్ ఇన్సల్ట్!"-అరిచింది పద్మ.

"మా విరిత ఆలిండియా సర్వీసెస్ ఎగ్జామ్స్‌కు అప్పియర్ అయింది ఆంటీ-రిటిన్ టెస్ట్ పాసయింది. మరో నెల్లోజుల్లో ట్రెయినింగ్‌కు పిలుపురావచ్చు."

"చాల సంతోషం తల్లీ! అన్నది విమల. అనిగంభీరమైన స్వరంతో చెప్పిందామె-"

"దుష్టులకు దూరంగా వుండాలి తల్లీ! అందమైన భవిష్యత్తు నీది. నాలాంటి అనామకురాలు పోయినా ఫరవాలేదు కాని నీలాంటి ధైర్యసాహసాలు గల స్త్రీలే ఈ తరాన్ని నడిపించాలి. ఆడదంటే అబల, అమాకురాలు కాదనీ, పురుషుల్తో సమానంగా నడవగలదనీ, జీవించగలదనీ నిరూపించాలి."

"పెంటాస్టిక్ స్పీచ్"- చప్పట్లు కొట్టింది పద్మ.

విమలకు సంతోషంగా వుంది. తన మాటలకు చప్పట్లు కొట్టినందుకు గాదు. విరితను చూస్తుంటే ఆమెకు ఏదో ఆత్మీయత, అందమైన అనుభూతి... చెప్పని రక్తస్పర్శలాంటి హృదయస్పందన ఆమెలో.

"నా అన్న రంజిత్‌ను ఎటూ పోగొట్టుకున్నా నమ్మా! కనీసం నీవయినా ఆ రాక్షసుడి బారిపడకుండా నేను చేయగలదంతా చేస్తా, అసలు సంగతే మిటో పూర్తిగా చెప్పండమ్మా!" పైకలాగన్నదే కాని నిజానికి ఆమెలో విరితపట్ల అంతకన్నా గాఢమైన ఆత్మీయత అప్పుడే గూడుకట్టుకుంది. ఆమె కోసం ఎలాంటి త్యాగానికయినా సిద్ధం కావాలనిపిస్తుంది.

కొందర్ని చూస్తే మరి కొందరికి ప్రేమ, అనురాగం, వాత్సల్యం ఎందుకు కలుగుతాయనేది సమాధానం లేని ప్రశ్న! అకారణంగా ప్రేమ జనించినా దానికో కారణం వుండే తీరుతుందని చాలా మంది నమ్మకం.

విరితపై వెల్లుబికే అనురాగాన్ని మాటల్లో స్పష్టంగా చెప్పలేకపోతోంది విమల. అంతరంగాన నమ్మడానికి తగ్గ పరిచయమూ లేదు తమ మధ్య. విరిత గురించి పద్మ గొప్పలు చెప్పుకుపోతూనే వుంది. సడన్‌గా ఆపి ప్రశ్నించింది పద్మ.

"ఉత్తేజ్ హత్య జరిగినప్పుడు మా విరిత ఎక్కడుందో తెలుసా ఆంటీ?"

"నాకెలా తెలుస్తుంది." అన్నట్లు ముఖం పెట్టింది విమల.

"మీరివూరొచ్చి ఎన్నాళ్లయింది?"

"రంజిత్ చనిపోయాడన్న వార్త వినగానే వచ్చాను. రూపతల్లి లేనిపిల్ల. రంజిత్ పోవడంతో దాని పెళ్లి సమస్యగా మారింది"- నిట్టూరుస్తూ చెప్పింది.

"అంటే ఉత్తేజ్ హత్య మీకు తెలియదన్న మాట?"

"అతనిని హత్య చేయబడినట్టుగా విన్నాను. కానీ ఎవరు చేశారనేది మాత్రం తెలియదు."

"ఇంకెవడు. ఆ దుర్మార్గుడు రాబర్టే. విరితక్క ఆ హత్యను వీడియోలో కూడా కవర్ చేసింది!" విమల ఉలిక్కిపడింది.

"అదెలాసాధ్యం?-ఆశ్చర్యపోతూ అడిగింది విమల.

"అదే విరితక్క స్పెషాలిటీ, ఆ క్యాసెట్ చూస్తారా?"

పద్మ ఉత్సాహంగా 'వీసీ.ఆర్'ను టీవికి కనెక్టు చేసి క్యాసెట్‌ను ప్లే చేయసాగింది-

"అప్పట్నించీ మన్న గీతలు, తరువాత నెట్లు, కొమ్ములు, పక్షి గూడు గుడ్లు... ఆ తరువాత ఉత్తేజ్ జీప్‌లోంచి దూకడం... టీవీలో చకచక జరిగిపోతున్నాయ్.

దూరంగా ఆగివున్న కారులోంచి ఉత్తేజ్ వేపు వస్తున్న మనిషి...

విమల ఉలిక్కిపడింది. సోఫాలో కూర్చున్న ఆమె నెత్తిన వేయి మెగాటన్నుల బాంబుపడినట్లుగా ఫీలయింది విమల. తాను పెయింట్ అయిపోతానే మోనన్న అనుమానం ఆమెలో కలిగింది. మంచినీళ్లు కావాలన్నట్లుగా సైగచేసింది. ఫ్రిజ్‌లోంచి చల్లటి నీళ్లు తెచ్చి యిచ్చింది పద్మ.

అయినా ఆమె మనస్సు వశం తప్పింది, శరీరం స్వాధీనం లేకుండా పోయింది. ఆమెలో తీవ్రమయిన అశాంతి, కంపన, ఆగ్రహం....నెమ్మదిగా సోఫాలో చేరగిలబడింది. ఆమె స్పృహకోల్పోయింది !

— ఇంకావుంది —

సస్పెన్స్ థ్రిల్లర్ సూపర్ ఉమన్

ఆంధ్రపత్రిక దిన పత్రికలో వస్తున్న అనంతవరం జనార్దన్‌గారి డైలీ సీరియల్ 'సూపర్ 'ఉమన్' చక్కని సస్పెన్స్‌తో సాగుతుంది. ఆంధ్ర పత్రిక ఇటీవల చాలా మంచి సీరియల్స్ అందిస్తుంది. పాఠకుల అత్యంత ఆదరణ పొందిన మహిళలు మెచ్చే నవలగా రోజు రోజుకీ కుతూహలాన్ని రేకెత్తిస్తున్న క్రైమ్, సీరియల్ 'సూపర్ ఉమన్'. ప్రతిసారీ ఇలా ఉత్తమ సీరియల్స్ అందిస్తున్న ఆంధ్రపత్రికకు కృతజ్ఞతలు. అలాగే కథానుగుణంగా మంచి బొమ్మలు వేస్తున్న వెంకట్‌కు కూడా అభినందనలు తెలుపుతున్నాము.

జి.మిరులాదేవి
ఎళాశవట్నం

అద్భుత సృష్టి

సమకాలీన వ్యవస్థకు అద్దం పట్టిన సూపర్ ఉమన్ డైలీ సీరియల్ అనంతవరం జనార్దన్ అద్భుత సృష్టి. కథకు వెంకట్ వేస్తున్న చిత్రాలు స్ఫూర్తవంతంగా వుంటున్నాయి. చక్కటి సాహిత్యంతో వైవిధ్యమున్న సీరియల్‌ను అందిస్తున్న మీకు, రచయితకు, వెంకట్‌కు మా హృదయ పూర్వక అభినందనలు.

నందం రెడ్డియ్య
భట్టిప్రోలు

ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్‌కు గుర్తింపు

ఏడు సంవత్సరాల క్రితం గౌరవనీయులు మన ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి మంత్రివర్గం సమావేశంలో పల్లె ప్రాంతములలో పేదలకు వైద్య సేవ లందచేయుచున్న ప్రయివేట్ మెడికల్ ప్రాక్టీషనర్సును గుర్తిస్తూ వారికి రిజిస్ట్రేషను ఇచ్చుటకు తీర్మానించారు. దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారినందున, అది అమలు జరుగలేదు, అప్పటి నుండి ప్రయివేట్ మెడికల్ ప్రాక్టీషనర్లువారి సంఘము ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకుని వచ్చినప్పటికి అమలు జరుగలేదు. కాబట్టి గౌరనీయులైన మన ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి ఆరోగ్యశాఖను కూడా నిర్వహిస్తున్నందున, వారు లోగడ తీసుకున్న నిర్ణయాన్ని తిరిగి పరిశీలనలో తీసుకుని, ముఖ్యంగా పల్లెలలో పేద ప్రజానీకానికి వైద్యసేవ లందజేసే వైద్యులను గుర్తించి వారికి రిజిస్ట్రేషను ఇచ్చించవలసిందిగా కోరుచున్నాను.

సబ్బిన సత్యనారాయణరావు,
రిజిష్టర్డు మెడికల్ ప్రాక్టీషనరు,
భీమవరం, ప.గో.జిల్లా.

కొల్లేరుజిల్లా కావాలి

ఎన్నికలముందు ఓట్లు కోసం, స్త్రీజాతి అభ్యుదయం గురించి, మాట్లాడి తరువాత ఆమె గురించి ఆలోచించుట లేదు. స్థానిక సంస్థలలో మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో కనీసం 30 శాతం రిజర్వేషన్లు పెట్టి ఖచ్చితంగా అమలు జరపాలి. వరకట్న విషయంలో స్త్రీ జాతికి జరుగుతున్న అన్యాయంపై ఈ ప్రభుత్వం నిరంతర పోరాటము జరపాలి. స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టుటకు ప్రత్యేక న్యాయస్థానములు ఏర్పాటు చెయ్యాలి.

వెనుకబడిన కొల్లేటి ప్రాంతమును కృష్ణా పశ్చిమగోదావరి జిల్లాలలోని కొల్లేటి ప్రాంతములను కలిపి కొల్లేటి జిల్లాగా ఏర్పాటుచేసి ఆకివీడు కేంద్రముగా ఆ జిల్లాను అభివృద్ధిచేయుట సముచితమని మనవి చేస్తున్నాను.

స్థల సేకరణలో రాజకీయ కారణాలవలన ముప్పైవేలు జనాభాగల మా ఆకివీడు పట్టణంలో బస్సు స్టాండు నిర్మాణము జరగక ప్రజలు నానా ఇబ్బందులు పడుచున్నారు. బస్సు స్టాండు నిర్మాణము వెంటనే చేపట్టాలి.

బొబ్బిలి నాగవరలక్ష్మి,
గొల్లవారివీధి, ఆకివీడు-534235.

శిల్పులకు సౌకర్యాలు

తెలుగుదేశం ప్రభుత్వం ఆస్థాన కవి పండితులను, తదితర కళాకారులను తొలగించడంతో వారి జీవన వృతి దెబ్బతిన్నది. అలాగే మరికొన్ని వర్గాల వారికి అసౌకర్యాలు కలిగాయి. కనుక ఆస్థాన కవులను, పండితులను తదితర కళాకారులను ఆస్థాన విద్వాంసులుగా నియమించాలి.

ప్రభుత్వ ఆస్థాన శిల్పిని నియమించి ప్రతి దేవాలయంలోను ఒక శిల్పిని కూడా నియమించి వారికి సంక్షేమ నిధిని కేటాయించి శిల్పులను ఆదుకోవాలని, పురోహితులకు కల్పించే సదుపాయాలను, సౌకర్యాలను శిల్పులకు కల్పించాలని కోరుతున్నాము.

మంధరపు కాసులు,
ప్రధాన కార్యదర్శి, విజయవాడ సహజ శిల్ప కవితాకళాకేంద్రం,
కృష్ణలంక, పోలీస్‌స్టేషన్‌రోడ్, విజయవాడ.

పార్టీ ప్రమేయం లేకుండా అభివృద్ధి

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్నివిధాలా అధోగతిపాలైంది. ముఖ్యంగా గ్రామాధికారుల వ్యవస్థ రద్దు, పోలీసు శాఖకు ఎక్కువ అధికారాలు కట్టబెట్టడం, లాకప్ చావులు, ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 58 నుంచి 55 కి తగ్గించటంవలన గత ప్రభుత్వం ఓడిపోయింది.

అందువల్లనే ఈ ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం పతనమై, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కొత్త ప్రభుత్వానికి నేను చేసే సూచన ఏమిటంటే గ్రామాధికార వ్యవస్థ ప్రవేశపెట్టవలసిందిగా కోరుచున్నాను. ముఖ్యంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో డ్రయినేజి వ్యవస్థ సరిగా లేదు. వర్షాలు, వరదలు వచ్చినప్పుడు ఈ రెండు జిల్లాలు ఎక్కువగా నష్టానికి గురవుతున్నాయి. ముద్రాసుకు ఉపయోగపడే తెలుగు గంగను పూర్తి చేయాలి. విశాఖ ఉక్కు కర్మాగారానికి ఉపయోగపడే ఏలేరు రిజర్వాయరు నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి. ముఖ్యంగా మన రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు కల్పించాలి. ఇకనుంచి స్కూళ్లలో వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టాలి. ఓ.ఎన్.జి.సి. యొక్క ప్రాంతీయ కార్యాలయాన్ని రాజమండ్రిలో నెలకొల్పాలి. నాగార్జున ఎరువుల కర్మాగారం సత్వరమే పూర్తిచేయాలి. ముఖ్యంగా మా నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయి. అందువలన కొత్త ప్రభుత్వం పార్టీల ప్రమేయం లేకుండా అన్ని పార్టీలతో కలిసి సమన్వయంగా వ్యవహరించి రాష్ట్రమును ప్రగతిపథంలోకి కొత్త ముఖ్యమంత్రి తీసుకువెళతారని ఆశిస్తున్నాను.

కర్రి చిన్నసత్తిరెడ్డి,
కొమరిపాలెం.

కొత్త ప్రభుత్వమా ప్రజావాణి వినుమా

దళితులకు భద్రత కల్పించండి

గత ఏడేళ్ళు తెలుగుదేశ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలోని దళిత వర్గాల ప్రజలపై కులపరమైన దాడులు పాలక వర్గాల వత్తాసుతోనే జరిగాయి. అలాగే ప్రభుత్వపరంగా దళిత వర్గాలకు చెందిన ఉద్యోగులు, అధికారులపై కక్షసాధింపు చర్యలు, వేధింపులు గత ప్రభుత్వ హయాంలో జరగటం వలన రంపారి ఎన్నికలలో ఆయా వర్గాలు తెలుగు దేశం పార్టీ నియంతృత్వానికి, కుల గజ్జికి సరయిన గుణపాఠం చెప్పాయి. హిట్లర్‌ను మించిన నియంత యన్టీఆర్ నియంతృత్వాన్ని పూర్తిచేయటంలో ఈసారి దళిత, మైనార్టీ వర్గాల ప్రజలు కీలకమైన పాత్ర వహించారనటంలో సందేహంలేదు. వళ్ళు గగుర్పొడిచే విస్తృతమైన, సభ్యసమాజం ఏవగించుకునే సంఘటనలు గత ప్రభుత్వ హయాంలో ఎన్నో జరిగాయి. పాదిరికుప్పం నుండి నిరసకొండ, కారంచేడు, కొత్తకోట, దొంతాలి, పిప్పరలలో గత పాలకవర్గం వత్తాసుతో జరిగిన దారుణాలు నూతన ప్రభుత్వంలో పునరావృతం కాకుండా దళితులకు సామాజిక భద్రత కల్పించాలని కోరుతున్నాను.

అలాగే డా. మర్రి చెన్నారెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచనలను తెలుగు లోకి అనువదించి ప్రచురించాలనీ, తరతరాలుగా సమాజంలో అణిచివేయబడుతున్న దళితవర్గాలకు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాలలో ప్రాధాన్యత

యిచ్చి వారిని జాతీయ జీవన స్రవంతిలో భాగస్వాములను చేసే 'మనుష్యులుగా జీవించే హక్కును' అటంకాలు కలగకుండా నూతన ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ప్రజా పోరాటయోధులు శ్రీ కత్తి పద్మారావు, గద్దర్, శ్రీ చింతపల్లి గురుప్రసాద్ మరియు రంగా హత్యానంతర సంఘటనలలో అక్రమంగా యిరికించబడ్డ వారిపై గత ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులను రద్దు చేయాలని, ప్రజోద్యమకారులపై పోలీసుల ప్రతీకార చర్యలు, అక్రమకేసులు బనాయించడం లాంటి కక్ష సాధింపు చర్యలు లేకుండా చేయాలని ఈ నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. అలాగే ఇటీవల బడాయిగడ్డ తాండాపై జరిగిన పైశాచికమైన దాడిపై నూతన ప్రభుత్వం సమగ్ర న్యాయవిచారణ జరిపించి తక్షణం నిందితులను శిక్షించి గిరిజన సోదరులకు నూతన ప్రభుత్వం పట్ల విశ్వాసం కల్గే చర్యలు తీసుకోవాలని, హరిజన, గిరిజన, వెనుకబడిన వర్గాల వారిలో ఈ నూతన ప్రభుత్వం పట్ల విశ్వాసం పెంపొందే కార్యక్రమాలు చేపట్టి, దళిత, మైనార్టీ వర్గాల వారి అస్తులకు, మాన ప్రాణాలకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పించి, గత ప్రభుత్వ హయాంలో దళితులపై జరిగిన మారణహోమాలూ, దారుణకృత్యాలు జరగకుండా వారికి సామాజిక భద్రత కల్పించాలని నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

విప్పర్తి వెన్నేబాబు,
గణపవరం,(ప.గో.జిల్లా.)

యువతను ఆదుకోండి



గత ప్రభుత్వ కాలంలో యువత చాలా నిరాశకు గురయింది. వీరిని ఆదుకోవలసిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉంది. స్త్రీల రిజర్వేషన్ 30 శాతం సక్రమంగా అమలుపరిచేటట్లు చూడాలి. వెన్నెముక అయిన రైతుకు ప్రోత్సాహక పథకాలు, వృద్ధాప్య పింఛన్‌లు సరిగా అమలుజరిపి అందరికీ అందేటట్లు చర్యలు, అదేవిధంగా విద్యార్థులు మోసపోకుండా "డూప్" బి.ఇడి.లు ఏర్పడకుండా దాటిని ప్రారంభంలోనే ఆపుచేయవలసిన కర్తవ్యం ప్రస్తుత ప్రభుత్వంపై ఉన్నది.

మంతెన సత్యనారాయణరాజు,
కాట్రేనికోన,
ముమ్మిడివరం తాలూకా, తూ.గో.జిల్లా

కొత్త విద్యావిధానం రావాలి

విద్యావిధానంలో కాంగ్రెస్‌ప్రభుత్వం సరికొత్త విధానాన్ని తీసుకొని రావాలి. విద్యాశాఖ యందు నూతన రాష్ట్ర ప్రభుత్వం అభ్యుదయకరమైన అంశములు తీసుకొని రావాలి. తూర్పుగో

దావరి జిల్లాలోను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని రాష్ట్ర సమస్యలను సరిదిద్ది నూతన విధానము, అభివృద్ధి సాధించాలి. తెలుగుభాషను రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో అన్ని విభాగాలలో అభివృద్ధి చేయాలి. పి. జి. కోర్సులలో తెలుగు మాతృభాషను ప్రవేశపెట్టాలి. న్యాయశాస్త్రము కూడా తెలుగుభాషలోకి తీసుకొని వస్తే సామాన్య ప్రజావళికి న్యాయశాస్త్ర అంశే వివరంగా తెలుస్తుంది. తూర్పుగోదావరి జిల్లాలోని కాకినాడను పారిశ్రామిక కేంద్రంగా చేసి, నగర సంస్థను ఏర్పాటు చేయాలి. వాయుదూత్, ఆకాశవాణి, పి. జి. కేంద్రములు ఏర్పాటు చేయాలి. వ్యాపార్థరల యంత్రాంగము అదుపులోనికి తీసుకోని రావాలి. రాష్ట్ర ప్రభుత్వము విద్యాశాఖకు, ఆరోగ్య, వైద్యరంగ శాఖలలో నూతన విధానం ప్రవేశపెట్టాలి. ఈ సూచనలను రాష్ట్ర ప్రభుత్వం ఆచరణయోగ్యములోనికి తీసుకొనిరావాలని కోరుతున్నాను.

పి. శ్రీనివాసవర్మ,
కాకినాడ.

పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించాలి

ప్రాథమిక విద్యను అలక్ష్యం చేస్తున్నారు. గ్రామాలలో వున్న పాఠశాలలకి సరి అయిన సౌకర్యాలు లేవు. ఫర్నీచర్ లేదు. ఉన్నత పాఠశాలలకి, కళాశాలలకి కూడా ఫర్నిచరు, లేబరేటరీలు లేవు. గ్రామీణ పాఠశాలలకి టి.వి.లు ఇస్తున్నారు. కాని ముందు ప్రాథమిక సౌకర్యాలు కలిగించి, తరువాత అవి సరఫరా చేస్తే బాగుంటుంది.

మూడవ తరగతి నుండి ఆంగ్ల భాషను, అయిదవ తరగతి నుండి హిందీ భాషను ప్రవేశపెట్టాలి.

విద్యుత్ ఛార్జీలు పనూలులో స్లాబ్ పద్ధతి రద్దు చెయ్యాలి. పూర్వం మాదిరిగానే బిల్లు కలెక్టర్లను వేసి వారి ద్వారా వసూలు చేయించాలి.

గోళ్లపాటి బాబూరావు,
కైకలూరు, కృష్ణాజిల్లా.

దృద్ధాప్యపు పింఛన్ సౌకర్యం కల్పించాలి

కుల, మత విచక్షణ లేకుండా వృద్ధులందరికీ పింఛన్ సౌకర్యం కల్పించాలి. కుల వృత్తి పోగొట్టుకున్న చేనేత కార్మికులకి రు.50 భృత్యం ఇవ్వాలి. రైతన్నలకి సరి అయిన గిట్టుబాటు ధర కలుగచెయ్యాలి. పాఠశాలల్లో రద్దు చేసిన హిందీని తిరిగి ప్రవేశ పెట్టాలి. హిందీ పండితులని నియమించాలి. కుటుంబప్రణాళికదారులకి ఆర్.టి.సి. ఛార్జీలో రాయితీ ప్రవేశపెట్టాలి.

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి. సబ్సిడీ బియ్యం పథకం కొనసాగించాలి. ఎం.ఎల్.ఏ.లు సెలకు రెండు సార్లు నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలి. పేకాట, మట్కా, జూదం నిర్వహించే క్లబ్‌లకి అనుమతించరాదు. గ్రామాల్లోను, పట్టణాల్లోను అధ్వాన్నస్థితిలో ఉన్న రోడ్లు బాగుచెయ్యాలి.

దామర్ల సీతారామయ్య,
రా.భా.ప్రవీణ, ప్రచారక్ సాహితీరత్న, విద్యాభాస్కర్,
మంగళగిరి

నిరుద్యోగ సమస్య రూపుమాపాలి



నిరుద్యోగ సమస్యను రూపుమాపాలి. అందరికీ ఉద్యోగాలు ఇవ్వడం కష్టం కనుకనిరుద్యోగ భృతి ఇవ్వాలి. ప్రతి విషయంలోను యువతకు ప్రాధాన్యత ఇవ్వాలి.

వరదలవల్ల దెబ్బ తిన్న ప.గో.జిల్లా పైతాంగానికి సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు పంపిణీ చేయాలి. రేషన్ కార్డులు లేనివారికి వెంటనే ఇవ్వాలి.



అధిక ధరలను తగ్గించాలి. నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించాలి. వరకట్న హత్యలను అదుపు చేయాలి.

జి. విజయకుమార్,
అధ్యక్షుడు,యువజ్యోతి యువజనసంఘం
ఆకివీడు - 534 235

ఒకులియని యినరించిన నతవర్గ యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మవథముల శిల్పన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకులు: 1938–1972

ఆర్థిక చిత్రపటం

అప్పుల అగ్నిపర్వతం మీద కూచున్న ఒప్పులకుప్ప మన దేశం.

మనం విదేశాలకు, అతర్జాతీయ ఆర్థిక సంస్థలకు ఇవ్వదేలిన రుణం లక్ష కోట్ల రూపాయలకు మించి ఉంటుందని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మధు దండావతే స్వయంగా అంగీకరించారు. ఇప్పటికే ఇంత అప్పు ఉంది కాబట్టి ఇక నుంచి విదేశీ రుణ స్వీకరణకు స్వస్తి చెప్పగలమని ఆయన గొప్పలు చెప్పకోలేదు. బయటినుంచి మరికొంత రుణం తెచ్చుకోక తప్పదనే కఠోర వాస్తవం ఆయన మాటలలో ధ్వనించింది. అయితే, చేయిచాచడంలో నిగ్రహం పాటించి సాధ్యమైనంత తక్కువ రుణం తీసుకొంటామని శ్రీ దండావతే చెప్పారు.

అదర్శానికి పోయి విదేశీ పెట్టుబడిదారులను సీదాగా తరిమివేయలేమని, అవసరమైన మేరకు విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించగలమని, అయితే దేశ ఆర్థిక వ్యవస్థను బహాటాగా జాతి సంస్థల దయాదాక్షిణ్యాలకు వదిలివేయకుండా స్వావలంబన దిశగా నిర్ణయాలు తీసుకోగలమని ఆర్థిక మంత్రి వివరించారు.

స్వదేశీ కంపెనీలలో కొన్నింటిని చేదీసి, బుజ్జగించడం జరగదని, అందుకోసం వన్నురాయితీలను కల్పించే ప్రసక్తి ఉండదని, వాస్తవానికి అదనపు వనరులకోసం వన్నులు పెంచగలమని ఆర్థికమంత్రి పెచ్చరించారు. అనవసరమైన వ్యయానికి స్వస్తి చెబుతామని, వన్నులు, లైసెన్సింగు విధానాలలో జటిలతను తొలగించి, వాటిని సూక్ష్మం చేస్తామని దండావతే వివరించారు.

బుధవారంనాడు మొట్టమొదటిసారి పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి దేశ ఆర్థిక రంగం వట్ల కొత్త ప్రభుత్వ దృక్పథాన్ని స్థూలంగా వివరించారు.

దండావతే ప్రయోగశీలికాదు, స్వాప్నికుడూకాదు, వాస్తవిక దృష్టి ఉండి, బాధ్యత గుర్తెరిగిన అనుభవశాలి అని ఆయన మాటలలో వ్యక్తమయింది.

ఇక్ష కోట్ల రూపాయల విదేశీ రుణంతో, దాదాపు వదివేల కోట్ల రూపాయల బడ్జెట్ లోటుతో ప్రభుత్వ పాలనా నిర్వహణ బాధ్యత తన చేతికి వచ్చింది కాబట్టి దేశ ఆర్థిక వ్యవహారాలను చక్కదిద్దడం సునాయాసమైన పనికాదన్నదే నూతన పాలకుల ఉద్దేశమని స్పష్టపడుతున్నది. అందుచేత తమ ప్రభుత్వం ఉన్న వళంగా ఏవో అద్భుతాలు చేసి చూపిస్తుందని ఆశించవద్దని, ఉన్నంతలో ఆర్థిక క్రమశిక్షణను తీసుకురావడానికి ప్రయత్నిస్తామని శ్రీ దండావతే స్పష్టం చేశారని అనుకోవాలి.

ఇంకో నాలుగుమాసాల వ్యవధిలో పెక్కు రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికల్లో ఆయా రాష్ట్రాలలో కాంగ్రెస్ (ఐ) మళ్లీ అధికారంలోకి రాకుండా చూడగలగడం మీదనే కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం సుస్థిర మనుగడ ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. అందుచేత ఇన్ని వేల కోట్లరూపాయల రుణభారంపైన ఉన్నప్పటికీ దేశ వ్యాప్తంగా రైతుల, చేతివృత్తులవారి రుణాల మాఫీ వాగ్దానాన్ని తప్పనిసరిగా నెరవేరుస్తామని ఆర్థికమంత్రి ప్రకటించారు. ప్రభుత్వమూ అప్పులలో ఉంది. రైతులు, వృత్తి పనివారు మున్నగు సాధారణ ప్రజానీకం కూడా అప్పులలో కూరుకుపోయి ఉన్నారు. ప్రభుత్వం తాను అప్పుల్లో ఉన్నానన్న స్పృహ ఉంచి కూడా వ్యవసాయాధార జనాభాలోని నిరుపేద వర్గాలు ప్రభుత్వానికి చెల్లించవలసి ఉన్న అప్పులలోని కొంత భాగాన్ని మాఫీ చేస్తానని అంటున్నది.

రుణాల మాఫీ అనేది అధికారంలోకి రాదలచినవారు అవ మార్గాలలో అధికారాన్ని నిలబెట్టుకోదలచినవారు ప్రవేశపెట్టిన ఒక దివాళాకోరు సంస్కృతి... జాతీయం చేసిన బ్యాంకుల ద్వారా ఉపాధి పథకాలకు విరివిగా రుణాలిప్పించడంతో ఆరంభమైన వోట్ల వశీకరణ విధానం చివరకు రుణ సంతర్పణలు, రుణాల మాఫీ వంటి విక్రతమైన మలుపులు తిరిగి నేటి మన దేశ ఆర్థిక వ్యవస్థను వికటాట్టహాసంతో వెక్కిరిస్తున్నది.

శ్రీమతి ఇందిరాగాంధీ పాయాంలోనే ఆరంభమైన రుణ సంతర్పణల విష సంస్కృతి సమాజంలో సామరితనానికి కాణాచి అయిన దళారీ వర్గాన్ని సృష్టించి పెంచిపోషిందేగాని అట్టడుగు బడుగు వర్గాల ప్రజలకు వెద్దగా ప్రయోజనం చేకూర్చలేదు. ఇప్పుడు నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వాగ్దానం చేసిన రైతుల, వృత్తి పనివారల రుణాల మాఫీ కూడా సీనలైన బాధితులకి మేలు చేకూరుస్తుందా లేదా అనేది అనుమానమే. ఒక వేళ ఈ మేలు నిజంగానే కించిత్కాలం బడుగు మానవులకి అందినప్పటికీ అది శాశ్వతమైన మేలు కాలోదన్నది వాస్తవం.

అందుబాటులో ఉన్న లెక్కలను బట్టి దేశంలోని రైతులు బకాయిపడి ఉన్న రుణాలు దాదాపు 12 వేల కోట్ల రూపాయల వరకు ఉంటాయి. వృత్తి పనివారు ఇవ్వదేలిన అప్పు ఎనిమిదివేల కోట్ల రూపాయల పైచిలుకు ఉంటుంది. అంటే మొత్తం 20,000 కోట్ల రూపాయలన్న మాట. గత అక్టోబర్ వరకు ఇవ్వదేలిన వదివేల రూపాయలలోపు రుణాలన్నింటినీ మాఫీ చేస్తామని నేషనల్ ఫ్రంట్ వాగ్దానం చేసింది. మొన్న బుధవారంనాటి పత్రికా గోష్ఠిలో శ్రీ మధు దండావతే రుణాల రద్దు వర్తించే తేదీ అయితే చెప్పలేదుగాని, మొత్తం 13000 నుంచి 14000 కోట్ల రూపాయల మేరకు రుణాలను మాఫీ చేయడం జరుగుతుందని సూచించారు. అంటే బకాయిపడి ఉన్న రుణాలలో మూడింట రెండు వంతుల మేరకు మాఫీ కానున్నాయన్న మాట. ఇంతపెద్ద మొత్తంలో రుణాల మాఫీ దేశంలోని బ్యాంకుల తదితర ఆర్థిక సంస్థల నిల్వలను ఎంతవరకు స్వాహా చేస్తాయో వాటి మూలుగులను ఎంతగా పీల్చి పిప్పి చేస్తాయో ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. ఒక వేళ బ్యాంకులు నష్టపోయినంత మేరకు వాటికి నిదులను ప్రభుత్వం తిరిగి సమకూర్చినప్పటికీ అమితమైన ద్రవ్యోల్బణం రూపంలో దాని ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థ మీద పడుతుంది. ధరలను నురింతగా పెంచి పైపైగనిస్తుంది. అదే సమయంలో గ్రామీణ రైతాంగానికి, చేతి వృత్తులవారికి ఇచ్చే రుణం పిసాటికైనా 'మాఫీ' అయి తమకు తలకొరివి పెట్టగలదనే భయంతో ఆర్థిక సంస్థలు గ్రామీణులకు రుణాలివ్వడానికి భయపడే పరిస్థితి తలు ఎత్తుంది. ఇది సగటు రైతు పరపతిమీద దెబ్బ తీస్తుంది. ఇంతకూ ఈ రుణాల మాఫీ ధనిక వర్గాలకు దళారులకు కొంగుబంగారం కాకుండా చూస్తామని వేద రైతులకే దీనివల్ల లబ్ధి కలిగేలా జాగ్రత్తలు తీసుకొంటామని శ్రీ దండావతే చెప్పనది వాస్తవంలో ఎంతవరకు జరుగుతుందో చూడాలి.

ఏమైతేనేమి దేశం ఆర్థికంగా అత్యంత క్లిష్టదశలో ఉన్నదని చెప్పిన ఆర్థికమంత్రి, వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో తమ గెలుపును ఖాయంచేసుకోవడానికి తక్షణమే రైతుల రుణాల మాఫీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయనతో పోటీపడి గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలలోని కాంగ్రెసు ప్రభుత్వాలు కూడా రైతుల రుణాల మాఫీ తదితర వశీకరణ పథకాలకు తలపడుతున్నాయి. ఇన్ని అవసరాలు, ఇరకాటాలూ ఉన్న దృష్ట్యా, నూతన ప్రభుత్వ దృక్పథానికి అనువుగా నిర్ణయాలు తీసుకోవలసి ఉన్న కారణంగా సమగ్ర బడ్జెట్‌ను కొద్ది మాసాల తర్వాత తీరికగా సమర్పించగలమని ప్రస్తుతానికి అనామతు బడ్జెట్‌నే ప్రవేశపెడతామని కేంద్ర ఆర్థిక మంత్రి చెప్పారు. ఇది కూడా వాస్తవిక దృష్టితో కూడిన ప్రకటనే. అయితే తుదకు సమర్పించబోయే సమగ్ర బడ్జెట్‌లో లోటు ఎంత ఉంటుందనేది ఇప్పుడే వేసుకోవలసిన ప్రశ్నకాదు.

కాంగ్రెస్ పట్ల ముస్లిం ప్రజల ఆగ్రహం?

ముస్లింలు 1977లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఓటు చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో కూడా మళ్ళీ వారు అదే విధంగా ఓటు చేసి కాంగ్రెస్ పరాజయానికి తమ వంతువని తాము నెరపేర్చారు. అయితే ఈ రెండు సందర్భాలలోను కాంగ్రెస్‌పై ముస్లింలు ఆగ్రహం వ్యక్తం చేయడానికి దారితీసిన పరిస్థితులు వేరు.

1977లో వారికి కాంగ్రెస్‌పై అయిష్టత కలగడానికి కారణం ఎమర్జన్సీ, టర్క్ మేన్‌గేట్ ఉదంతం, బలవంతపు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు. కాగా, ఇటీవలి ఎన్నికలలో మళ్ళీ వారు కాంగ్రెస్‌పై ఆగ్రహించడానికి దారితీసిన పరిస్థితులు మరింత గమనార్హమైనవి-

దేశంలో మత కలహాలు, ఆ సంబంధమైన ఉద్రిక్తత చెలరేగిన ప్రతిసారీ ముస్లింలలో భద్రతా రాహిత్యభావం పెరిగిపోతున్నది. వీరిలో అభద్రతాభావాన్ని తొలగించడంలో కాంగ్రెస్ విఫలమయింది. పైగా రామజన్మభూమి- బాబరీమసీదు విషయంలో కాంగ్రెస్‌పార్టీ నిర్వహించిన పాత్ర ముస్లింలకు ఆ పార్టీపై మరింత అనుమానాన్ని, ఆగ్రహాన్ని కలిగించింది. శిలాన్యాస ఉత్సవం తరువాత తాము తీయని మోసానికి గురి అవుతున్నామన్న భావన కూడా వారిలో బలంగా వ్యాపించింది.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలిసారి 1977లో ముస్లిం నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు చేయవలసినదిగా ముస్లిం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మళ్ళీ మొన్నటి ఎన్నికలలో కూడా ముస్లింనాయకులు అదే విధమైన పిలుపు ఇచ్చారు. ఎన్నికలకు కొద్దిరోజుల ముందే జామా మసీదు ఇమామ్ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటు చేయవలసినదిగా ముస్లింలను కోరారు. భాజపీయ జనతాపార్టీ పోటీలో వున్నచోట్ల కూడా వామపక్షాలకుగాని, లౌకికవాద అభ్యర్థులకుగాని మాత్రమే ఓటు వేయవలసినదిగా ఆయన చెప్పారు. అలాగే బొంబాయిలో ఉర్దూమాలు ఒక ప్రకటనలో కాంగ్రెస్‌ను ఓడించ వలసినదిగా తమ వర్గానికి చెందిన ముస్లింలకు విజ్ఞప్తి చేశారు.

జామామసీదు ఇమామ్ ఇంకో అడుగు ముందు కువెళ్లి రాష్ట్రీయ స్వయం సేవక్‌సంఘ్ (ఆర్.ఎస్.ఎస్.)పై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయవలసినదిగా కోరారు.

కాంగ్రెస్‌పై ముస్లిం [illegible]లలో వ్యక్తమవుతున్నదేమీ ఇటీవలిదికాదు. స్వాతంత్ర్యం వచ్చినప్పుడే అవధారిలో నేతృత్వానికి [illegible] ప్రాధాన్యతనివ్వాలంటూ [illegible] చేసుకున్న [illegible] పరిణామాలు తొలిదశలోనే స్పష్టంగానే తెలుస్తుంది.

1937లో జరిగిన ఎన్నికలలో ముస్లింలకోసం రిజర్వుచేసిన 58 నియోజక వర్గాలలోను 26 నియోజకవర్గాలలో కాంగ్రెస్ ముస్లింలీగ్‌ను ఓడించింది. అయినాకూడా ముస్లిం ప్రజలలో కాంగ్రెస్ వ్యతిరేకతను రూపుమాపడంలో మనం పూర్తిగా విఫలమయ్యాము అని జవహర్‌లాల్ నెహ్రూ, బాబూ రాజేంద్రప్రసాద్ దగ్గర తన బాధను వ్యక్తం చేశారు.

మొన్నటి ఎన్నికలలో ఉత్తరాది రాష్ట్రాలలో కాంగ్రెస్ పొందిన పరాజయానికి ముస్లింలు ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు చేయడం ఒక ప్రధాన కారణం. కాంగ్రెస్‌పై ముస్లింల ఈ వ్యతిరేకత జనతాదళ్ పార్టీకి బాగా లాభించిందనే చెప్పాలి. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్‌లలో చెలరేగిన మత మార్పిణిపోరాటం, రక్తపాతం వలన ముస్లిం నాయకులకు కాంగ్రెస్‌పై వ్యతిరేకత కలిగింది. శ్రీ షాహబుద్దీన్ వంటి నాయకులు ఈ వ్యతిరేకతకు ఆజ్యం పోయడంలో విజయం సాధించారు.

అయోధ్య వివాదం పరిణామాలను కాంగ్రెస్ అలక్ష్యం చేసినందువల్ల ఆ పార్టీ ముస్లింల విశ్వాసం కోల్పోయిందనేది ఒక అభిప్రాయం కాగా, బి.జె.పి. పట్ల ద్వేషభావం కలగడం ద్వారాను అభద్రతా భావంతోను ముస్లింలు తననే అంటిపెట్టుకు వుంటారన్న ఊహతో కాంగ్రెసు, అక్కడి కాంగ్రెసు ప్రభుత్వాలూ కొత్త ప్రధాని శ్రీ వి.పి. సింగ్‌పై ముస్లింలు చాలా ఆశలు పెట్టుకుని ఉన్నారు. ముస్లింలలో నెలకొనివున్న అభద్రతాభావాన్ని తొలగించే దానికి ఆయన ఆచరణీయమైన పటిష్టమైన చర్యలు తీసుకుని కృషి చేస్తారని వారు ఆశిస్తున్నారు. హోం మంత్రిగా శ్రీ ముఫ్తీ మహ్మద్ సయీద్‌ని నియమించడం ద్వారా శ్రీ సింగ్ ఆ దిశగా సరియైన ముందడుగే వేసారని చెప్పాలి. ఇది సరియైన ముందడుగే అనడానికి కారణం- దేశం స్వాతంత్ర్యం పొందాక కేంద్రప్రభుత్వంలో మొట్ట మొదటిసారిగా ఒక ముస్లిం హోం మంత్రిగా నియమించబడడం మాత్రమేనా? అందువల్ల మాత్రమే కాదు. మత కలహాల మహమ్మారికి బలైపోయిన కుటుంబాలలోని తల్లుల కన్నీటిని తుడిచి కడుపుశోకం ఉపశమింప చేయాలి. వారి బిడ్డలను అక్కున చేర్చుకుని భీతి గుడివిపోయిన ఆ లేలేత గుండెల కితనిబ్బరం చేకూర్చాలి. ఇలాంటి సమయంలో సాహసంతోనే శ్రీ సింగ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ చర్య తన ప్రభుత్వం ప్రధానంగా ఆధారపడ్డ బి.జె.పి.కి ఆగ్రహం కల్పిస్తుందన్న అంశాన్నికూడా ఆయన కాతరుచేయలేదు.

> దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రెండుసార్లు ముస్లింలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటు చేసి ఓడించారు. అయితే ఈ రెండు సందర్భాలలోనూ కాంగ్రెస్‌పట్ల ముస్లింల ఆగ్రహానికి కారణాలు వేరు. దీనిని, కాంగ్రెస్‌పట్ల ముస్లిం ప్రజలలోని సామూహిక వ్యతిరేకతగా పరిగణించనక్కరలేదు అంటున్నారు జగన్మోహన్‌రావ్, కె.

అయితే హోం మంత్రిగా నియమించబడ్డ శ్రీ ముఫ్తీ మహమ్మద్ ముస్లిం ఛాందస సనాతనవాదానికి వ్యతిరేకి. కాగా ముస్లింలలోని ఆ వర్గాలు ఆయన నియామకాన్ని ఎంత వరకు హర్షిస్తారన్నది సందేహం.

ప్రమాణ స్వీకారం చేసి మూణ్నాలయినా గడవకుండానే శ్రీ ముఫ్తీ కుమార్తె డా. రుబియాను అపహరించుకు పోయిన కిడ్నాపర్‌ల తరవున పాకిస్తాన్‌లోని రావల్పిండి నుండి కరడుగట్టిన కాశ్మీర్ ముస్లిం సనాతన వాదుల నాయకుడు అమానుల్లా ఖాన్ జారీ చేస్తున్న ప్రకటనలే ఈ సందేహానికి ఆస్కారమిస్తున్నాయి.

కాశ్మీర్‌లోని దుండగులే కుమారి రుబియా అపహరణ హోం మంత్రిపై అమానుల్లాఖాన్ వంటి వారల ఆగ్రహ ప్రకటనలు మరో విషయాన్ని కూడా స్పష్టం చేస్తున్నాయి. అది కొత్త ప్రభుత్వం చేసిన తొలి అడుగు సమస్య పరిష్కార దిశగా సవ్యంగా వేసిన శక్తివంతమైన అడుగు అని! భారతదేశంలో హిందూ- ముస్లిం సోదర సంబంధాలను సహించలేని శక్తులకు ఈ దిశగా రానున్న పరిణామాలు కంగారు కలిగిస్తున్నాయనే దీని అర్థం!

భాగవత ప్రవచనములు-8

చిత్తశుద్ధీ, లక్ష్యసిద్ధీలేని ఈనాటి దానధర్మాలు

- డాక్టర్ మోపిదేవి కృష్ణస్వామి

గోవృషభాలను సమీపిస్తున్న పరీక్షిత్తుకు మరో దర్శనం కలిగింది. అవి కేవలం అవు, ఆంబోతులు మాత్రమే కావు. భూదేవి ఆ ఆవుగా రూపు కట్టుకుంది. ధర్మదేవత అలా ఎంబోతుగా నిలబడి ఉంది. పరీక్షిత్తుకు మనస్సు నొచ్చుకుంది. ఎటువంటి దృశ్యాన్ని చూడవలసి వచ్చింది? సహించడం కష్టంగా ఉంది. భూమాత కన్నీరు కారుస్తోందా? ధర్మదేవత నిలబడలేని స్థితికి వచ్చాడా? ఎంతటి విపత్తు ఇది అనుకుంటూ ఆర్ద్రమైన హృదయంతో వారిని సమీపిస్తున్నాడు పరీక్షిత్తు.

శ్రీకృష్ణుడు దేహంతో ఉన్నంత కాలం పులకించిపోయింది భూమాత. వైకుంఠాన్ని మించిన స్థితిని అనుభవించింది. ఆనాడు దుష్టులు లేరని కాదు. భూమికి బరువెత్తితే పనులు వారు చేయలేదనికాదు. వాళ్లలా చేస్తున్నారనే కదా, ఆమె తానుగా వెళ్లి దిగి రమ్మని నారాయణుడిని వేడుకున్నది. ఆమె మొర విన్నాడు. ఆయన దిగి వచ్చాడు. పరిపూర్ణ అవతారమూర్తియై దిగివచ్చాడు. ఆమెకేం ఒడలు తెలియలేదు. దుష్టులెంత మంది ఉన్నా ఆమెకేక వ్యధ కలుగలేదు. ఆయన వున్నాడు. ఆయన దిగి వచ్చాడు. నాపైన ఉన్నాడు. నాతోడ ఉన్నాడు. ఇంతకంటే కావలసిన దేమున్నదని ఆమె మురిసిపోయింది.

మనం కూడా మన జీవితాలలో చూస్తూనే ఉంటాం. కష్టాలు ఎంతగా ముంచుకువస్తున్నా, బరువు బాధ్యతలెంతగా పెరిగిపోతున్నా సరసుడూ, సమర్థుడూ, లక్ష్మీయుడూ, మనవాడూ, అయిన వాడొకడు మనతో ఉన్నప్పుడు కష్టాలు మన మనస్సును తాకవు కదా! బరువు బాధ్యతలు మనను కృంగదీయలేవుకదా! అదే స్థితిని అనుభవించింది భూమాత.

ఆయన దిగివచ్చిన మరుక్షణం నుండి ఆ అనుభూతిలో తేలి ఆడింది తప్ప ఆమెకు బరువు సంగతులు గుర్తు లేవు. అన్నింటికీ ఆయనున్నాడు కదా! ఇంక ఆవిడ కవన్నీ ఎందుకు గుర్తుకు వస్తాయి? అతని స్పర్శ తనను సోకుతున్నప్పుడల్లా పులకింపోయిందామె. ఆ స్పర్శకు అలవాటు పడిపోయింది. నిత్య నూతనమైన ఆ స్పర్శ ఆమెకు కాలాన్ని తెలియనీయలేదు. కథలెన్నో నడిచాయ్. దుష్టులెందరో తెగిపడ్డారు. తరాలు మారిపోయాయి. భూభార నిర్వాణ అయిపోయింది. ఎలా దిగివచ్చాడో అలాగే లీలగా తప్పుకున్నాడాయన రంగం మీద నుండి.

భూదేవి తెల్లబోయింది. ఆమె ముఖం పాలిపోయింది. ఆమె ఒడలు వడలిపోయింది. అంతకాలం అనుభవిస్తూ వచ్చిన ఆ స్పర్శకోసం ఆమె తపించిపోతోంది. మళ్లీ ఆమెకు తన బరువు తెలుస్తోంది. తన బాధ్యత తెలియవస్తోంది. ఒక్కవక్క యెడబాటు, మరొక వక్క బరువు బాధ్యతలు, తన పని యుజమానిలేని ఇల్లైంది. పైగా కలియుగమొకటి ప్రారంభమైంది. దుష్టులు నిష్క్రమించారు సరే! మరి ఈ ప్రవేశిస్తున్న కలికి జవాబు చెప్పడమెలా? వాడు ఈ యుగం నాది అంటాడే. నా ప్రభావం పడితీరాలంటాడే. అసలే స్వామి స్పర్శకు దూరమై విలవిలలాడుతున్న తాను ఈ ప్రభావానికి తట్టుకోగలదా? ఆమెకు దుఃఖం ముంచుకొచ్చేస్తోంది. కళ్లనిండా కన్నీళ్లు. కన్నీళ్లు కారుతున్నాయా? లేక కళ్లే నీళ్లుగా కారిపోతున్నాయా? అన్నట్లున్నది ఆమె స్థితి.

అలా కన్నీరు కారుస్తూ నిలబడిన ఆమెకు ఒకే కాలుతో కుంటుతూ సాగలేక సాగుతున్న బసవన్న రూపుడైన ధర్మదేవత గోచరించాడు. ఆమెకు కడుపు తరుక్కుపోయింది. కడుపులో చేయిపెట్టి నట్టైంది. దానితో ఆమె తన స్థితిని మరిచిపోయి ఆ ధర్మదేవుని దీనస్థితిని చూచి ఆక్రోశించసాగింది.

నాలుగు పాదాలతో నడవలసిన ధర్మదేవతకు పట్టవలసిన స్థితేనా ఇది. సత్యం, శుచిత్వం, దయ, దానం అనేవి నాలుగూ ధర్మదేవుని నాలుగు పాదాలు. ఒక్కొక్క యుగంతోపాటు ఒక్కొక్క పాదం విరిగిపోతూ రాగా కలియుగం వచ్చేటప్పటికి నాలుగవ పాదమైన దానం మాత్రం మిగులుతుంది. అది కూడా కుంటిగా.

మిగిలిన ఒక్క కాలు కూడా కుంటికాలైపోవడం ఎంత దారుణం! అందుకే భూదేవి దీనమైన ఆ స్థితిని చూడలేకపోతోంది. కలి ప్రభావం ముదురుతూ ఉన్నకొద్దీ ఈకాలు యొక్క కుంటితనం కూడా పెరుగుతూ ఉంటుంది. అంటే ఆ మిగిలిన దానం కూడా విధానంగా జరగదు.

అర్థించివచ్చిన వారి ఆవశ్యకతను గమనించి ప్రేమతో వారి హితాన్ని కోరి చేసేది దానమవుతుంది. సమాజంలోని ఆవశ్యకతలను గమనించి, త్యాగబుద్ధితో ఆ ఆవశ్యకతలు నెరవేరేందుకుగాను చిత్తశుద్ధితో సమర్పణ చేసేది దానమవుతుంది. కాని కలి ప్రభావం ముదురుతున్న కొద్దీ ఈ సన్నివేశాలు అరుదవుతాయి.

ఇవాళ మన దేశంలో దానాలు రెండు రకాలుగా జరుగుతున్నాయి! విదేశస్తులు చేస్తున్న దానాలు ఒక రకం, స్వదేశస్తులు చేస్తున్న దానాలు ఒక రకం, విదేశస్తులు చేస్తున్న దానాలలో ఎక్కువ శాతం మతం మార్పిడికోసం జరుగుతున్నాయి. మన దేశస్తులకి విద్య, వైద్యరంగాలలో ఎనలేని సేవచేస్తున్న విదేశీ బృందాలు లెక్కకు మిక్కిలిగా ఉన్నాయి. ఈనాడు ఆ దానాల నుండి వారు కోరుతున్నదేమిటి? భారతదేశం బాగుపడాలనా? భారతీయులు అభివృద్ధి చెందాలనా? ఏ మాత్రం కాదు. భారతీయులు తమ మతస్తులు కావాలని, అందుకుగాను ఆ భారతీయుల అవసరాలను గమనించి, వాటిని తీర్చడం ద్వారా మతం మార్చడమనేది సాధిస్తున్నారు. చూశారా, కలి ప్రభావం! భారతీయులూ మనలాంటి మనుష్యులే. వాళ్లకు మన సహకార మవసరం కొంచం సహకారమందిస్తే వాళ్లూ మనలాగ నిలబడిపోతారు కదా! అన్న ప్రేమతో, విశాల హృదయంతో ఆ దానాలు జరిగితే ఎంత బావుంటుంది! వాళ్ల అవసరాలను, మన దానాలద్వారా తీర్చి, మన మతస్తులకు వాళ్లని మార్చేద్దామనుకునేటప్పటికి మరి ఆ దానం మైలపడి పోవడంలేదా? ఆ మతస్తులలో సేవా స్వరూపులుగా పేరు పొందిన వారు కూడా సేవను, మతానికి మీరెందుకు ముడిపెడుతున్నారని అడిగినప్పుడు ఏమంటున్నారో తెలుసునా? మా మతంలోనికి చేరనప్పుడు మేమెందుకు సేవ చేయాలి? అంటున్నారు. మా గమ్యమదేకదా! అంటున్నారు. ఇక ఆ సేవా స్వరూపుల సేవ యొక్క స్వరూపమేమిటో మీరే గమనించండి.

మీకో చిత్రం చెబుతాను. 1977లో టివిసీరియల్‌లో ఉప్పెన వచ్చింది. కొన్ని వేల మంది ప్రాణాలు కోల్పోయారు. నష్టానికి, అస్తి పాస్తుల నష్టానికి అంతులేదు. పోగా మిగిలిన జనం శిథిలాల మధ్యలో నిలబడి ఆక్రందన చేస్తున్నారు. అంతలో ఒక బృందం వచ్చింది. ఆ శవాలు గుట్టల మధ్యలో నుండి ఇంకా పోకుండా మిగిలిన వాళ్లదగ్గరకు. అది కాలవగట్టు. కాలవ పరిస్థితి భీభత్సంగా ఉంది. ఆ బృందంలోని వారంటారు కదా! ఈ ఆక్రందిస్తున్న వాళ్లలో 'ఈ కాలవలోకి రండి చేం చెప్పినట్లు చేయండి. మా మతస్తులై తరించండి. తలొక వందా స్వీకరించండి.' బావుంది కదూ పరిస్థితి. ధర్మదేవుని కుంటికాలు స్థితి ఇది.

ఇక మన వాళ్ల దానాల సంగతి. దేశంలో స్థితిగతులతో పిల్లలో ఎక్కువ మందికి నిమిత్తం లేదు. ఆ దానాన్ని అర్థించేవాళ్ల పాత్రతలోను పిల్లకంతగా నిమిత్తంలేదు. పిల్లకు కావలసిందల్లా పేరు, ప్రతిష్ఠ, పొగడ్త, వాటికోసం పిల్లు కోట్లు గుమ్మరిస్తున్నారు. ఇచ్చిన ప్రతి పైసావు మీదా తమ పేరు ఉండాలని ఉబలాటపడుతూ ఉంటారు. చివరకు ఒక నామరాయి ఇచ్చినా దానిపైన నాపేరు రాయి అంటారు. ఆ పేరు కొంచం పెద్దదయితే ప్రక్కవాడి నామరాయి మీదకుకూడా వెళ్లిపోతూ ఉంటుంది.

ఒకాయన ఒక గుడికి ఫ్యాన్ దానం చేశాడు. ఫ్యాన్ మాత్రం చేయవద్దన్నారు. వేస్తే రెక్కల మీద ఉన్న అతని పేరు కనబడకుండా పోతుందని అతని బాధ.

ఆ గుడి ఎక్కడో తెలియదు. ఎలా ఉంటుందో తెలియదు. సంవత్సరానికి ఒకసారి పోస్టులో ప్రసాదం మాత్రం వస్తూ ఉంటుంది.

ఒకసారి ఒక గుడికి వెళ్లాను. గుడి గోడల నిండా దాతల పేర్లే. నాకనిపించింది. ఆ పేర్ల బదులు కనీసం వాళ్ల ఇష్టమైన శ్లోకాలు ఏ భగవద్గీతలోనివో వ్రాయించుకుంటే బావుంటుంది కదా అని. కాని వాళ్లకు ప్రాణం ఒప్పినట్లులేదు.

విదేశస్తులకు మతం పిచ్చి. మనకు పేరు పిచ్చి. మన పూర్వులు ఎంతెంత దేవాలయాలు కట్టారు. ఎన్నెన్ని నిర్మాణాలు చేశారు. కాని ఎక్కడైనా వాళ్ల పేర్లు ఇలా కనబడుతున్నాయా? మరిప్పుడు పేర్లు తప్ప ఇంకేమీ కనబడని స్థితి వస్తున్నది. పేర్లకొరకు గుడిని మరింత పెంచి కట్టవలసివస్తున్నది.

ఒక చిత్రం చెబుతాను. ఒక చోట ఇళ్లు తగలబడిపోతున్నాయి. ఆర్పేటందుకు పాపం కొందరు ప్రయత్నిస్తున్నారు. తలొకరూ, తలొక బిందె అందిస్తున్నారు వాళ్లకు. ఆ బిందెలతో నీళ్లు తెచ్చి పోస్తున్నారు వాళ్లు. ఇంతలో ఒకాయన అన్నాడు కాదా! నీళ్లు పోసేటప్పుడు ఆ బిందెను కొంచెం ఇటు త్రిప్పి పట్టుకో. అప్పుడు దానిపైన ఉన్న నా పేరు కనబడేటందుకు వీలుకలుగుతుంది కదా అని. పాపం అ[illegible] వాడి ఆత్మ [illegible]

చిత్తశుద్ధి లేదు. లక్ష్యసిద్ధిలేదు. కేవలం పేరు ప్రతిష్ఠలు, పొగడ్తలూ, సన్మానాలు. ఇవి చాలు మనకు. ఒకప్రక్క దేశం అల్లుడికిపోతుంటే కోట్లాది ప్రజలు అటు విద్యకూ, వైద్యానికి నోచుకోలేని స్థితిలో ఆర్తనాదాలు చేస్తూ ఉంటే - అటువైపు మన కనులు మూడలేకపోతున్నాయి.

మన మేమంటుంది తక్కువ ఖర్చు పెడుతున్నామా? తక్కువ దానాలు చేస్తున్నామా? మరి మన దేశస్తులు తమ కనీస అవసరాలకోసం విదేశీయులు అవు ఆశ్రయించవలసిన స్థితి ఎందుకు వస్తోంది? పేరుప్రతిష్ఠల వ్యామోహంలో పడిన మనం ప్రజల కష్టసుఖాలను పట్టించుకోలేక పోతున్నాం. ఆ కష్టసుఖాలకు సమాకరించే సాయితో విదేశస్తులు మన వారిని మనకు కాకుండా చేస్తున్నారు.

రుచిధంగా అటువాళ్లూ, ఇటూ మనమూ కూడా దానాన్ని మైలపరుస్తున్నాం. దానానికి విధానాన్ని లేకుండా చేస్తున్నాం. మనం ఆశించిన స్వార్థ ప్రయోజనాలకోసం దానమనే ప్రక్రియను వాడుకుంటున్నాం. ధర్మదేవత యొక్క కాలును చితకకొడుతున్నాం. మనిషిని మనిషిగా చూడలేకపోతున్నాం, తోటి మనిషిగా ప్రేమ చూపలేకపోతున్నాం. చూశారా! కలి ప్రభావం వల్ల మానవుల మనస్సులు ఎలా మలినమై పోతున్నాయో! అందుకే ఇలాంటి స్థితి రానే, ఎన్నడనగనే భూమాత ధర్మ [illegible]

నిరసనధ్వనులు

డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారు సమాగాన్యోపన్యాసము చేసిన ప్రాంగణంలోనే నిరసనధ్వనులు వినిపించినవని పత్రికలలో వార్త. కారణము తమ నాయకులకు మంత్రి పదవులు లభించనందుకు గాను వారి అనుయాయులు ఈ నిరసన ధ్వనులను చేసిరట.

అందరు మాజీ కేంద్రమంత్రి శ్రీ శివశంకర్‌గారి కుమారుడుండుట బాగుండలేగు. ప్రజాస్వామ్యంలో కేంద్రమంత్రిగా పనిచేసిన శివశంకర్‌గారు కుమారునకు ప్రజాస్వామ్య వ్యవస్థలో ముఖ్యమంత్రి మంత్రులను సెలక్ట్ చేసేడి పద్ధతిని చెప్పియుండవలసినది.

స్థానికసంస్థలకు మూడవవంతు నిధులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 15:: రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు రాష్ట్ర ఆదాయం నుండి మూడవ వంతు నిధులు కేటాయిస్తున్నట్లు ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి గురువారంనాడు ప్రకటించారు.

నగరంలోని తన స్వంత నియోజకవర్గమైన నవత్‌నగర్‌లో మినీ స్పోర్ట్స్ ఆడిటోరియంకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ ఈ సంగతి చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వాదాయంలో మూడవ వంతు స్థానిక సంస్థలకు కేటాయించాలని, తెలుగుదేశం ప్రభుత్వం నగర పాలక సంస్థను కాలు పీకిన కోడిలా తయారుచేసిందని, అధికారాన్ని, ఆదాయాన్ని అందరూపంచుకోవాలే తప్ప, అవి ఒక్కరే అనుభవించాలన్న పద్ధతి అంత మంచిదికాదని, ఆయన (రామారావు) తెలిసో, తెలియకో అవిధంగా ప్రకటించి ఉండాలని వ్యాఖ్యానించారు.

వారం రోజుల సమయంలో నగర పాలక సంస్థ హైదరాబాద్ నగరాన్ని పారిశుధ్యం చేయాలని; అలా చేయగల్గితే తమ నుండి ఏ విధమైన సహాయం కావాలన్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామని, కాని వారం రోజుల లోపు ఆ పని పూర్తి కావాలని ఆయన అన్నారు.

మునిసిపల్ కార్పొరేషన్/నిధుల విషయంలో గత ప్రభుత్వం పాలనలో ఎన్నో బకాయిల్లో ఉన్నాయని వాటిపై త్వరలో తామొక శ్వేతపత్రం విడుదల చేయనున్నామని శ్రీ చెన్నారెడ్డి ప్రకటించారు. కాంగ్రెస్ (ఐ) మజ్లిస్ పార్టీలు రెండు సంఘటితంగా నగరాన్ని అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు.

నవత్‌నగర్‌లో వాటర్‌టాంక్ నిర్మాణంకోసం తయారుచేసిన స్థంభాలు తమ గమనానికి అభ్యంతరంగా ఉన్నాయని హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ అధికార వర్గాల అభ్యంతరం కారణంగా ఆగనపోయిన కట్టడాన్ని వృధా చేయకుండా ఒక మినీ స్పోర్ట్స్ ఆడిటోరియం నిర్మించాలని తలపెట్టడం ముదావహమని ఈ కాలంలో క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉన్నదని ఈ విషయంలో తమ ప్రభుత్వం గౌరవ తీసుకుని క్రీడల అభివృద్ధికి పాటుపడుతుందని ఆయన వాగ్దానం చేసారు.

ప్రజల కోరికమేరకు నవత్‌నగర్‌లో స్విమ్మింగ్‌పూల్ నిర్మాణం జరిగేటట్లు మాస్తానునికూడా ఆయన తెలిపారు.

హైదరాబాద్‌నగర పాలక సంస్థ ఆరు లక్షల రూపాయలు ఇవ్వడానికి సిద్ధంగాఉందని, ప్రభుత్వంనుండి మరో పది లక్షల రూపాయలు ఇవ్వగలిగితే స్విమ్మింగ్ పూల్ నిర్మాణం జరుగుతుందని ఈ విషయమై ఈ నెల 20వ తేదీన జరిగే క్రీడాసంబంధమైన ఒక సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి తెలిపారు.

ముందుగా నగర మేయర్ శ్రీ జుల్కీకర్ అలీ మాట్లాడుతూ నగరంలో క్రీడాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామని, అలాగే డాక్టర్ చెన్నారెడ్డి నియోజకవర్గం నవత్‌నగర్‌లో క్రీడాభివృద్ధికి కావలసిన సహాయం చేయగలమని అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం పోవడంతో ఏడేళ్ళ శని వదిలినట్టయిందని ఆయన వ్యాఖ్యానించారు.

అనంతరం యువజన, క్రీడలశాఖ మంత్రి శ్రీ వి. హనుమంతరావు మాట్లాడుతూ డాక్టర్ చెన్నారెడ్డి ఇతర రంగాలకెంత ప్రాధాన్యత ఇస్తారో క్రీడలకుకూడా అంతే ప్రాధాన్యత ఇస్తారని అన్నారు.

నిరుద్యోగులకు శిక్షణ

ప్రభుత్వ ఉద్యోగాలు అందరికీ ఇవ్వలేము కాబట్టి, ఏటాదిలోపల 25 కోట్ల రూపాయలను సెట్విన్ సంస్థకు కేటాయించి నిరుద్యోగులకు శిక్షణ ఇవ్వాలని అనుకుంటున్నామని ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి ప్రకటించారు.

నగరంలోని తన సొంత నియోజకవర్గమైన నవత్‌నగర్‌లోని బస్ స్టాండ్‌లో కార్యకర్తలు ఏర్పాటుచేసిన సన్మానసభలో శ్రీ చెన్నారెడ్డి మాట్లాడారు.

తెలుగుదేశం ప్రభుత్వంలో యువతకు అన్యాయం జరిగిందని, నిరుద్యోగులు 20 లక్షల నుంచి 32 లక్షలకు పెరిగారని ఆయన అన్నారు.

ఉస్మానియా జూనియర్ ఛాంబర్

హైదరాబాద్, డిసెంబరు 15: స్వాతంత్రసంస్థ ఉస్మానియా జూనియర్ ఛాంబర్ వ్యక్తిత్వికాసం, అభివృద్ధికోసం కృషి చేస్తున్నది. నవంబరులో యీ విషయమై శిక్షణకార్యక్రమం నిర్వహించారు. సుహృద్భావిభాగం అధ్వర్యాన 'పిల్లల సంరక్షణ కేంద్రం' ప్రారంభించాడానికి చేయూతనిచ్చారు.

అల్లిగ్, బ్యుటీషియన్, వంటపోటీలు, గృహాలంకరణలు యితర ఉపాధికల్పన కార్యక్రమాలు. 400 మందికి యీ అంశాలపై బోధించారు.

కేసీస్ సభ్యులు కానివారు చిన్నపరిశ్రమలు స్థాపించడం, స్టాక్‌బ్రోకింగ్ వృత్తి, నర్సరీ, ఫలపుష్పవనాల అభివృద్ధి గురించి శిక్షణపొందారు. ఇంకా కంపెనీ సెక్రటరీ, మర్చంట్ బాంకింగ్‌లు గురించి ప్రచారం జరిగింది.

ఏడురోజులపాటు వక్తృత్వశిక్షణ కోర్సు నిర్వహించారు. సెంట్రల్ బాంక్ ఆఫ్ ఇండియా, గొల్కొండ శాంతిసంఘం సహకారంతో ఉచిత వైద్యసలహా శిబిరాలు నిర్వహించారు. 600 కుటుంబాలు వీటి ద్వారా ప్రయోజనం పొందారు. డా. శ్రీమతి పి.పద్మ, అధ్వర్యంలో 8 మంది డాక్టర్లు యీ శిబిరాలలో తమ సేవలందించారు.

భారతఆర్థిక శాస్త్రవేత్తకు ఫియట్ సంస్థఅవార్డు

రోమ్, డిసెంబరు 15: హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్ర ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న అమర్త్యాకుమార్‌సేన్‌కు 'సెనేటర్ గియోవన్ని అగ్నెల్లీ' అంతర్జాతీయ బహుమతిని ఇస్తున్నట్టు ఫియట్ ఆటోమొబైల్ సంస్థ బుధవారంనాడు ప్రకటించింది.

నైతిక విలువలకిచ్చే ఈ అవార్డును అందుకుంటున్న 56 ఏళ్ళ ప్రొఫెసర్ సేన్ భారతదేశానికి చెందినవారు. నీతి, విలువలను అధునిక సమాజంలోని ప్రజలు బాగా అకళింపు చేసుకునేందుకు అర్థిక శాస్త్రవేత్తగా, తాత్వికవేత్తగా ఆయన సల్పిన కృషికి ఈ అవార్డును ఇస్తున్నట్టు ఫియట్ తెలిపింది.

లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లోను, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలోను బోధించిన ప్రొఫెసర్ సేన్ అర్థికాభివృద్ధి శాస్త్రంలో నిపుణుడు. ఫియట్ సంస్థ ప్రధాన కార్యాలయమున్న టూరిన్‌లో వచ్చే మార్చిలో జరిగే ఉత్సవంలో ప్రొఫెసర్ సేన్ 2 లక్షల డాలర్ల అవార్డును అందుకుంటారు.

అర్జున్‌సింగ్ పదవీస్వీకారం

న్యూఢిల్లీ, డిసెంబరు 15: పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా రిటైర్డ్ వర్సిటీ ఫిఫ్ మార్షల్ అర్జున్‌సింగ్ గురువారం పదవీస్వీకారం ప్రమాణం చేశారు. ఉద్యోగ నివాస్‌లో జరిగిన ఒక ఉత్సవంలో చర్యల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి హాయ్‌యస్. పైసే పదవీప్రమాణం ఎన్నికయ్యారు.

దేశశాంతికుముందు పనిచేసిన శ్రీ రమేష్ నరహండాలీని అండమాన్ నికోబార్‌దీవుల్లోనికి బదిలీ చేయడంతో ఆ స్థానంలో తృణ్జన్‌సింగ్ నియామకం జరిగింది.

దళిత ఈవ్స్ ఆఫ్ ఇండియా

నాగపూర్, డిసెంబరు 15: వళ్ళస్వయంకృషితో పైకెదిగి గుర్తింపుపొందిన మహిళల వివరాలు పొందుపరుస్తూ ప్రభారతీయ మహిళల డైరెక్టరీ" ప్రచురిస్తున్నట్టు 'న్యూసెస్ మాన్సూన్ టైమ్' ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వాయించింది. ఈ గత సెక్రటరీపేరు "ఈవ్స్ ఆఫ్ ఇండియా". దళితస్త్రీలను ప్రత్యేక కేంద్రం వుతంత్రులుగా కూడా యీ సంస్థ నిర్వహిస్తుంది. యీ డైరెక్టరీ ద్వారా శ్రీ సౌమ్య యీ ఆశ్రయకేంద్రానికి రెడ్డి సహకారం అందుతుంది. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర బి.అరుంతి ఎస్. సుధ యీ వివరాలు

కర్నూలు రైల్వేస్టేషన్ సమీపంలో నిర్మించిన బాబూజగ్‌జీవన్‌రామ్‌నగర్ కాలనీని స్థానిక ఎం.ఎల్.ఎ శ్రీ రాంభూపాల్‌చౌదరి ప్రారంభించిన దృశ్యం

మండేలాతో డీక్లార్క్ చర్చలు

జోహన్స్‌బర్గ్, డిసెంబరు 15: నల్లవాళ్లు, నల్లవాళ్ల నాయకుల మధ్య రాజకీయ చర్చలకు అవకాశాలున్నాయా అనే విషయాన్ని గురించి చర్చించేందుకు నల్లజాతి వారి నాయకుడు శ్రీ నెల్సన్ మండేలా బుధవారం దక్షిణాఫ్రికా అధ్యక్షుడు శ్రీ డీక్లార్క్‌ను కలుసుకున్నారు.

శ్రీ మండేలాను కొద్ది వారాలలో జైలు నుండి విడుదల చేస్తారని భావించబడుతోంది.

ఈఏడాది శ్రీ మండేలా దక్షిణాఫ్రికా అధ్యక్షుని కలుసుకోవడం యిది రెండవసారి. మొదటి సారిగా జూలై 5న ఆయన కేప్ టవున్‌లో అప్పటి అధ్యక్షుడు శ్రీ బోథాను కలుసుకున్నారు.

నిన్నటి సమావేశాన్ని శ్రీ మండేలాయే కోరారని, శ్రీ డీక్లార్క్ ఈ అవకాశాన్ని స్వాగతించారని న్యాయశాఖ ఒక ప్రకటనలో వివరించింది.

ప్రజాస్వామ్యపోరాటాలతో దద్దరిల్లిన ప్రపంచం

న్యూయార్క్, డిసెంబరు 15: : 1989లో వినిపించిన ప్రజాస్వామ్య ప్రళయ గర్జనలతో యావత్ ప్రపంచం దద్దరిల్లింది. అధికార పీఠాలను కుదిపివేసిన ప్రజాస్వామ్యం పాలికేకల ప్రతిధ్వంనల ప్రకంపనాలు ఇంకా కుదుటపడలేదు.

బీజింగ్ వీధులలో సాగిన ఉద్యమం హోరును తుపాకులతో తాత్కాలికంగా అణిచివేయగలిగినప్పటికి తూర్పు యూరప్‌లో మాత్రం ప్రజాస్వామ్య గర్జనలు ఇంకా ప్రతిస్పందిస్తూనే వున్నాయి. ఉప్పెనవలె పెల్లుబికిన ప్రజాస్వామ్య ఉద్యమ కెరటాల తాకిడికి బెర్లిన్ గోడ బీటలు వారింది. తూర్పు, పశ్చిమ దేశాల సంబంధాలు పెనుమార్పులకు గురయ్యాయి.

ఇతరత్రా నాటకీయమైన పరిణామాలను 1989 సంవత్సరం ఆవిష్కరించిందని చెప్పవచ్చును.

నమిబియాలో యుద్ధం ముగుస్తున్నది. అంగోలా, నికరాగ్వాలలో కూడా యుద్ధం చివరి దశకు చేరుకున్నది. కంబోడియా నుండి వియత్నాం సైన్యాలు ఉపసంహరించుకున్నాయి. ఆఫ్ఘనిస్తాన్ నుండి సోవియట్ సైన్యాల ఉపసంహరణ పూర్తయింది.

1989లోనే ఇరాన్ మత నాయకుడు అయతుల్లా రుహోల్లా ఖోమేనీ నివంగతులయ్యారు. ఈ సంవత్సరంలో "దీశాబానిక్ వెర్సెస్" రచయిత సాల్మన్ రష్దీని చంపి వేయాలని ఇరాన్ మత నాయకుడు పిలుపిచ్చారు.

పదవీచ్యుతుడైన పిలిప్పైన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్, జపాన్ చక్రవర్తి హిరోహిటో కూడ ఈ ఏడాదిలోనే కన్నుమూశారు. అలాగే ఛారంగంలో నిష్ణాతులైన వ్లాడిమిర్ హోరోవిట్జ్, లారెన్స్ అలీవర్, బాసిల్లి బాల్‌లు చనిపోయారు.

కాగా అంతర్జాతీయ పరిశోధనలకు సంబంధించి హోయేజర్-2 భూమికి అద్భుతమైన చిత్రాలను పంపించింది. అదే సమయంలో పర్యావరణంకు ఎదురైన ముప్పు గురించి కొత్త హెచ్చరికలు చేయబడుతున్నాయి.

అత్యంత నాటకీయమైన పరిణామాలు కమ్యూనిస్టు దేశాలలోనే సంభవించాయి. కమ్యూనిస్టు నాయకత్వానికి పోలెండ్ భరత వాక్యం పలికింది. హంగరీలో ఎవరు వూహించని రీతిలో సంస్కరణలు మొదలయ్యాయి. మార్పు జరగాలనే ఆకాంక్షవల్ల తూర్పు జర్మనీ, జకోస్లోవేకియాలలో కమ్యూనిస్టు నాయకులు ఇంటి ముఖం పట్టవలసి వచ్చింది. బల్గేరియాలో సహితం పార్టి వ్యవస్థలో మార్పులు తప్పలేదు.

అధ్యక్షులు మిఖాయిల్ గోర్బచేవ్ కొత్త ఆలోచనలతో సోవియట్ యూనియన్‌లో చరిత్రాత్మకమైన ఎన్నికలు జరిగాయి. అంతేగాక తూర్పు యూరప్‌లో జరుగుతున్న మార్పులకు మౌనంగా సోవియట్ యూనియన్ ఆమోదాన్ని తెలియచేసింది. సోవియట్ యూనియన్‌లో సహితం స్వేచ్ఛ కోరకు బ్యాలెట్ పద్ధతిలో ఉద్యమం మొదలయింది.

"రాష్ట్రాలను, దేశాలను, రాజ్యాలను, ఖండాలను చేరువకు తీసుకువచ్చే ఉద్యమం సాగుతున్నది." అని మిఖాయిల్ గోర్బచేవ్ ప్రస్తుత పరిణామాలను అభివర్ణించారు. "ప్రచ్ఛన్నయుద్ధ శకానికి స్వస్తి చెప్పి కొత్త శకంలో ప్రపంచం ప్రవేశిస్తున్నది." అని కూడ ఆయన అన్నారు.

1989 సంవత్సరం ఒక విధంగా దుస్సంఘటనలతోనే ప్రారంభమయింది. స్కాట్‌లాండ్ పైగా ప్రయాణం చేస్తున్న విమానం అనూహ్యమైన రీతిలో కూలిపోయింది. ఈ విమానం కూలిపోవటానికి దారితీసిన బాంబు ప్రేలుడుకు కారకులెవరో తెలియదని అధికారయుతంగా అమెరికా చెప్పినప్పటికి ఇజ్రాయిల్ ప్రచ్ఛన్న వాస్తాన్ని కాదనలేక పోతున్నది. అలాగే ఫ్రాన్స్‌కు చెందిన మరో విమానం నైజర్ ఎడారులో కూలిపోయింది.

లెబనాన్‌లో ముస్లింలు, క్రిస్టియన్‌ల మధ్య ఆరు నెలలపాటు భీకరపోరాటం జరిగిన తర్వాత కొత్త అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. అయితే ఆ అధ్యక్షుడు బాంబు దాడిలో చనిపోయాడు. అతని స్థానంలో కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు అన్వేషణ ఇంకా కొనసాగుతూనే వున్నది.

శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకునే ప్రయత్నంలో భాగంగా మొదటిసారిగా పాలస్తీనా విముక్తి సంఘటనతో అమెరికా చర్చలు ఈ సంవత్సరంలోనే మొదలయ్యాయి.

జార్జి బుష్ నాయకత్వానగల అమెరికా ప్రభుత్వం వికరాగ్వాలో తిరుగుబాటుదార్లకు మద్దతును నడిపించనేసింది. అయితే పనామాలో మామ్యుల్ నొరీగాకు వ్యతిరేకంగా తిరుగుబాటుకు ప్రోత్సాహిన్నిస్తున్నది.

రాజకీయమైన అవినీతి కుంభకోణాల ఫలితంగా జపాన్‌లో ఇద్దరు ప్రధానమంత్రులు తమ పదవుల నుండి వైదొలగక తప్పలేదు.

దక్షిణాఫ్రికాలో జాతి వివక్షతకు వ్యతిరేకంగా ఉద్యమం తీవ్ర రూపం ధరించింది. పెద్ద యెత్తున ప్రదర్శనలు జరిగాయి.

పారాగ్వేలో తిరుగుబాటు జరిగి నియంత అల్ఫ్రెడో స్ట్రోస్నర్ పదవీచ్యుతుడయ్యాడు. ఆ దేశంతోబాటు మరికొన్ని లాటిన్ అమెరికా దేశాలలో ఈ ఏడాదే స్వేచ్ఛయుతమైన ఎన్నికలు జరిగాయి. పిలిప్పైన్స్‌లో మరో సైనిక తిరుగుబాటును అధ్యక్షురాలు కొరజాన్ అక్వినో ధైర్యవంతంగా తిప్పికొట్టగలిగారు.

ఘటన భరితం 1989

వించాయి. కమ్యూనిస్టు నాయకత్వానికి పోలెండ్ భరత వాక్యం పలికింది. హంగరీలో ఎవరు వూహించని రీతిలో సంస్కరణలు మొదలయ్యాయి. మార్పు జరగాలనే ఆకాంక్షవల్ల తూర్పు జర్మనీ, జకోస్లోవేకియాలలో కమ్యూనిస్టు నాయకులు ఇంటి ముఖం పట్టవలసి వచ్చింది. బల్గేరియాలో సహితం పార్టి వ్యవస్థలో మార్పులు తప్పలేదు.

అధ్యక్షులు మిఖాయిల్ గోర్బచేవ్ కొత్త ఆలోచనలతో సోవియట్ యూనియన్‌లో చరిత్రాత్మకమైన ఎన్నికలు జరిగాయి. అంతేగాక తూర్పు యూరప్‌లో జరుగుతున్న మార్పులకు మౌనంగా సోవియట్ యూనియన్ ఆమోదాన్ని తెలియచేసింది. సోవియట్ యూనియన్‌లో సహితం స్వేచ్ఛ కోరకు బ్యాలెట్ పద్ధతిలో ఉద్యమం మొదలయింది.

"రాష్ట్రాలను, దేశాలను, రాజ్యాలను, ఖండాలను చేరువకు తీసుకువచ్చే ఉద్యమం సాగుతున్నది." అని మిఖాయిల్ గోర్బచేవ్ ప్రస్తుత పరిణామాలను అభివర్ణించారు. "ప్రచ్ఛన్నయుద్ధ శకానికి స్వస్తి చెప్పి కొత్త శకంలో ప్రపంచం ప్రవేశిస్తున్నది." అని కూడ ఆయన అన్నారు.

1989 సంవత్సరం ఒక విధంగా దుస్సంఘటనలతోనే ప్రారంభమయింది. స్కాట్‌లాండ్ పైగా ప్రయాణం చేస్తున్న విమానం అనూహ్యమైన రీతిలో కూలిపోయింది. ఈ విమానం కూలిపోవటానికి దారితీసిన బాంబు ప్రేలుడుకు కారకులెవరో తెలియదని అధికారయుతంగా అమెరికా చెప్పినప్పటికి ఇజ్రాయిల్ ప్రచ్ఛన్న వాస్తాన్ని కాదనలేక పోతున్నది. అలాగే ఫ్రాన్స్‌కు చెందిన మరో విమానం నైజర్ ఎడారులో కూలిపోయింది.

లెబనాన్‌లో ముస్లింలు, క్రిస్టియన్‌ల మధ్య ఆరు నెలలపాటు భీకరపోరాటం జరిగిన తర్వాత కొత్త అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. అయితే ఆ అధ్యక్షుడు బాంబు దాడిలో చనిపోయాడు. అతని స్థానంలో కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు అన్వేషణ ఇంకా కొనసాగుతూనే వున్నది.

శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకునే ప్రయత్నంలో భాగంగా మొదటిసారిగా పాలస్తీనా విముక్తి సంఘటనతో అమెరికా చర్చలు ఈ సంవత్సరంలోనే మొదలయ్యాయి.

జార్జి బుష్ నాయకత్వానగల అమెరికా ప్రభుత్వం వికరాగ్వాలో తిరుగుబాటుదార్లకు మద్దతును నడిపించనేసింది. అయితే పనామాలో మామ్యుల్ నొరీగాకు వ్యతిరేకంగా తిరుగుబాటుకు ప్రోత్సాహిన్నిస్తున్నది.

రాజకీయమైన అవినీతి కుంభకోణాల ఫలితంగా జపాన్‌లో ఇద్దరు ప్రధానమంత్రులు తమ పదవుల నుండి వైదొలగక తప్పలేదు.

దక్షిణాఫ్రికాలో జాతి వివక్షతకు వ్యతిరేకంగా ఉద్యమం తీవ్ర రూపం ధరించింది. పెద్ద యెత్తున ప్రదర్శనలు జరిగాయి.

పారాగ్వేలో తిరుగుబాటు జరిగి నియంత అల్ఫ్రెడో స్ట్రోస్నర్ పదవీచ్యుతుడయ్యాడు. ఆ దేశంతోబాటు మరికొన్ని లాటిన్ అమెరికా దేశాలలో ఈ ఏడాదే స్వేచ్ఛయుతమైన ఎన్నికలు జరిగాయి. పిలిప్పైన్స్‌లో మరో సైనిక తిరుగుబాటును అధ్యక్షురాలు కొరజాన్ అక్వినో ధైర్యవంతంగా తిప్పికొట్టగలిగారు.

బడాయిగడ్డఘటనపై హైకోర్టుజడ్జి విచారణ జరపాలి

(ఆంధ్ర పత్రికప్రతినిధి)

హైద్రాబాద్,డిసెంబరు 15: బడాయిగడ్డ తాండా గిరిజన మహిళలపై కాంగ్రెస్(ఐ)పార్టికి చెందిన కొందరు దాడిచేసి,అత్యాచారాలకు పాల్పడటాన్ని సిపిఐ(ఎంయల్) శాసన సభ్యుడు శ్రీ గుమ్మడి నర్సయ్య ఒక పత్రికాప్రకటనలో తీవ్రంగా ఖండించారు.

రాష్ట్ర యువజన-క్రీడలశాఖ మంత్రి శ్రీ వి.హన్మంతరావు గిరిజనులనుద్దేశించి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు, ఈవ్యాఖ్యలు కాంగ్రెస్ వారి సంస్కృతికి నిదర్శనాలని ఆయన పేర్కొన్నారు.

ప్రతిపక్షాలు ఈ సంఘటనపై న్యాయ విచారణకై డిమాండ్‌చేస్తూ వత్తిడులు రావటంతో తప్పని పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ ఒక ఉన్నతస్థాయి సంఘాన్ని ఏర్పాటుచేసిందని ఆయన అన్నారు. ఈసంఘటనకు బాధ్యులు కాంగ్రెస్‌వారే అయితే మరి ఈ సంఘటనవిచారణలో ఎలా న్యాయం జరుగుతుందోనని ఆయన అన్నారు

గతంలో ఇలాంటి సంఘటనలకు బాధ్యులైనవారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో అందరికీ తెలిసిందేనని, ఈ సంఘం నమర్పించే నివేదికపై కూడా అలాంటి చర్యలే తీసుకుంటారని శ్రీ నర్సయ్య పేర్కొన్నారు.

ప్రస్తుతం నియమించిన ఈ సంఘాన్ని రద్దుచేసి హైకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరపించాలని శ్రీ నర్సయ్య డిమాండ్ చేశారు.

ప్రజాపంథా డిమాండ్

నల్గొండజిల్లా బడాయిగడ్డ తాండా గిరిజనులపై జరిగిన అత్యాచారాలపై వెంటనే న్యాయవిచారణ జరిపించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మా.లె) ప్రజాపంథా విడుదలచేసిన ఒక పత్రికా ప్రకటనలో డిమాండ్ చేసింది.

దేశసమైక్యతకు పాటుపడేది బి.జె.పి

కర్నూలు, డిసెంబర్ 15: భారతదేశంపట్ల, దేశాలలో జరుగుతున్న కార్యకలాపాలపట్ల, పాకిస్తాన్ తదితర ముస్లిం దేశాలు విమర్శనాత్మకంగా ప్రవర్తించడం విచారకరమని, ఈసారి పార్లమెంట్‌లో భారతీయ జనతాపార్టీ ఎక్కువ స్థానాలు గెలుచుకుని ప్రముఖ స్థానం వహించిందని, దేశసమైక్యతా భావంతో ఉండే ఈ పార్టీ పట్ల ప్రజలకు ఎనలేని విశ్వాసం ఉందని, భర్నూలు పట్టణ భారతీయ జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ వి.నాగాంజనేయులు అన్నారు. ఉపప్రధాని శ్రీ దేవీలాల్ ఇంటికి ఒకరికి చొప్పున ఉద్యోగాలు కల్పించడంలో కృషిచేస్తామన్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, మరో 10 ఏళ్లవరకు రిజర్వేషన్‌లు అమలుపట్ల కేంద్ర ప్రభుత్వం సుముఖతగా ఉండడం ఆనందమైన విషయమని, ప్రజాసేవలో ప్రజలను ఐకమత్యంగా నడిపించడానికి భారతీయ జనతాపార్టీ ఎంతైనా కృషిచేస్తుందని ఆయన అన్నారు.

కర్నూలులోఅయ్యప్ప పూజలు

కర్నూలు, డిసెంబర్ 15: ప్రతిసంవత్సరం అయ్యప్పస్వామి పూజలు జరుపుతున్న విధంగానే కర్నూలులో ఈనెల 30వ తేదీన అయ్యప్ప పూజాకార్యక్రమాలు, భజనలు జరుపుతున్నట్లు, ఈ పూజాలకు కేరళనుండి వచ్చిన భక్త బృందం మాదా పాల్గొని పూజలు ఘనంగా జరుపుతారని, ఈ ప్రజా కార్యక్రమాలు కర్నూలు మునిసిపల్ పాఠశాల ప్రాంగణంలో జరుపుతున్నట్లు భక్తులెల్లరు పాల్గొనాలని కర్నూలు అయ్యప్ప భక్త సమాజం నిర్వాహకులు తెలియజేశారు.

ఆంధ్రపత్రిక పంచాంగం క్యాలెండర్

1990 కొత్త సంవత్సరం

తిథి, వార నక్షత్రాలు, పండుగలు

మొదలైన వివరాలతో

పంచవర్ణ చిత్రాలతో

అందంగా, ఆకర్షణీయంగా

త్వరలో వెలువడుతోంది.

విడిప్రతి వెల: రు.4-50పై.

ఆంధ్రపత్రిక పంచాంగం క్యాలెండర్ కావలసిన పాఠకులు ఆయా పట్టణాలలోని మా ఏజంట్లను సంప్రదించండి. లేదా ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి.

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రపత్రిక
గాంధీనగరం, విజయవాడ-520 003.
దోమలగూడా, హైదరాబాద్-500 029.

UPSC

ANNOUNCEMENT

CIVIL SERVICES EXAMINATION, 1990

It is notified for information of all concerned that the Civil Services Examination, 1990 will be notified by the Union Public Service Commission in the Employment News/Rozgar Samachar and leading daily newspapers in their Saturday issues sometimes towards the end of December. 1989/beginning of January, 1990 The candidates are advised to be on the look out for the above notification for complete details about the examination.

davp 560 (49) 89

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ

శ్రీ గంధం వేలమునోటీసు

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా చిత్తూరు ప్రభుత్వం అమ్మకపు డిపోలో ఈ క్రింది కనపరిచిన వివరములుగల శుద్ధిచేయబడిన శ్రీ గందం కొయ్యలు తేదీ:12-1-1990 ఉదయం 10-00 గంటలకు చిత్తూరు జిల్లా పశ్చిమ అటవీశాఖాధికారిచేగాని లేదా వారిచే నియమితులైన వారిచేగాని బహిరంగముగా వేలము వేయబడును. పూర్తి వివరములు తెలుసుకొనగోరువారు చిత్తూరు పశ్చిమ అటవీశాఖాధికారివద్దనుండి తెలుసుకొనవచ్చును.

శ్రీ గంధపు కొయ్యలు వివరములు

		ఎ-కేజి-గ్రాం
శుద్ధిచేసిన శ్రీ గంధము	-	15-894-030
వల్లకొయ్యలు	-	05-372-495

సం/- పి. శివాజి
డివిజినల్ అటవీశాఖాధికారి
పడమర విభాగం, చిత్తూరు.

తెలుగుసమాచారంRo.No. 1031/AD1/C2/89

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వ్యాధినిరోధక ఔషధ సంస్థ, ప్రజారోగ్య ప్రయోగశాలలు మరియు ఆహార (ఆరోగ్య) పరిపాలనా సంస్థ, నారాయణగూడ, హైదరాబాద్.

Rc No. 13936/sp1/89

ఈ క్రింద తెలుపబడిన లేబరేటరీ సామగ్రికొరకు సీలువేసిన టెండర్లు ఆహ్వానించబడుచున్నవి.

I.	ఒక్క ఆటో క్లేవు, హైస్పీడ్: స్టీమ్ స్టెరిలైజర్, డబుల్ డిస్టిలేషన్ ప్లాంటు, స్టెయిన్‌లెస్ స్టీల్ ప్లాంట్సు, స్టెయిన్‌లెస్ స్టీల్ ప్రెజర్ వెసల్స్ యింక యితర లేబరేటరీ సామగ్రి.		
II.	అంచనా ధర	:	రు 8,00,000
III.	భయాన ధరావతు	:	రు 2000/(రెండువేల రూపాయలు)
IV.	టెండరు కాలపరిమితి	:	టెండరు కొటేషన్స్ 6 నెలలువరకు అమలులో వుండును.
V.	పరికరాలు సరఫరా చేయుటకు: కాలపరిమితి		అర్హరు పొందిన ఒకనెలలోపు
VI.	టెండరుఫారము ఖరీదు	:	15.70 పైసలు (అమ్మకపు పన్నుతో సహా)
VII.	టెండరుఫారము పొందుటకు చివరి తేదీ		21-12-89
VIII.	టెండరుఫారము సమర్పించుటకు: చివరి తేదీ		22-12-89
IX.	టెండరుఫారము పొందుటకు సమయము		ఉ. 10-30 నుండి సాయంత్రం 5-00 గంటలవరకు. అన్ని ఆఫీసు పనివేళలయందు.
X.	టెండర్లు తెరుచు తేది	:	23-12-89 గం. 2-30.

సంచాలకుల తరపున
చందు శివరామకృష్ణారావు

dI/c2/89

అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ
హైదరాబాద్

నోటీసు

ఇఎన్‌జిజి/4/88-89 తేది:12-12-89

ఈ దిగువనియబడిన కొలతలప్రకారం ఎ.సి. షీట్స్ సరఫరాకొరకు రిజిష్టర్డ్ సంస్థలనుండి సీలువేసిన కొటేషన్లు అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ, హైదరాబాద్‌వారిచే కోరబడుచున్నవి.

1)ఎ.సి.షీట్స్ 6 ఎం.ఎం.(3.00 ఎమ్. x 1.05 ఎమ్)
2)ఎ.సి. షీట్స్ 6 ఎం.ఎం. (2.75 ఎమ్ x 1.05 ఎమ్)
3)ఎ.సి. రెడ్జ్(ఎన్‌కె 10) 1.05 ఎమ్‌సైజ్
4)ఎ.సి. షీట్స్ 6 ఎం.ఎం. (250 ఎమ్ x 1.05 ఎమ్)

పై అయిటంలకు సీలు ఒకటికి రేటు తెల్పవలెను.

సీలువేసిన కొటేషన్లు అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ కార్యాలయం, హైదరాబాద్‌నకు 29-12-1989నాడు సా.5.00 గం. ముందుగా చేరవలెను. కొటేషన్లు అందుకొన్న తేదినుండి మూడు నెలలు కాలం అఫరు చెల్లుబాటులో వుండవలెను.

(సం) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ,
హైదరాబాద్.

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పోవడంవల్ల ఈ ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం పతనమై, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కొత్త ప్రభుత్వానికి నేను చేసే సూచన ఏమిటంటే గ్రామాధికార వ్యవస్థ ప్రవేశపెట్టవలసిందిగా కోరుచున్నాను. ముఖ్యంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో డ్రయిన

వ్యవసాయపరపతి సులభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 15: వ్యవసాయ పరపతి విధానాన్ని సులభతరం చేయాలని, రాజ్యసభ సభ్యుడు, తెలుగుదేశం నాయకుడు డా. యలమంచిలి శివాజీ పేర్కొన్నారు.

గురువారం పత్రికల వారితో మాట్లాడుతూ, వ్యవసాయానికి తగినంత పెట్టబడి లభించక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని, జాతీయ బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులు ఇచ్చే అడ్వాన్సుల్లో 15 శాతం కూడా వ్యవసాయ రంగానికి రావడంలేదని ఆయన అన్నారు.

మరో పదేళ్లలో బ్యాంక్ డిపాజిట్లు 7 లక్షల కోట్లకు చేరుతాయని, అందులో ప్రస్తుత సూత్రం ప్రకారం 4.20 లక్షల కోట్లు అడ్వాన్సు చేయాల్సి వుండగా, కనీసం లక్ష కోట్లయినా వ్యవసాయ రంగానికి దక్కాల్సి వుంటుందని, ఆ మేరకు రుణసదుపాయం కల్పించాలంటే ఇప్పుడున్న విధానాలు సరిపోవని ఆయన అన్నారు.

72 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి వుండగా, 50 శాతం అడ్వాన్సుపైన ఈ రంగానికి రావడం న్యాయమని ఆయన అన్నారు.

ఇప్పుడున్న విధానం ప్రకారం పరపతి పొందేందుకు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తున్నదని, డబ్బు, కాలం వృధా అవుతున్నాయని, అదేగాక అవసరాలకు వాడుకొనేందుకు నిజమైన సమయంలో డబ్బు అందుబాటులో లేకుండా పోతున్నదని డా. శివాజీ అన్నారు.

అతి కష్టంపైన మంజూరయిన రుణంపై ఆ క్షణం నుంచీ వడ్డీ భరించాల్సి వుంటున్నదని, ఆ డబ్బు చేరేసరికి అవసరాలకు ఖర్చు అయిపోవడం వ్యవసాయ అవసరాలకు అందుబాటులో లేక, ప్రయివేటు రుణాలపై ఆధారపడవలసి రావడం జరుగుతున్నదని ఆయన అన్నారు.

అందువలన రైతులు ఉన్న భూమి, విలువలను బట్టి పరిస్థితి నిర్ణయించి, పాస్ బుక్ పద్ధతిలో అవసరమైన డబ్బు వాడుకునే ఏర్పాటు చేయాలని, తద్వారా వడ్డీ తగ్గుతుందని, పూర్తి బాకీ తీర్చకపోయిన, తిరిగి తన పరిధి పరపతిలో రుణం తీసుకొనేందుకు వీలువడుతుందని డా. శివాజీ పేర్కొన్నారు.

తానుచేసిన ప్రయత్నాలలో గుంటూరు జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు పరుస్తామని సూత్రప్రాయంగా కేంద్రం అంగీకరించిందని, ఆ పైలట్ పథకాన్ని దేశమంతటికీ విస్తరింపచేయాలని ఆయన కోరారు.

రు. 10 వేల లోపు వ్యవసాయ రుణాలను రద్దు చేయనున్న స్థితిలో గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ప్రతి రైతుల సామూహిక ఆత్మహత్యల దృష్ట్యా అక్కడి రైతాంగం బాకీపడి వున్న పాతిక, ముప్పయి కోట్లను రద్దు చేసి మిగిలిన రైతాంగాన్ని ఆదుకోవాలని, రు. 14 వేల కోట్ల రూపాయలు రద్దు చేయనున్న స్థితిలో ఈ మొత్తం పెద్దది కాదని డా. శివాజీ కేంద్రానికి సూచించారు.

బెంగాల్ లో బి.జె.పి. విజృంభణ

కలకత్తా, డిసెంబరు 15: పశ్చిమబెంగాల్ నుంచి లోక్‌సభకు పోటీచేసిన 19 స్థానాలలో పెక్కింటిలో ధరావతును కోల్పోయినప్పటికీ, ఉత్తరాది రాష్ట్రాలలో అనుకోని విజయాన్ని సాధించిన భారతీయ జనతాపార్టీ బెంగాల్ లో సి.పి.ఎంపై క్షక్షతీర్చుకొనడానికి సమాయత్తం అవుతోంది.

రాజకీయంగా ఇంతవరకు అనామకుడుగా ఉన్నా రాష్ట్ర బి.జె.పి. అధ్యక్షుడు శ్రీ తపన్ సిక్దార్‌కు ఇప్పుడు పత్రికలలో ఎక్కడలేని ప్రాముఖ్యత లభిస్తోంది; ప్రతిరోజు పత్రికలలో ఆయన ఏదోవిధంగా కనిపిస్తూనే ఉన్నారు. ఆయన అనేక విషయాలపై ప్రధానిని ప్రశ్నిస్తూ లేఖలు వ్రాస్తున్నారు. తుదకు బకరేశ్వర్ ధర్మల్ ప్రాజెక్టు నిర్మాణంలోని ఔచిత్యాన్ని ప్రశ్నిస్తూకూడా ఆయన శ్రీ బి.పి. సింగ్‌కు లేఖ వ్రాసారు. ఉత్తరాది రాష్ట్రాలలో కలిగిన విజయం బెంగాల్ బి.జె.పి. నాయకులలో గర్వానికి కారణమయింది. రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు రాజీనామా ఇవ్వాలనీ, దీనిని గురించి తమపార్టీ ఆందోళన ప్రారంభించగలదనీ సిక్దార్ ప్రకటించారు.

కట్వాలో సి.పి.ఎం జరిపిన అత్యాచారాలు, కలకత్తాలో 'అక్రమంగా' నిర్మించినట్లు చెప్పబడుతున్న ఆలయం విషయమై వామపక్షసంఘటనప్రభుత్వంతో బి.జె.పి ఇంతకుముందునుంచే ఘర్షణలకు దిగింది. బి.జె.పి రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తున్నప్పటికీ సి.పి.ఎం ఓర్పు వహిస్తున్నది. ఎందుకంటే కేంద్రంలో జాతీయఫ్రంట్ ప్రభుత్వం వామపక్షాలు, బి.జె.పి మద్దతుపై ఆధారపడివున్నది.

శ్రీ బసు బి.జె.పి కోరుతున్న రాజీనామాను లెక్కచేయడంలేదు. ప్రస్తుతం ఆ పార్టీతో ఘర్షణకు ఆయన సిద్ధంగా లేరు. జాతీయఫ్రంట్ ప్రభుత్వం ఇంకా ప్రనవేదనలనుంచి బాగా కోలుకోలేదు. ఎన్నికలలో ప్రదేశ్ కాంగ్రెస్ పరాజయాలకు గురికావడంతో బి.జె.పి రాష్ట్ర శాఖకు పూర్తిగా ప్రాముఖ్యం లభించింది. ఎన్నికలయ్యాక సి.పి.ఎం కార్యకర్తలు, దౌర్జన్యాలకు దిగారు. కాంగ్రెస్ కార్యకర్తలను ఇండ్లనుంచి తరిమివేసినా కూడా వారికి రక్షణ లభ్యంకాలేదు. చాలా మంది కాంగ్రెస్‌వారు బి.జె.పి. ఆశ్రయంకోరగా, వారు ఆ సహాయం అందచేశారని శ్రీ సిక్దర్ తెల్పారు.

రాష్ట్రంలో ఒకేఒక ప్రతిపక్షం కాంగ్రెస్ బలహీనపడటంతో ఆ లోటు పూడ్చడానికి తాను ముందుకు రాగలమని బి.జె.పి ధీమాతో ఉన్నది.

కాని బి.జె.పి కలలు ఫలించాలంటే చాలాకాలం వేచి ఉండవలసివస్తుందని రాజకీయపరిశీలకుల బావం. కాంగ్రెస్ అధీనంలో 16 స్థానాలు ఉండగా, వాటిలో 12 ఈ ఎన్నికలలో కోల్పోయింది.

జనవరిలోగా 'చెక్'కు కొత్తఅధ్యక్షుడు

ప్రాగ్, డిసెంబరు 15: వచ్చే జనవరి ఆఖరులోగా కొత్త దేశాధ్యక్షుడిని ఎన్నుకోవాలని చెకోస్లావేకియా కమ్యూనిస్ట్ పార్టీ ఇతర ప్రతిపక్షాలు నిర్ణయించుకున్నాయి.

కమ్యూనిస్టులు, ప్రతిపక్షాల మధ్య బుధవారం జరిగిన చర్చల్లో ఈ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో ప్రత్యేక నిబంధనలేమీ పేర్కొనకపోయినా, అధ్యక్ష పదవికి ఎన్నికయ్యే వ్యక్తి ఏ రాజకీయపార్టీకి చెందిన చెకోస్లావేకియా పౌరుడుగా ఉండాలని నిర్ణయించారు.

ఈ నిర్ణయాన్ని బట్టి చెకోస్లావేకియాలో శాంతియుత విప్లవం సాగిస్తున్న ప్రతిపక్షనాయకుడు వాక్‌లావ్ హావెల్ అధ్యక్షపదవికి ఎన్నికయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

ఇదివరకటి అధ్యక్షుడు గుస్తావ్ హుసాక్ గత ఆదివారంనాడు తమ రాజీనామాను సమర్పించారు. దేశ రాజ్యాంగం ప్రకారం పార్లమెంట్, అధ్యక్షుడు రాజీనామాచేసిన 14 రోజుల్లో కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవలసి ఉంటుంది అయితే ఈ గడువును 45 రోజులకు పెంచబోతున్నట్లు చర్చల్లో పాల్గొన్నవారు తెలిపారు.

విద్యారంగంలో మళ్ళీ వెనుకంజ

న్యూఢిల్లీ, డిసెంబరు 15: అభివృద్ధి చెందుతున్న దేశాలలో దశాబ్దాల పర్యంతం విద్యావ్యాప్తి అనంతర 80వ దశాబ్దంలో ప్రపంచ విద్యావ్యాప్తి లక్ష్యంకన్నా వెనుకంజలో ఉన్నట్లు యూనిసెఫ్ ప్రపంచంలో పిల్లల స్థితిగతులపై సమర్పించిన నివేదికలో పేర్కొంది.

ప్రాథమిక పాఠశాలల్లో చేరుతున్న అభివృద్ధి చెందుతున్న దేశాలకు చెందిన పిల్లల సంఖ్య తిరిగి పడిపోతోంది. పాఠశాలల్లో 6 నుండి 11 సంవత్సరాలలోపు విద్యార్థుల సంఖ్యా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో సగం వాటిల్లో తగ్గిపోతోందని, విద్యార్థులపై ప్రభుత్వం భరిస్తున్న వ్యయం మూడింట రెండు వంతుల దేశాల్లో పడిపోతోందని ఈ నివేదికలో పేర్కొన్నారు.

విద్యావ్యాప్తికై పెట్టే పెట్టుబడి తగ్గిపోతే అది ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభావం ప్రసరింపచేస్తుందని ఈ నివేదిక హెచ్చరించింది. థాయ్‌లాండ్‌లో వచ్చే మార్చిలో జరుగనున్న మొట్ట మొదటి ప్రపంచ విద్యాసదస్సులో ఈ విషయానికి ప్రాధాన్యత ఇవ్వాలని కూడా 'యూనిసెఫ్' తన నివేదికలో సూచించింది.

రుణాలు తిరిగి చెల్లింపు, రక్షణ వ్యయంపై ప్రభుత్వాలు తమ వనరులలో సగం కేటాయిస్తున్నందున విద్యపై కేటాయింపులు వెలవెలబడ్డాయని నివేదిక అభిప్రాయపడింది. అలాగే చదువులకు మధ్యలో ఎగనామం పెట్టే వారి సంఖ్య పెరిగిపోతుండటం పట్లకూడా నివేదిక తన ఆందోళన వ్యక్తం చేసింది. 1990లో తొలిసారిగా విద్యారంగంలోకి అడుగు పెట్టే వారి సంఖ్య ప్రపంచవ్యాప్తంగా 10 కోట్లు ఉండవచ్చునని, అయితే తమ ప్రాథమిక విద్యాదశ ముగియకముందే 4 కోట్లకుపైగా పిల్లలు విద్యకు స్వస్తి చెప్పవచ్చునని ఈ నివేదిక అంచనావేసింది.

పిల్లల జనన మరణాల రేటు, ఆరోగ్యం, ఆదాయాలపై విద్యాప్రభావం గణనీయంగా ఉన్నట్లు ధృవీకరింపబడినట్లు నివేదిక పేర్కొంది. ఇతర రకాల పెట్టుబడులకంటే విద్యారంగంపై పెట్టే పెట్టుబడే ఆర్థికంగా మెరుగైన ఫలితాలను ఇవ్వగలదని, ఉదాహరణకు నాలుగు సంవత్సరాల ప్రాథమిక విద్యవల్ల వ్యవసాయ ఉత్పత్తి 10 శాతం కంటే ఎక్కువ పెరిగే అవకాశం ఉందని యూనిసెఫ్ ఈ నివేదికలో పేర్కొంది.

రాజీవ్ ఎన్నికపై రాజ్‌మోహన్ త్వరలో పిటిషన్

సుల్తాన్‌పూర్, డిసెంబరు 15: అమేఠి నుండి కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ ఎన్నిక కావడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు త్వరలో చేయనున్నట్లు జనతాదళ్ నాయకుడు శ్రీ రాజ్‌మోహన్‌గాంధీ నేడు తెలిపారు.

మహాత్మాగాంధీ మనుమడైన శ్రీ రాజ్‌మోహన్‌గాంధీ అమేఠి నియోజకవర్గంలో పర్యటించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పై విధంగా అన్నారు. ఈ నియోజకవర్గం నుండి పోటీచేసి మాజీ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ చేతిలో ఓడిపోయారు.

ఎన్నికల సంస్కరణకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎన్నికలలో డబ్బు, కండబలం ఉపయోగించడం ప్రజాస్వామ్యానికి అతి ప్రమాదకరమని ఆయన అన్నారు.

హిమాచల్ అసెంబ్లీనుండి బిజెపి వాకౌట్

సిమ్లా, డిసెంబరు 15: అనుబంధపద్దులపై శ్రీ జగదేశ్‌చాందే ప్రసంగిస్తుండగా ముఖ్యమంత్రి శ్రీ వీర్‌బహదూర్ సింగ్ వదేపదే జోక్యం చేసుకోవడానికి నిరసనగా హిమాచల్ ప్రదేశ్ శాసనసభనుండి మొత్తం బి.జె.పి. సభ్యులు గురువారం వాకౌట్ చేశారు.

పి.డబ్ల్యుడి, వ్యవసాయం, ప్రజాఆరోగ్య శాఖల నుండి తాత్కాలిక ఉద్యోగులను తీసివేయడంలేదని వారికి సమయానికి జీతాలు అందుతున్నాయని ముఖ్యమంత్రి వివరణ ఇచ్చారు.

దినసరివేతనం పొందుతున్న 40 వేల మంది ఉద్యోగులను తొలగించారని, మిగిలినవారికి గత నాలుగునెలలనుండి జీతాలు చెల్లించడం లేదని శ్రీ జగదేశ్ చాంద్ ఆరోపించారు.

"రాస్తా కొత్త గీత! ఎమెండ్ చేస్తా బ్రహ్మరాత"!!

"రాస్తా కొత్త గీత
ఎమెండ్‌చేస్తా బ్రహ్మరాత
నేనే ధర్మశాస్త్ర
కమాండ్‌చేస్తా కత్తిదూస్తా"-అన్న పల్లవి గల పేటూరి గీతాన్ని కొత్త సంగీత దర్శకుడు కీర్వాణి సంగీత దర్శకత్వంలో ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం పాడగా 9-12-89 ఉదయం ప్రసాద్ 70 ఎం. ఎం. థియేటర్‌లో రెబల్‌స్టార్ కృష్ణంరాజు సమర్పణలో గోపీకృష్ణ క్రియేషన్స్ పతాకంపై నిర్మిస్తున్న భారీ సినిమా స్క్రీను చిత్రం "కల్కి" కోసం రికార్డుచేశారు. ఈచిత్రం ద్వారా "పేటగాడు" నుండి "ఆఖరిపోరాటం" వరకు సూపర్ డైరెక్టర్ కె. రాఘవేంద్రరావు దగ్గర అసోషియేట్‌గా, కో-డైరెక్టర్‌గా పనిచేసిన యువకుడు సుమీల్ వర్మను దర్శకుడిగా పరిచయం చేస్తున్నట్లు కృష్ణంరాజు చెప్పారు.

న్యాయానికీ, నిజానికీ, ధర్మానికీ ఇంకా మంచిరోజులున్నాయని నిరూపించు పాత్రలో రెబల్‌స్టార్ కృష్ణంరాజు నటించు "కల్కి" లో మిగిలిన తారాగణం యింకా నిర్ణయం అవలేదు. గురువుకు తగ్గ శిష్యుడుగా గురువుని మించిన శిష్యుడిగా పేరు తెచ్చుకోగల టాలెంట్ ఉన్న సుమీల్ వర్మ ఈ చిత్రం గురించి ఎక్కువగా మాట్లాడదలుచుకోలేదని ఏదైనా తెరమీద చూస్తేనే బావుంటుందని ఎంతో వినయంగా చెప్పాడు. "కలియుగంలో దుర్మార్గులు మహానుభావులు అవుతారు. దుర్మార్గుల్ని అంతం చేసి మహానుభావుల్ని మిగిల్చేందుకు "కల్కి" అవతరిస్తాడు. తప్పకుండా ఇది అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకునే చిత్రం అవుతుందని గ్యారెంటీ ఇస్తున్నాను. దర్శకుడిలో స్పార్క్ ఉంది. ఈవైరైటీ కథను అద్భుతంగా తీయగలడన్న నమ్మకం నాకుంది. తెలుగు చలన చిత్ర రంగంలో కల్కి చిత్రం ఓ న్యూట్రెండ్ క్రియేట్ చేస్తుంది" అన్నారు కృష్ణంరాజు. ఈ చిత్రం మార్చి నెలాఖరులో పూర్తవుతుంది.

ఈచిత్రానికి రచన : ముళ్లపూడి,

సినిమా

పాటలు : వేటూరి, కళ : తరణి, కెమెరా : ఎం. వి. రఘు, సంగీతం : ఎం. కీర్వాణి, థ్రిల్స్ : విజయన్, కూర్పు : వెంకటరత్నం, నవోయుడు

దర్శకులు : సుబ్బారావు, రామకృష్ణ, కో-డైరెక్టర్, సత్యనారాయణబాబు.

నిర్మాత : పెన్మత్స గాంధీరాజు

సారథ్యం : యు. వి. సూర్యనారాయణరాజు

సమర్పణ : కృష్ణంరాజు

కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం : టి. సుమీల్ వర్మ.

-బి. ఎ. రాజు

'శాంతిదళాల ఉపసంహరణవద్దు'

మద్రాసు, డిసెంబరు 15: శ్రీలంకలోని తమిళులకు పూర్తిరక్షణ కలిగేంతవరకూ భారతశాంతిదళాల ఉపసంహరణను ఆపివేయాలని తమిళనాడు కాంగ్రెస్(ఐ) సంఘం ప్రధాని వి.పి.సింగ్‌ను కోరింది.

శ్రీలంకలో తమిళుల రక్షణకు భంగం కలిగించే ఎటువంటి తొందరపాటు చర్య తీసుకోవద్దని శ్రీ సింగ్‌ను కోరుతూ ఒక టెలిగ్రామ్‌ను పంపినట్టు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె.రామమూర్తి గురువారంనాడు విలేఖరులకు తెలిపారు.

ఇటీవల న్యూఢిల్లీ పర్యటించిన శ్రీలంక విదేశాంగమంత్రి ఆర్.విజేరత్న ప్రధానితో జరిపిన చర్చల్లో కేవలం ఐ.పి.కె.ఎఫ్. ఉపసంహరణను ప్రస్తావించారని ఆయన అన్నారు. అంతేకాని అక్కడి తమిళులరక్షణపై ఎటువంటి ప్రస్తావన చెయ్యలేదని అన్నారు. ఇందుకు భారతప్రభుత్వం తన ధోరణిని మార్చుకొంటేతప్ప శ్రీలంకలో తమిళుల పరిస్థితుల్లో మార్పు ఉండదని ఆయన అన్నారు.

శ్రీలంక ప్రభుత్వం ఎల్.టి.టి.ఇ.తో కుమ్మక్కై తమిళులను ఇతర పౌరులను నాశనం చేస్తున్నదని, తమిళనాడుకు శ్రీలంక నుంచి వస్తున్న శరణార్థులను ఆపివేసే చర్యలు కూడా భారతప్రభుత్వం తీసుకోవాలని శ్రీ రామమూర్తి కోరారు.

బి.సి.విద్యార్థిసంఘం కార్యదర్శి తుల్జారాం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 15: రాష్ట్ర బి.సి. విద్యార్థి సంఘం కార్యదర్శిగా జి. తుల్జారాంను ఎంపికచేసినట్లు రాష్ట్ర బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. కృష్ణయ్య తెలిపారు.

శ్రీ తుల్జారాం గత ఎనిమిది సంవత్సరాలుగా బి.సి. విద్యార్థుల సమస్యల పరిష్కారానికై పోరాడుతున్నారని, మెజారిటీ విద్యార్థులు తుల్జారాంను రాష్ట్ర కార్యవర్గంలోకి తీసికోవాలని కోరుతున్నందున వారి కోర్కెలమేరకు శ్రీ తుల్జారాంను రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికచేశామని బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ కృష్ణయ్య గురువారంనాడు విడుదలచేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ తుల్జారాం రంగారెడ్డి, మెదక్, నిజామాబాద్ జిల్లా విభాగాలను, మండల విభాగాల కార్యక్రమాలను పర్యవేక్షిస్తారని ఆయన పేర్కొన్నారు.

శనివారం
16-12-1989

ఉ.	7.00	ఉదయంప్రసారాలు
	9.30	భారత-పాకిస్తాన్ జట్లమధ్య పెషావర్‌లోజరిగేఒకరోజు అంతర్జాతీయక్రికెట్‌మ్యాచ్ ప్రత్యక్షప్రసారం
సా.	5.00	బాలమందిరం
	5.30	తెలుగుచలనచిత్రం
	7.30	వార్తలు
	7.45	చలనచిత్రం తరువాయిభాగం
	8.10	వాణిజ్యకార్యక్రమం
		జాతీయకార్యక్రమాలు
	8.40	సమాచార్
	9.00	అలగ్-సీరియల్
	9.30	దిమ్యాన్
	9.50	దికాస్మిక్ డ్యాన్స్‌అఫ్‌శివ-డాక్యుమెంటరీ
	10.20	హిందీచలనచిత్రం- దూర్ గగన్ కీఛావ్ మే

ఆకాశవాణి
16.12.89
శనివారం

హైదరాబాద్ 'ఎ'

ఉ.	5.55	వందేమాతరం, మంగళధ్వని, దేశభక్తి గేయాలు
	6.10	భక్తిరంజని
	7.15	ఉదయతరంగిణి
	7.45	ప్రసారతరంగిణి
	11.40	ఉన్నతపాఠశాలలకు తెలుగుకార్యక్రమాలు
రా.	8.30	విజ్ఞానవేదిక

హైదరాబాద్ 'బి'

ఉ.	6.30	వందేమాతరం మంగళధ్వని
	7.45	పి.సుశీలనాయుడు-లలితసంగీతం
	8.00	విజ్ఞానవేదిక
	8.25	హిందీయువజన కార్యక్రమాలు
సా.	6.45	ఎస్.ఇందిరామణి-వీణావాద్యం
	7.05	రైల్వేసమాచారం, తెలుగుయువజనకార్యక్రమం
	7.45	కె.శ్రీదేవి-కర్నాటక గాత్రసంగీతం
రా.	8.10	తమిళనాడు జానపదగేయాలు
	9.30	రైల్వేసమాచారం, సయీరంగ్-ఉర్దూ కార్యక్రమం

దినఫలం

16-12-1989 శనివారం

గంటలపంచాంగం

శ్రీ శుక్లనామ సం. మార్గశిర మాసం. బ. చవితి : శనివారం.

1989వ సం. డిసెంబరు 16, శనివారం. శని: బ. చవితి: వ. 2-14, పుష్యమి: వ.10-38. వర్జ్యం: రా. 11-39 మొదలు 1-17 వరకు.

1989వ సం. డిసెంబరు 17, ఆదివారం. ఆది: బ. పంచమి: వ. 2-09, ఆశ్లేష: వ. 1 1-3 వర్జ్యం: రా.11-39 మొదలు 1-20 వరకు.

మేషం: ఆదాయమున్నది. వ్యాపారానికి అనుకూలం. శుభదాయకం, సుఖశాంతులున్నాయి. యత్నకార్యసిద్ధి, ఆరోగ్యవృద్ధి, గ్రహించండి.

వృషభం: నభామర్యాదయున్నది. ఆదాయమున్నది. శుభసమయం, సుఖశాంతులున్నాయి. నూత్న మిత్రులు దావునకు రానున్నారు.

మిథునం: దూరప్రాంతాలనుండి బంధుమిత్రులురానున్నారు. కృషియందు లోపం. నూతన మిత్ర సమాగమం. రాజకీయంగా యిబ్బందిపడ్డారుగా!

కర్కాటకం : ఆదాయమున్నది. నూతన మిత్రసమాగమం. రాజకీయంగా మేలైన సమయం, శుభదాయక దినం, యత్నకార్యసిద్ధి, ధనలాభమున్నది.

సింహం : ధనధాన్యవృద్ధికి ఆస్కారం వ్యాపారసాధనకు ఆస్కారం, నూతనమిత్రులు యింటికి రానున్నారు. ఇష్టబంధువులు రానున్నారు.

కన్య: శుభదాయకదినం, వ్యాపారం సాఫీగా సాగిపోతుంది. వస్త్రవాహన సౌకర్యానికు ఆస్కారం. నూతన వ్యక్తులురానున్నారు.

తుల: దూరబంధువులు రానున్నారు. వారికై శ్రమించవలసిన దినం. ఉత్తముల సాహచర్యమున్నది. అయినా ఆందోళనకు ఆకరం.

వృశ్చికం: దాయాదులవలన, కాని వర్గంవలన యిబ్బందులు రానున్నవి. నూతన మిత్రులు చేరుతారు. రాజకీయంగా యిబ్బందులలో చిక్కారుగా!

ధనుస్సు: అయినవారి సంబంధం నిశ్చయంకానున్నది. సభారంగాన అనుకూలతయున్నది. నూత్న మిత్రులను కలసికొంటారు. వ్యవహారాలున్నాయి.

మకరం: 'కోర్టు' వ్యవహారాలున్నాయి. మీకే అనుకూలించనున్నాయి. వ్యాపారలోపంలేదు. వ్యవహారమందు విజయమున్నది.

కుంభం: సభాగౌరవం, వృత్తియందు అనుకూలం. రాజకీయరంగాన మేలు చేకూరింది. ఇక ప్రజా సేవకు దిగటమే తరువాయి.

మీనం: శుభ సమయం. సుఖశాంతులున్నాయి, నూతన మిత్రులను కలసికొంటారు. రాజకీయంగా మేలేపొందారు.

-విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటిపారుదలశాఖచే ఆమోదింపబడిన
భూసంపాదన ముసాయిదా మరియు ప్రకటన

ప్రభుత్వ ఉత్తర్వు నంబరు:877
తేది:27-10-89

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన మహబూబ్‌నగర్ జిల్లా ధరూర్ మండలం అమ్మలగడ్డ , మజిరా, గార్లపాడు గ్రామములలో ఉన్నభూమి ప్రజాహిత కార్యాలకు అంటే జూరాల ప్రాజెక్ట్ ఫ్యాక్టరీ నీటిమునక, నిమిత్తం అవసరమైనట్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందున 1923, భూసేకరణ సవరణచట్టం 1923లో 38 వ చట్టం ద్వారాను సవరించిన విధంగా ఉండే 1894 భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉపవిభాగంలోని నిబంధనలమేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరికీ ఎరుకనిమిత్తం ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైంది. ఆంధ్రప్రదేశం గవర్నరుగారు చట్టంలోని 4వ విభాగపు(2) ఉపవిభాగంద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించుకనేందుకు ప్రత్యేక డిప్యూటికలెక్టర్, భూసంపాదన శాఖ, ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు, గద్వాలకు ఆయన సిబ్బందికీ, పనివారికి ఇందుమూలంగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టంలోని 17వ విభాగపు (4) ఉపవిభాగంక్రింద ఈ విషయములోని నత్వరమే చర్య తీసుకోవలసిన అవసరంవున్న దృష్ట్యాఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, చట్టంలోని 5-ఎ విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తించనని ఇందుమూలంగా ఆదేశిస్తున్నారు.

ప్రభుత్వ మెమో నంబరు:812/TGP-II(1)/89
తేది:20-10-89

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు ఎ 119-38 గుంటలు ఎకరాల విస్తీర్ణంగల భూమి ప్రజాహిత కార్యాలకు అంటే జూరాల ప్రాజెక్టు నీటిమునక నిమిత్తం అవసరమైవుందని, భూసేకరణచట్టంలోని 3, 7 విభాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ప్రత్యేక డిప్యూటి కలెక్టరు భూసంపాదనశాఖ, జూరాల ప్రాజెక్టు, గద్వాలను నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వులను జారీచేయవలసిందిగా ఆదేశించడమైనదని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 6వ విభాగపు క్రింద ఇందుమూలంగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17వ విభాగపు 1వ ఉపవిభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 9వ విభాగపు (1) వ ఉపవిభాగంలో తెలియచేసిన నోటీసును ప్రచురించిన తేదీనుండి 15 రోజులు ముగిసిన మీదట ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందనికూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును స్పెషల్ డిప్యూటి కలెక్టరు వారి కార్యాలయంలో ఉంచడమైనది. దీనిని కార్యాలయంయొక్క పనివేళలో ఏ సమయంలోనైనా తనిఖీచేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా:మహబూబ్ నగర్ మండలం:ధరూర్ గ్రామం: అమ్మలగడ్డ మజిరాగార్లపాడు

సర్వే నెంబరు. 1.	వర్గీకరణ 2.	పట్టాదారు లేక ఆక్రమణదారు- 3.	భూసేకరణ విస్తీర్ణం 4.	విశేషాంశములు 5.
1.మలాయి	ఖుష్కిపట్టా	చాకలిభీమన్న	5-34	కాస్తుఉపయోగానికిరాదు
2.మలాయి	,,	హరిజన్ భీమన్న	1-04	,,
3.మలాయి	,,	1. గుండమ్మ భర్త గిరిరావు 2. వనమాల భర్త గిరిరావు 3. రామిరెడ్డి తండ్రి నర్సిరెడ్డి	3-32	కృష్ణానదిలో అరగగొట్టబడినది
5.మలాయి	,,	1. గండమ్మ భర్త గిరిరావు 2. వనమాల భర్త గిరిరావు 3. రామిరెడ్డి తండ్రి నర్సిరెడ్డి	4-30	,,
6.మలాయి	,,	జంగలిసో తండ్రి మాబూసా	0-27	-
7.మలాయి	,,	జంగలిసో తండ్రి మాబూసా	0-19	-
6	,,	కావలి ఆశన్న	6-14	భూమిలంచులయందు పాడుముళ్లపొదలు యున్నవి
6.పైకిమలాయి	,,	1.పాన్నన్న తండ్రి బాలప్ప 2. పాన్నన్న తండ్రి ఈదన్న 3. ఎరదొడ్డి గోపాలు తండ్రి చెంచలయ్య సహరన్నచంద్రిచెంచలయ్య తిమ్మక్క తండ్రి చెంచలయ్య 4.శీలమ్మ భర్త సవారప్ప 5. సాయన్న తండ్రి యెల్లప్ప 6. పెద్దఆశన్న 7. చిన్నఆశన్న 8. ఈదన్న తండ్రి కర్రెన్న 9. సంజన్న 10. దేవన్న 11. రిల్లబుడ్డి పాన్నన్న	0-39	
7	,,	సవారెడ్డి తండ్రి కల్లచిన్నయ్య	6-07	భూమిలంచుభాగంలో ముళ్లపొదలుయున్నవి
8.	,,	తెలుగు భీమన్న	1-10	1. కాస్తుఉపయోగానికిరాదు 2. ఒకపైపులైను సర్వేనెంబరు 9 మరియు 12కి పోవుచున్నది
9.	ఖుష్కిపట్టా	1. మున్నూరు బడ్డన్న 2. రంగని మునెప్ప తండ్రి చిన్నయ్య 3. మున్నూరు భీమన్న తండ్రి బుడ్డన్న 4. కల్ల రత్నమ్మ భర్త రామిరెడ్డి 5. కల్ల రామిరెడ్డి తండ్రి నాగప్ప	15-33	కృష్ణానదినీరు పారకము
		పట్టాదారు		
10.	,,	చిన్నారెడ్డి	5-10	
		ఆక్రమణదారు 1. రంగని మునెప్ప 2. సుధాకర్ రెడ్డి		
		పట్టాదారు		
11.	,,	1. నర్సింగరావు తండ్రి అశ్వితరావు 2. భీమ్‌సేన్‌రావు తండ్రి అశ్వితరావు 3. గుండమ్మ తండ్రి గిరిరావు 4. వనమాల తండ్రి గిరిరావు	12-34	
		ఆక్రమణదార్లు 1. రంగని నాగప్ప 2. తెలుగు పెద్దనర్సప్ప. 3. లక్ష్మన్న		
12.	,,	1. రంగని నాగప్ప 2. తెలుగు పెద్దనర్సప్ప 3. లక్ష్మన్న	14-20	కృష్ణానదినీరు పారకము
13.	,,	భీమిరెడ్డి తండ్రి బుడ్డారెడ్డి	14-12	ఒకపశువుకొట్టం ముళ్లపొదలు అక్కడక్కడవున్నవి
14.	,,	1. తిర్మల్ ర

అసెంబ్లీద్వారా పోరాటం కొనసాగిస్తాం

హాస్టళ్లదుస్థితిని కళ్లారాచూసినశాసనసభ్యుడు

వనపర్తి,డిసెంబర్15:(నవవార్త) మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి శాసన సభ్యుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి ఈ నెల 10వ హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాలిటెక్నిక్ భవనానికి అనుబంధంగా ఉన్న ఎస్.సి హాస్టళ్ళల్లో ఉడుకని అన్నం, పాచిపోయిన అన్నం పెడుతున్నారని, అదికూడా కడుపునిండా పెట్టడం లేదని, ప్రతివారం ఇచ్చే గుడ్లు కూడా ఇవ్వడంలేదని విద్యార్థులు చెప్పారు. హాస్టళ్ళలో లైట్లులేని గదులను, ఉడుకని అన్నం, నీళ్ళ పప్పును ఎం.ఎల్.ఎ డాక్టర్ చిన్నారెడ్డి చూశారు. హాస్టల్‌లో పరిశుభ్రత లోపించింది. తనిఖీ చేసినప్పుడు ఎ అండ్ బి హాస్టల్, సి హాస్టల్ తదితర బెస్తహాస్టళ్ళలో కూడా వార్డన్లు విధినిర్వహణలోలేరు. ఈ హాస్టల్ విద్యార్థులకు 8వ తరగతి పుస్తకాలు ఇంక సరఫరా కాలేదని వారు తెలిపారు.

ఇన్‌ఛార్జి హాస్టల్ వార్డన్ శ్రీ వెంకటస్వామిని పిలిపించి ఈ అవకతవకలు ఇంకోసారి జరిగినట్లైతే శిక్షకు గురికావలసి వస్తుందని ఎం.ఎల్.ఎ మందలించారు. అలాగే చెన్నయ్య, 'సి' హాస్టల్ వార్డన్ చెన్నప్ప విధులకు సరిగ్గారాక తప్పుతాగి ఉంటారని విద్యార్థులు ఎం.ఎల్.ఎకు ఫిర్యాదు చేశారు.

పట్టణంలోని 11 హాస్టళ్ళలో ఎ, బి, సి హాస్టల్ వార్డన్ల నిర్వాకానికి విద్యార్థులు బలైపోతున్నారని, ఇలాగే కొనసాగితే తగిన శిక్షకు గురవుతారని ఎం.ఎల్.ఎ అన్నారు. బెస్తవారి హాస్టల్, బాలసదన్, బాలికల హాస్టల్, హరిజన, గిరిజన హాస్టళ్ళను ఎం.ఎల్.ఎ తనిఖీ చేశారు. ఆయా హాస్టళ్ళ విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. వీరివెంట విలేఖరులు, కౌన్సిలర్లు శ్రీయుతులు బండారు ప్రతాపరెడ్డి, శంకర్, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎం.శ్రీనివాసులు, పెబ్బేరు మండల కాంగ్రెస్ సెక్రెటరీ శ్రీ పుల్లయ్య, చందాపురం సర్పంచ్ శ్రీ చిన్నారెడ్డి హాస్టళ్ళ తనిఖీలో పాల్గొన్నారు.

ఏమైనా సమస్యలు ఉంటే విద్యార్థులు తమ దృష్టికి తేవాలని ఎం.ఎల్.ఎ డాక్టర్ చిన్నారెడ్డి విద్యార్థులను కోరారు.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 15: తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటుచేసిన మండల వ్యవస్థను, సింగిల్‌విండో పద్ధతిని రద్దుచేస్తానని ముఖ్యమంత్రి డా. ఎం.చెన్నారెడ్డి చేసిన ప్రకటన ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులను బ్లాక్‌మెయిల్ చేసే విధంగా ఉందని చంద్రపుల్లారెడ్డి గ్రూప్‌కు చెందిన సి.పి.ఐ(ఎం.ఎల్) శాసనసభ్యుడు శ్రీ ఎస్.వి.కృష్ణయ్య వ్యాఖ్యానించారు.

ఈ ప్రతినిధికిచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో శ్రీ కృష్ణయ్య, శ్రీ చెన్నారెడ్డి చేస్తున్న ప్రకటనలు ఒకదానితో ఒకటి పొంతనలేకుండా పోతున్నాయని ఆయన విమర్శించారు.

శ్రీ చెన్నారెడ్డి మండలాలను రద్దు చేస్తాననే ప్రకటన ద్వారా ప్రస్తుతం అధికారంలోనున్న మండల ప్రజాపరిషత్ అధ్యక్షులను తమ వైపు తిప్పుకొనేందుకు పన్నిన ఎత్తుగడ మాత్రమేనని శ్రీ కృష్ణయ్య పేర్కొన్నారు.

అయితే గ్రామాధికారుల వ్యవస్థపై శ్రీ చెన్నా అభిప్రాయం కొంతమేరకు సరైందేనని అభిప్రాయపడ్డారు. తెలుగుదేశం ప్రభుత్వం

గ్రామాధికార వ్యవస్థను రద్దుచేయడంలో చూపించిన ఆసక్తి, దానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో చూపించలేదని ఆయన పేర్కొన్నారు. తద్వారా గ్రామాల్లో రెవెన్యూ రికార్డులను తయారుచేయడంలో ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయనీ, వీటినన్నింటినీ దృష్టిలో ఉంచుకొని గ్రామాధికార వ్యవస్థను పునర్‌వ్యవస్థీకరించకుండా దానికి తగిన ప్రత్యామ్నాయాలు ఏర్పాటుచేస్తే సరిపోతుందని శ్రీ కృష్ణయ్య సూచించారు. అయితే గ్రామాధికార వ్యవస్థను పునరుద్ధరిస్తామంటే ప్రజలు వూరుకోరని ఆయన అన్నారు.

నల్లచట్టాలరద్దుకై పోరాడుతా

శాసనసభలో నూతనంగా అడుగిడుతున్న చంద్రపుల్లారెడ్డి, గ్రూప్ శాసనసభ్యుడిగా మీరెలాంటి సమస్యలను శాసనసభ ద్వారా లేవనెత్తుతారని ప్రశ్నించగా, శ్రీ కృష్ణయ్య 1979లో శ్రీ చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో అమలులోకి వచ్చిన కల్లోలిత ప్రాంత చట్టాన్ని ఎత్తివేయాలని, ప్రజావ్యతిరేక 'టాడా' లాంటి నల్లచట్టాలను రద్దుచేయాలని, బూటకపు ఎన్‌కౌంటర్లను ఆపాలని, ఉత్తర తెలంగాణా జిల్లాల్లోని పలు ప్రాంతాలలో భూస్వాముల భూములను దున్నుకుంటున్న రైతులకు ఆ భూమిపై హక్కులు కల్పించాలని, భూములు ఎవరి స్వాధీనంలో ఉన్నాయో వారికే ఆ భూములివ్వాలని కోరుతూ శాసనసభ ద్వారా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని శ్రీ కృష్ణయ్య పేర్కొన్నారు.

తెలుగుదేశంపార్టీ అధికారంలో గత ఏడేళ్ళ కాలంలో జరిగిన ఘోర కృత్యాలు, బూటకపు ఎన్‌కౌంటర్లు, లాకప్ మరణాలు గత 35 సంవత్సరాల కాలంలో ఏ ప్రభుత్వ హయాంలో జరగలేదని శ్రీ కృష్ణయ్య పేర్కొన్నారు.

శ్రీ ఎన్.టి.ఆర్ అధికారంలోకి రాకపూర్వం "నక్సలైట్లే దేశభక్తులని" నినదించినా, ఆ తరువాతి కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం నక్సలైట్లపట్ల అనుసరించిన వైఖరి, బూటకపు ఎన్‌కౌంటర్లు గత ఏ ప్రభుత్వమూ అనుసరించలేదని ఆయన పేర్కొన్నారు. ఈయన హయాంలోకూడా టాడాలాంటి నల్లచట్టాలను, కల్లోలిత ప్రాంత చట్టాన్ని రద్దుచేయలేదని ఆయన అన్నారు.

ఎన్నికలద్వారా వ్యవస్థమారదు

ఎన్నికలను బహిష్కరించమని పీపుల్స్‌వార్‌గ్రూప్ వారు పేర్కొంటుండగా, మీరు ఎన్నికల్లో పాల్గొంటున్నారు కదా! ఈ ఎన్నికల ద్వారా ఈ



వ్యవస్థ మారుతుందని విశ్వసిస్తున్నారా అని అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ కృష్ణయ్య, ఎన్నికల ద్వారా ఈ వ్యవస్థ మారుతుందని మేము విశ్వసించడంలేదు. కాని ప్రస్తుత పరిస్థితులు సాయుధపోరాటానికి మాత్రం అనుకూలంగాలేదు. కాబట్టి పార్లమెంటరీ పద్ధతుల్లో ఈ వ్యవస్థలోని లోపాలను బహిర్గతం చేస్తూ, ఎన్నికలను ఎత్తుగడగా చేసుకొని మా సిద్ధాంతాలను ప్రజలలోకి తీసుకెళుతున్నాం. ఈ పార్లమెంటరీ వ్యవస్థ ద్వారా ఈ వ్యవస్థ మారదని ప్రజలకు చెబుతున్నాం. ఈ నేపథ్యంలో వర్గీయ తరిమెల నాగిరెడ్డి తన శాసనసభ్యత్వానికి రాజీనామా చేస్తూ వెలిబుచ్చిన అభిప్రాయాలను ఆయన ఈ సందర్భంగా ఉటంకించారు. పీపుల్స్‌వార్ గ్రూప్ పేర్కొంటున్న-మాదిరిగా, ప్రస్తుతం సాయుధపోరాటానికి కావలసిన పరిస్థితులు లేవు అని పేర్కొంటూనే ఎన్నికలు వ్యవస్థ మార్పుకు సంకేతం కాదని, సామాజిక సమస్యలు శాంతియుతంగా పరిష్కారంకావని, బానిస వ్యవస్థనుండి ఫ్యూడల్ వ్యవస్థవరకు జరిగిన పరిణామాలను చూస్తే ఏ వ్యవస్థా రక్తపాతంలేనిదే మారలేదని, అలాగే ప్రస్తుత వ్యవస్థకూడా రక్తపాతంలేకుండా మారదని పేర్కొంటూ, ఈ వ్యవస్థమార్పుకు సాయుధపోరాటమే ఏకైక మార్గమైనా అది ఈ పరిస్థితుల్లో సరికాదని ఆయన అన్నారు. సంఘర్షణలేనిదే వ్యవస్థమారటం అసాధ్యమని శ్రీ కృష్ణయ్య పేర్కొన్నారు.

బలహీనపడిన పీపుల్స్‌వార్

కొండపల్లి సీతారామయ్య నాయకత్వంలోని పీపుల్స్‌వార్ గ్రూప్ ప్రస్తుతం బలహీనపడిందని, వారు అనుసరిస్తున్న వైఖరి దుందుడుకుగా ఉందని శ్రీ కృష్ణయ్య వ్యాఖ్యానించారు. ఈ వర్గంలోని పలువురు ముఖ్యులు ఉద్యమంనుండి విడిపోయారని, పీపుల్స్‌వార్ గ్రూప్ వ్యక్తిగత హింసావాదాన్ని విడనాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం పీపుల్స్‌వార్ గ్రూప్‌లో కేడర్ ఎంపిక సక్రమంగా జరగడంలేదని, దీనితో నిర్బంధాలు ఎదురయ్యేసరికి కొందరు తట్టుకోలేకపోతున్నారని శ్రీ కృష్ణయ్య అన్నారు. పీపుల్స్‌వార్ గ్రూప్‌లోని కొందరికి, చంద్రపుల్లారెడ్డి వర్గానికి మధ్య ఇటీవలి కాలంలో సిద్ధాంతపరమైన చర్చలు జరిగినట్లు ఆయన తెలిపారు. వారితో గల విభేదాల్ని సైద్ధాంతికపరంగా పరిష్కరించుకునేందుకు ప్రయత్నిస్తాం అని ఆయన అన్నారు.

అయితే పీపుల్స్‌వార్ విధానాలు కొన్ని కాంగ్రెస్(ఐ) పార్టీకి పరోక్షంగా ఘద్దతు నిస్తున్నాయని ఆయన అన్నారు. సిరిసిల్లలో పీపుల్స్‌వార్ ప్రాబల్యమున్న పలు గ్రామాల్లో తనకు ఓటేయవద్దని బెదిరించారని, భౌతికంగా దాడులకు సిద్ధపడ్డారని, దీన్ని తిప్పకొడతామని చెప్పడంతో వెనుకకు తగ్గారని శ్రీ కృష్ణయ్య కాంగ్రెస్(ఐ) పార్టీకి ఓట్లు వేయమని చెప్పారని ఆయన తెలిపారు.

సి.పి.ఐ,సి.పి.ఎంలు అవకాశవాదపార్టీలే

ప్రస్తుతం కమ్యూనిస్టుపార్టీలుగా చెప్పుకుంటున్న సి.పి.ఐ, సి.పి.ఎం పార్టీలు రెండూ అవకాశవాద పార్టీలేనని ఆయన విమర్శించారు. పీడిత ప్రజల సమస్యలను మరిచి దోపిడీ పాలకవర్గాల కొమ్ముకాస్తున్న ఈ పార్టీల వైఖరిని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. సమాజంలో విలయతాండవం చేస్తున్న ప్రజాసమస్యల్ని పట్టించుకొని ప్రతిక్షణంలో ఉండాల్సిన కమ్యూనిస్టుపార్టీలు మిత్రపక్షాలుగా మారిపోతే ఈ పార్టీ నాయకులు ప్రజలకెలా న్యాయం చేస్తారని ఆయన ప్రశ్నించారు.

దోపిడీ పాలకవర్గాలతో సంబంధాలు తెంచుకొని ప్రజల పక్షాన నిలబడితే వారితో సహకరిస్తామని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఓట్ల కోసం, సీట్లకోసం కాకుండా ప్రజాసమస్యలకోసం పోరాడేందుకు సిద్ధపడితే తాము ఎల్.డి.ఎఫ్‌లో చేరేందుకు ఆలోచిస్తామని ఆయన అన్నారు.

ఇటీవలి కాలంలో వివిధ గ్రూపులుగా చీలిపోయిన విప్లవపార్టీలను ఐక్యం చేసే కార్యక్రమంలో చర్చలు జరుగుతున్నాయని, మరో ఆరునెలల్లో చర్చలు సఫలమయ్యే అవకాశాలున్నాయని శ్రీ కృష్ణయ్య వెల్లడించారు. జాతీయ స్థాయిలోని పలుసంఘాలతో చర్చలు కూడా జరిపామని ఆయన పేర్కొన్నారు.

శ్రీ ఎస్.వి.కృష్ణయ్య నెల్లూరు జిల్లా వెంకటగిరి తాలూకా యాతలూరు గ్రామంలో 1931లో జన్మించారు. బి.ఎస్.సి వరకు నెల్లూరులోని వెంకటగిరి రాజావారి కళాశాలలో చదివారు. హైదరాబాద్ నగరపోలీసు కమిషనర్ శ్రీ కె.విజయరామారావు శ్రీ కృష్ణయ్యలు బాల్యమిత్రులుకూడా. శ్రీ కృష్ణయ్య 1953లో తెలంగాణా పోరాటంలో పాల్గొన్నారు. పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి ద్వారా ఉత్తేజితుడై కమ్యూనిస్టు ఉద్యమంలో చేరారు.

నిజామాబాద్ జిల్లాలోని బీడీ కార్మికుల సంఘం నాయకునిగా ప్రస్తుతం అనేక సమస్యల పరిష్కారంకోసం ఉద్యమాలు నిర్వహిస్తూ వచ్చారు.

పుల్లారెడ్డివర్గం ఎం.ఎల్.ఎ. కృష్ణయ్యస్పష్టీకరణ

20 బి.ఇ.డి.కి ఇంటర్వ్యూలు: విద్యార్థి సమాఖ్య హర్షం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 15: బి.ఇడి సీట్ల ఎంపికలో విద్యార్థుల డిమాండ్‌ను అంగీకరించి ఇంటర్వ్యూ పద్ధతిని అమలుచేసేందుకు బి.ఇడి అడ్మిషన్ల కమిటీ తీసుకున్న నిర్ణయాన్ని భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కమిటీ హర్షం ప్రకటించింది.

1988-89 విద్యా సంవత్సరం బి.ఇడి అడ్మిషన్లకు సంబంధించి ప్రకటించిన మొదటిజాబితాలో అనేక అవకతవకలు జరగటంతో విద్యార్థులు స్పందించి అవకతవకల బి.ఇడి జాబితాను రద్దుచేసి గత సంవత్సరంమాదిరిగా ఓపెన్ ఇంటర్వ్యూ పద్ధతిని అమలుజరపాలని డిమాండ్‌చేస్తూ, వివిధరకాల ఆందోళనలు చేయడంతో బి.ఇడి అడ్మిషన్ల కమిటీ ఇంటర్వ్యూ పద్ధతిని అమలుజరపాలని నిర్ణయించింది.

అవకతవకల బి.ఇడి జాబితా రద్దుకొరకు చేపట్టిన ధర్నా, తదితర కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ భారత విద్యార్థి ఫెడరేషన్ పత్రికా ప్రకటనద్వారా అభినందనలు తెలిపింది.

రాష్ట్ర చలనచిత్రపరిశ్రమ ఉద్యోగుల మొర

న్యూఢిల్లీ, డిసెంబరు 15. జాతీయ చలనచిత్ర అభివృద్ధిసంస్థ నుండి సినిమా కార్మికుల సంక్షేమనిధికి రావలసిన

చిప్టి దర్గాలో ముక్తి, రూబియా ప్రార్థనలు

అజ్మీర్, డిసెంబర్ 15: కేంద్ర హోం మంత్రి ముఫ్తీ మహమ్మద్ సయ్యద్, కాశ్మీర్ ఉగ్రవాదుల బారినుండి బుధవారం విడుదలైన తన కుమార్తె డా. రూబియాతో కలసి ఇక్కడి ఖ్వాజా మొయినుద్దీన్ చిష్టి దర్గా వద్ద ప్రార్థనలు జరిపారు.

దర్గాలోని చిష్టి సమాధిపై హీరు వర్ణన్ ఉంచి దాదాపు అర్ధగంట సేపు దర్గాలో గడిపారు.

సిన సుమారు 8 లక్షల 55వేల పౌండ్ల సొమ్మును వచ్చేట్లు చూడాలని ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర పరిశ్రమ ఉద్యోగుల సమాఖ్య నేడు ప్రభుత్వాన్ని కోరింది. 'గాంధీ' చిత్రానికి వచ్చిన ఆదాయంలో భాగంగా ఈ నగదు సినిమా కార్మికుల సంక్షేమనిధికి రావలసివుంది.

ఏతి చిత్రానికి సెన్సార్ సర్టిఫికేట్ పొందేముందు ఆ చిత్ర నిర్మాత వెయ్యి రూపాయలను ఈ ఫండ్‌కు ఇవ్వవలసిందని ప్రభుత్వం ఒక చట్టం చేసింది. 'గాంధీ' చిత్ర నిర్మాతలు 1981 ఏప్రిల్‌లో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఆ చిత్రానికి వచ్చిన నికర ఆదాయంలో 5శాతాన్ని ఈ నిధికి మళ్ళించడానికి అంగీకరించారు.

పోలింగ్ ఆఫీసర్లకు రకరకాలడ్యూటీభత్యం

తాడిపత్రి, డిసెంబర్ 15: గతనెల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు పోలింగ్ ఆఫీసర్లుగా డ్యూటీ చేసినవారికి సరైన చేతనం ఇవ్వక రెవెన్యూ అధికారులు ముప్పతిప్పలు పెట్టినట్లు పోలింగ్ అధికారులు వాపోయారు.

తాడిపత్రి నుంచి గుత్తి, గుంతకల్లు వెళ్లినవారికి ఇష్టంవచ్చిన రీతిలో పైకం ఇచ్చారని, బేసిక్ ప్రకారం ఇస్తామన్న సరైన రీతిలో ఇవ్వలేదని రాష్ట్ర ఉపాధ్యాయ యూనియన్ కార్యదర్శి శ్రీ హెచ్.ఎస్. బాషా అహమ్మద్ తెలియజేశారు.

కొందరికి రు.185, మరికొందరికి రు.120, మరికొందరికి రు.85, 70 రూపాయలు ఇచ్చారని అన్నారు. ఇదేమని రెవెన్యూ అధికారులను అడుగగా అది అంతే అంటున్నారని ఆయన తెలిపారు.

పై అధికారులు వెంటనే చర్య తీసుకొని న్యాయం చేకూర్చాలని వారు కోరారు. ఇలా చేయక ఉచితంగా చేయమంటే సిద్ధంగానే ఉన్నామని, ఇలా చేయాల్సిన అవసరం ఎందుకొచ్చిందని రెవెన్యూ అధికారులను రాష్ట్ర ఉపాధ్యాయుల కార్యదర్శి ప్రశ్నించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం పంపుతున్నట్లు తెలిపారు.

అన్సారీకి బెయిల్

న్యూఢిల్లీ, డిసెంబర్ 15: సమాజసేవిక కుమారి ముక్తిదత్తా, మాజీ కేంద్ర మంత్రి జెడ్. ఆర్. అన్సారీపై దాఖలు చేసిన కేసులో శ్రీ అన్సారీకి మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ సంగీతా ధింగ్రా బెయిల్‌ను మంజూరు చేశారు.

గత అక్టోబర్ 11 న తాను శ్రీ అన్సారిని కలుసుకోవటానికి ఆయన కార్యాలయానికి వెళ్లినపుడు ఆయన తనపై అత్యాచారం చేయటానికి ప్రయత్నించారని ఆరోపిస్తూముక్తిదత్తా అక్టోబర్ 26 న కేసును దాఖలు చేసింది.

శ్రీ అన్సారీపై ఆరోపణలను పరిశీలించేందుకు వచ్చేనెల పదవ తేదీన కేసును విచారణకు తీసుకురావాలని మేజిస్ట్రేట్ ఆదేశాలు జారీ చేశారు.

వనపర్తిచెరువుకల్వర్టు మరమ్మతుచేయరా?

వనపర్తి,డిసెంబర్15:(నవవార్త) మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి పట్టణంలోని వినాయకసాగర్ (నల్లచెరువు) కల్వర్ట్ (తూము) బలహీనంగా ఉన్నదని, ఆ తూమునుండి నీరు విడుదల చేసినప్పుడు పంటపొలాలకు నీరు చేరడానికి సుమారు 12 గంటలు పడుతుందని, ఆయకట్టుదారుల ప్రతినిధి శ్రీ నూగూరు సత్యనారాయణ చెప్పారు.

ఈ కాలువకు రెండు, మూడు చోట్ల సిమెంట్ గోడలు కట్టినా లీక్‌అయి నీరు వృధా అవుతోందని రైతులు ఆందోళన చెందుతున్నట్లు ఆయన వివరించారు.

ప్రభుత్వం, ఇరిగేషన్ అధికారులు సత్వర చర్యలు తీసుకొని తక్కువ సమయంలో పొలాలకు నీరుపారుటకు పక్కా సిమెంట్ రివెట్‌మెంట్ నిర్మించాలని, కావలసిన నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి శ్రీ సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

రేసుల ఎంపికలు

హైదరాబాద్, డిసెంబర్ 15: శనివారం (16-12-89) నాడు జరిగే హైదరాబాద్ రేసుల ఎంపికలు.

1వరేసు: 1.పగాన్‌ప్రిన్సెస్
2. టెరియాకి
2వ రేసు 1. యూఫోరియా
2. గోల్డ్‌కోస్ట్
3. ఎక్సెర్‌డిపోరెజ్
3వ రేసు 1. మైటీ మార్టినా
2. రాయల్ రిలాక్స్
3. డెనిమ్
4వ రేసు 1. రైజింగ్‌ఫాస్ట్
2. బేసికల్లీరైట్
3. జీనియస్ ప్రిన్స్
5వ రేసు 1. అర్జెంట్ అన్నీ
2. ఆమ్రపాలి
3. పోస్ట్‌మెజర్
6వ రేసు 1. రఘువంశి
2. లిబరేషన్
3. అల్టిమేట్ డ్రీమ్
7వ రేసు లార్డ్‌షిప్
2. విజయరాజె
3. బ్రూక్‌బ్లేజర్
8వ రేసు 1. మాగీ
2. యంగ్‌గ్రిక్
3. అపావిగాల్

డేస్‌బెస్ట్:లార్డ్‌షిప్

జాక్‌పాట్ 4,5,6,7,8
మొదటి ట్రిబుల్: 2, 3, 4
రెండవ ట్రిబుల్: 6, 7, 8
తనాలా: 3,5,7,8

చైనాకు బుష్ బృందంపై తీవ్రవిమర్శ

వాషింగ్టన్, డిసెంబరు 15: అధ్యక్షుడు జార్జిబుష్ చైనాకు ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం పంపడంపై అమెరికాలో ఘాటువిమర్శలు యింకా జరుగుతూనే ఉన్నాయి.

గత శనివారం బుష్ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందాన్ని చైనాకు పంపారు. చైనాపై క్రొత్తగా ఆంక్షలు విధించడానికి వీలుగా సభలో లెజిస్లేషన్ ప్రవేశపెట్టగలనని సామ్ జెడ్‌సన్ హెచ్చరించారు.

జాతీయ ప్రయోజనాల కారణంగా చెప్పినప్పటికీ ప్రతిపాదించిన ఆంక్షలను బుష్ రద్దుచేయలేదని, వ్యాపారం, అంతర్జాతీయ ఆర్థికవిధానం ఉపసంఘం చైర్మన్ శామ్ బుధవారంనాటి విచారణలో చెప్పారు.

'చైనాపై అమెరికా రాజకీయ, ఆర్థిక విధానాలు' అన్న అంశంపై తమ సంఘం నిర్వహించిన బహిరంగ విచారణలో జాతీయ భద్రతా వ్యవహారాల సలహాదారు బ్రెంట్ స్కాగ్‌క్రాఫ్ట్, విదేశాంగశాఖ సహాయమంత్రి లారెన్స్ ఎగెల్‌బర్గర్ పాల్గొనకపోవడంపట్ల ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.

చైనా ప్రభుత్వానికి క్షమాపణ చెప్పకోవడానికి 96 వందల కిలోమీటర్లు పయనించే తీరిక దొరికింది. కాని విదేశాంగమంత్రిత్వశాఖ కార్యాలయంనుండి కేవలం మూడు కిలోమీటర్లు వచ్చి విచారణలో పాల్గొనే సమయమే లేదా అని చైర్మన్ ఆగ్రహంగా ప్రశ్నించారు.

వందలాదిమంది పాతులైన, వేలాదిమంది నిర్బంధితులైన నగరానికి వీరు వెళ్లారు. ఈ పాత్యలకు, నిర్బంధాలకు ఆదేశాలు జారీచేసిన వారితో కులాసాగా ముచ్చటించారు. ఇదంతా పాత్యలు జరిగిన స్థలానికి ఒక మైలులోపుఉన్న ప్రదేశంలోనే అని అమెరికా ఇద్దరు ఉన్నతాధికారులగురించి జెడ్‌సన్ వ్యాఖ్యానించారు.

'చైనా ప్రభుత్వానికి రాయితీలు, ప్రభుత్వంలో సంక్షోభం గుర్తించకపోవడం, మానవహక్కుల విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబించడం మొదలైన వాటివల్ల ప్రజాస్వామ్య అనుకూల శక్తులకు బుష్‌ప్రభుత్వం అంతంతమాత్రం మద్దతు యిస్తున్నదన్న అభిప్రాయం కలుగుతోంది'

అని హార్వర్డ్ విశ్వవిద్యాలయ చైనా విద్యార్థి మింక్సిన్‌పీ చెప్పారు.

చైనాకు బుష్ ఉన్నతాధికారులను పంపడం చరిత్ర సిగ్గుతో చెప్పకోవలసి వస్తుందని డెమొక్రటిక్ పార్టీసభ్యుడు పీటర్ కోస్టియామెర్ అన్నారు. ఇది ప్రతీకారంతో చెలరేగుతున్న ప్రభుత్వానికి బలాన్ని, ప్రజాస్వామ్యశక్తులకు బలహీనతను అందిస్తుంది అని ఆయన చెప్పారు.

మానవహక్కులపై కాంగ్రెస్ అభిప్రాయాలను పట్టించుకోక ఉభయసభల్లో విశ్రాంతిలో ఉన్నపుడు ప్రతినిధి బృందాన్ని చైనాకు పంపడానికి నిర్ణయించారని శాండర్ లెవిన్ వ్యాఖ్యానించారు. స్థిరత్వంలేకుండా బలహీనంగా వుండి ప్రజలమద్దతు కోల్పోయిన ప్రభుత్వానికి బుష్ అధికార యంత్రాంగం సహాయహస్తం అందిస్తోందని బాస్టన్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ మార్వెల్ గోల్డ్‌మన్ అన్నారు. రిపబ్లికన్‌పార్టీకి చెందిన జిమ్‌లెచ్ మాత్రం బుష్ చర్యను సమర్థించారు.

ఉచితపోలియో శిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్, శ్రీమతి లలితారమణ, రెడ్‌క్రాస్ సంస్థ కార్యదర్శి శ్రీ ప్రేమ్‌కుమార్

కర్నూలులోప్రతివారం ఉచితవైద్యశిబిరం

కర్నూలు, డిసెంబర్ 15: కర్నూలు రెడ్‌క్రాస్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో ప్రతియువారంనాడు ఉచిత వైద్య శిబిరంను నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో అలు దీళ్ళు వయసుల్లోపు పిల్లలకు పోలియో చుక్కలు, ఇతర వ్యాధులు నిరోధించే టీకాలు ఉచితంగా వేస్తారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక పరీక్షలు జరిపి మందులు కూడా ఇస్తారు. స్థానిక బాండ్‌బాయిస్ క్లబ్బు నున్న రెడ్‌క్రాస్ సంస్థలో ఈ సేవలను ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని రెడ్‌క్రాస్ సంస్థ కార్యదర్శి శ్రీ ప్రేమ్‌కుమార్ తెలియజేశారు.

నేడేచూడండి నేడేచూడండి

ప్రతిరోజు రాత్రి 9 గం. పిదప విపిదభారతిలో ఈ చిత్రంపై ప్రత్యేక రేడియో కార్యక్రమం వినగలరు.



శాంతి ఎ/సి-హైదరాబాదు 2.30, 6.00, 9.00, రాజేశ్వర్ ఎ/సి- సికింరాబాద్ 2.30 6.00 9.00, రామకృష్ణ 35 ఎం.ఎం. ఎ/సి-ఆబిడ్స్ ఉ.11 గం.కు, వెంకటాద్రి 70 ఎం.ఎం.-దిల్‌సుఖ్‌నగర్ ఉ. 11.45 గం., కాకతీయ 35 ఎం.ఎం.-వరంగల్, సుస్మీల్-వరంగల్ (ఉదయం ఆటలు), శ్రీనివాస-ఖమ్మం రాజరాజేంద్ర-నిజామాబాద్, అశోక్-నిజామాబాద్ (ఉదయంఆటలు), నవరంగ్-కర్నూలు, రామ్‌నాథ్-నంద్యాల, శ్రీకరం-అనంతపురం, అమీర్‌పిక్చర్ ప్యాలెస్-కడప, రాజరాజేశ్వరి-బళ్ళారి, శ్రీనివాస-చిత్తూరు. 18-12-89 నుండి సంధ్య 35 ఎం.ఎం. ఎ/సి-హైదరాబాద్ రోజు ఉ.11 గం.కు.

సురేష్‌మూవీస్

నేడే చూడండి నేడే చూడండి

నేడు, రేపు రోజూ 4 ఆటలు

ఓడియన్ 70 ఎం.ఎం.A/c:హైదరాబాద్, అంజలి:సికిందరాబాద్ 11-00 2-00 6-00 9-00, శోభనా:(బాలానగర్), మేనక:(లాల్‌దర్వాజా) 11-00 2-00 6-00 9-00, భానుచంద్ర:A/cమల్కాజిగిరి, మీరాA/c:ఖైరతాబాద్ 11-00 2-00 6-00 9-00, శ్రీ రమణA/c: హైదరాబాద్ 11-30 2-30 6-00 9-30, సత్యం70 ఎం.ఎం.A/c:అమీర్‌పేట 11-45 2-45 6-45 9-45, కోణార్క్ 70 ఎం.ఎం.:దిల్‌సుఖ్‌నగర్, సురేష్ 70 ఎం.ఎం. A/c సీతాఫల్‌మండి:11-45 2-45 6-45 9-45, నవరంగ్A/c:12-00 3-00 6-45 9-45, సుష్మ 70 ఎం.ఎం. A/c:వనస్థలిపురం, 12-00 3-15 7-15 10.15, శాంతి A/c:ఉ. 10-35, శ్రీనివాసాA/c: రామచంద్రపురం 12-00 3-00 7-00 10-00, రామయ్య చిత్రమందిర్A/c:వరంగల్, అశోక్ A/c:పాన్మకొండ, వినోద్‌డీలక్స్:ఖమ్మం, అంబా:ఖమ్మం, నటరాజ్:నిజామాబాద్, రాధికాA/c: వరంగల్ (ఉదయం ఆటలు).

అడ్వాన్సుబుకింగ్: ఓడియన్A/cలో ఉ. 11-00 నుండి మ. 1-00 వరకు, సా 4-00 నుండి 5-00 వరకు కలదు. నైజామ్:శ్రీ దుర్గ ఫిలిమ్స్

నేడే చూడండి నేడే చూడండి

నేడు, రేపు రోజూ 4 ఆటలు

ఆరాధ్య దైవాన్ని ప్రత్యక్షంగా దర్శించండి

సంధ్య 35ఎంఎం(ఎ.సి.)హైదరాబాద్ 11-15 2-00 6-00 9-00, మీరాడీలక్స్ (ఎ.సి) ఖైరతాబాద్ 11-00 2-00 6-00 9-00, శ్రీదేవి(ఎ.సి.) చిలకలగూడ 12-00 2-45 6-45 9-45, రాజధాని 70ఎంఎం(ఎ.సి.)దిల్‌సుఖ్‌నగర్ 12-00 2-45 6-45 9-45, శ్రీనివాస 35 ఎంఎం(ఎ.సి.) నారాయణగూడ ఉదయం 11-00గం. మనోహర్(ఎ.సి.)సికింద్రాబాద్ ఉదయం 11.30గం. కైమిని(ఎ.సి.) వరంగల్లు(ఉదయం ఆటలు), శ్రీదేవి(ఎ.సి.) హన్మకొండ.—దీప్తిపిక